మా కలం - సామాన్యుడి బలం

# నంది పత్రిక

జాతీయ తెలుగు దిన పత్రిక

RNI-APTEL/2023/88162

GSTIN 37AMRPM5719R1ZX

ఎడిటర్: మహేష్ యాదవ్ | తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ | సంపుటి : 4 | సంచిక : 133 | సోమవారం 18 - 05 -2026 | పేజీలు : 12 | వెల-3 | No: KNL/3-77(D)/2026-2028




చెలరేగిన రాజస్థాన్ టాపార్డర్..



## శాంతి చర్చలు.. ఇరాన్ ముందు అమెరికా ఐదు కఠిన షరతులు



**యుద్ధ నష్టపరిహారం ఇవ్వబోమని స్పష్టం**
**400కిలోల యురేనియం ఇవ్వాలని డిమాండ్**
**స్తంభించిన నిధుల విడుదలకు నిరాకరణ**
**ఇరాన్ సైతం ఐదు షరతులు**
**పరహారం ఇవ్వాల్సిందేనని పట్టు**

ఇరాన్‌తో జరుగుతున్న శాంతి చర్చల్లో అమెరికా ఐదు కఠిన షరతులు విధించింది. ఇప్పటి వరకు ఇరాన్‌కు జరిగిన నష్టాలకు ఎలాంటి పరిహారం చెల్లించే ప్రసక్తి లేదని తేల్చి

# వితంతువులకు శుభవార్త..

## ఏపీలో జూన్ 12 నుంచి కొత్త పింఛన్లు

**ఏపీలో కూటమి ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు**
**కీలక నిర్ణయం తీసుకున్న చంద్రబాబు సర్కారు**
**వితంతువులకు కొత్తగా పెన్షన్లు**
**త్వరలోనే ఆన్ లైన్ లో పేర్లు నమోదుకు అవకాశం**



## నరసరావుపేట డీఎస్పీకి తన పాస్‌పోర్ట్ అప్పగించిన విడదల రజని



**డీఎస్పీ కార్యాలయానికి వెళ్లి**
**పాస్‌పోర్ట్ అప్పగించిన విడదల రజిని**
**అట్రాసిటీ కేసులో హైకోర్టు**
**షరతులతో కూడిన ఆదేశం**
**విదేశాలకు వెళ్లకుండా పాస్‌పోర్ట్**
**స్వాధీనం చేసుకున్న పోలీసులు**
**ఇప్పటికే ఏసీబీ కేసుతో ఇబ్బందులు**
**ఎదుర్కొంటున్న మాజీ మంత్రి**



## తిరుమలలో పెట్రోల్, డీజిల్ వాహనాలకు భారీగా టోల్ ఫీజు

**తిరుమలలో పెట్రోల్, డీజిల్ వాహనాలపై భారీ టోల్ విధింపునకు టీటీడీ యోచన**
**ఎలక్ట్రిక్ వాహనాలను ప్రోత్సహించి, పర్యావరణాన్ని కాపాడటమే ప్రధాన లక్ష్యం**
**అలిపిరి వద్ద రూ.500 కోట్లతో అన్ని సౌకర్యాలతో భారీ టౌన్‌షిప్ నిర్మాణం**
**తిరుమలను 'సైలెన్స్ జోన్'గా మార్చి, శబ్ద కాలుష్యాన్ని 80 శాతం తగ్గించేందుకు ప్రణాళిక**
**రూ.100 కోట్లతో అన్నదానం వంటశాల ఆధునికీకరణ, ఏఐ ఆధారిత నిర్వహణ**

తిరుమల పవిత్రతను కాపాడుతూ, పర్యావరణ హితమైన ఆధ్యాత్మిక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) భారీ సంస్కరణలకు శ్రీకారం చుట్టింది. ఇందులో భాగంగా తిరుమల కొండపైకి వెళ్లే పెట్రోల్, డీజిల్ వాహనాలపై భారీగా టోల్ ఫీజు విధించాలని యోచిస్తోంది. ఎలక్ట్రిక్ వాహనాలకు (ఈవీ) ప్రోత్సాహం కల్పించడంతో పాటు, అలిపిరి వద్దే రూ.500 కోట్లతో

ఒక భారీ టౌన్‌షిప్‌ను నిర్మించాలని ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. ఈ మేరకు టీటీడీ ఈవో ఎం. రవిచంద్ర కీలక వివరాలను వెల్లడించారు.

## అమరావతిలో క్వాంటం-సెక్యూర్ టెస్ట్ బెడ్..

దేశంలోనే తొలి క్వాంటం-సెక్యూర్ కమ్యూనికేషన్స్ టెస్ట్ బెడ్ అమరావతిలో ఏర్పాటు కానుంది. ఈ సరికొత్త ప్రాజెక్టుపై ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు హర్షం వ్యక్తం చేశారు. ప్రపంచ టెలికమ్యూనికేషన్, ఇన్ఫర్మేషన్ సొసైటీ దినోత్సవం సందర్భంగా ఆయన 'ఎక్స్' వేదికగా ఈ విషయాలు వెల్లడించారు.భారత ప్రభుత్వ సమాచార మంత్రిత్వ శాఖకు చెందిన సి-డాట్, అమరావతి క్వాంటం వ్యాలీ భాగస్వామ్యంతో ఈ ప్రాజెక్టు రూపుదిద్దుకుంటోంది. అమరావతిలోని ఎస్ఆర్ఎమ్ యూనివర్సిటీలో ఈ టెస్ట్ బెడ్‌ను ఏర్పాటు చేస్తున్నారు. నెక్స్ట్ జనరేషన్ సైబర్ డిఫెన్స్ సొల్యూషన్లకు అమరావతి ఇకపై కేంద్ర బిందువుగా మారుతుందని సీఎం ధీమా వ్యక్తం చేశారు.సురక్షితమైన సమాచార మార్పిడి, నమ్మకమైన డిజిటల్ మౌలిక సదుపాయాలు దేశ భవిష్యత్తుకు ఎంతో కీలకమని చంద్రబాబు పేర్కొన్నారు. గత ఏప్రిల్ 14న క్వాంటం కంప్యూటింగ్ రిఫరెన్స్ ఫెసిలిటీస్ ప్రారంభమైనప్పటి నుంచి ఏపీలో కీలక అడుగులు పడుతున్నాయి. టెలికమ్యూనికేషన్, ఐటీ, క్వాంటం రంగాల్లో అమరావతి వేగంగా అభివృద్ధి చెందుతోంది.ఈ కొత్త టెస్ట్ బెడ్ క్వాంటం కమ్యూనికేషన్ హార్డ్‌వేర్, ఆప్టికల్ సిస్టమ్స్, ఎన్‌క్రిప్షన్ టెక్నాలజీల పరిశోధనలకు ఎంతగానో ఉపయోగపడనుంది. దీనివల్ల మేక్ ఇన్ ఇండియా టెక్నాలజీలకు ఊతం లభించడంతో పాటు అమరావతికి అంతర్జాతీయ స్థాయి గుర్తింపు దక్కుతుంది. డీప్-టెక్ ఆవిష్కరణలకు ఏపీ రాజధాని కీలక కేంద్రంగా మారబోతోంది.ప్రపంచ భవిష్యత్తును మార్చే సాంకేతికతలను రూపొందించడంలో ఏపీ విద్యార్థులు, స్టార్టప్‌లు భాగస్వాములు కావడానికి ఇది మంచి అవకాశమని చంద్రబాబు అన్నారు. ఈ అద్భుతమైన ప్రాజెక్టు కోసం శ్రమిస్తున్న సంస్థలకు అభినందనలు తెలిపారు.



**ఎస్ఆర్ఎమ్ యూనివర్సిటీ వేదికగా పరిశోధనలు**
**సైబర్ రక్షణ పరిష్కారాలకు కేంద్రంగా అమరావతి**
**మేకిన్ ఇండియా సాంకేతికతలకు ఈ ప్రాజెక్టుతో ఊతం**

## అబద్ధాలు, అసత్యాలు వండివారుస్తున్న వైసీపీ నేతలు: దేవినేని ఉమా



తాడేపల్లి ప్యాలెస్‌లో ప్రెస్ మీట్లు వదిలేసి ట్విట్టర్ బాట పట్టారంటూ వైసీపీ నేతలపై టీడీపీ సీనియర్ నేత, మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు మండిపడ్డారు. ప్రజలను తప్పుదోవ పట్టించి అబద్ధాలు, అసత్యాలు వండివారుస్తున్నారని వారిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. తాడేపల్లి ప్యాలెస్, ట్విట్టర్‌లో పిచ్చి ప్రేలాపనలు కట్టిపెట్టి మీడియా ముందుకు వచ్చి మాట్లాడాలంటూ వారికి ఆయన చురకలు అంటించారు.ఆదివారం రాజధాని అమరావతిలో దేవినేని ఉమా మాట్లాడుతూ.. గత ఐదేళ్లు రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని ఐసీయులో పెట్టిందని వైసీపీపై నిప్పులు చెరిగారు. 23 నెలల్లో రాష్ట్రానికి రూ. 23 లక్షల కోట్ల పెట్టుబడులతోపాటు 24 లక్షల ఉద్యోగాల కల్పన దిశగా కూటమి ప్రభుత్వం కృషి చేసిందన్నారు. అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా డబుల్ ఇంజన్ సర్కార్ కూటమి ప్రభుత్వం పరిగెడుతోందని పేర్కొన్నారు.ఏపీకి ప్రతిష్టాత్మక కంపెనీలు వస్తుంటే .. వాస్తవాలు ఒప్పుకునే పరిస్థితిలో వైసీపీ లేదని వ్యంగ్యంగా అన్నారు.

## ఆక్వా, పొగాకు రైతుల కోసం... కేంద్రానికి చంద్రబాబు లేఖలు

**ఆక్వా, పొగాకు రైతుల సమస్యలపై**
**కేంద్రానికి సీఎం చంద్రబాబు లేఖలు**
**రొయ్యల మేత ధరల పెరుగుదలపై**
**జోక్యం చేసుకోవాలని వినతి**
**సిగరెట్లపై పెంచిన పన్నులను**
**పునఃసమీక్షించాలని అభ్యర్థన**
**మేత ధరల నియంత్రణకు నెలవారీ**
**విధానంపై రాష్ట్ర ప్రభుత్వం కసరత్తు**
**రైతుల ప్రయోజనాల పరిరక్షణకు**
**చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి**



## బండి భగీరథ్ అరెస్ట్.. కేంద్రానికి సంబంధం లేదు: కిషన్ రెడ్డి

**పోక్సో కేసులో బండి**
**భగీరథ్ అరెస్ట్**
**ఇప్పటికే సరెండర్**
**అయ్యాడన్న కిషన్ రెడ్డి**
**ఇక చర్చించాల్సిన అవసరం**
**లేదని వెల్లడి**
**రాష్ట్ర పోలీసులే**
**చూసుకుంటారని**
**స్పష్టీకరణ**



## గర్భిణికి తిప్పలు



**రోడ్డు లేక రెండు కిలోమీటర్లు నడక**
**ఆపై అంబులెన్స్ కోసం నిరీక్షణ**
**వెదురుగొయ్యి గ్రామస్థుల పాట్లు**
**గ్రామానికి రోడ్డు వేయాలని డిమాండ్**

రోడ్డు సౌకర్యం లేక పురిటినొప్పులతో బాధపడుతున్న గర్భిణి రెండు కిలోమీటర్లు నడిచి అంబులెన్స్‌లో వెళ్లి ఆస్పత్రిలో ఆడపిల్లకు జన్మనిచ్చింది. మండలంలోని అనేక గ్రామాలకు పక్కా రోడ్డు సదుపాయం

## పాలకొల్లులో తాగునీటి ఎద్దడి.. అధికారులపై మంత్రి సీరియస్



పాలకొల్లు పట్టణంలో తీవ్ర తాగునీటి ఎద్దడి నేపథ్యంలో ఉన్నతాధికారులపై రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. పట్టణంలో తాగునీటి ఎద్దడిని నివారించేందుకు ముందస్తుగా ప్రత్యామ్నాయ చర్యలు ఎందుకు తీసుకోలేదని అధికారులపై ఆయన మండిపడ్డారు. ఆదివారం ఉదయం మున్సిపల్ వాటర్ వర్క్సకు వెళ్లి తాగునీటి చెరువుల్లో నీటి పరిమాణాన్ని ఆయన స్వయంగా పరిశీలించారు. చెరువుల్లో ప్రస్తుత నీటి పరిమాణం.. ఇంకా ఎన్ని రోజుల వరకు సరఫరా చేయవచ్చో మంత్రి నిమ్మల రామానాయుడు అంచనా వేశారు.

# ఆక్వా, పొగాకు రైతుల కోసం... కేంద్రానికి చంద్రబాబు లేఖలు

ఆంధ్రప్రదేశ్‌లోని ఆక్వా, పొగాకు రైతులు ఎదుర్కొంటున్న తీవ్ర సమస్యలపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దృష్టి సారించారు. వారిని ఆదుకునేందుకు చర్యలు తీసుకోవాలని కోరుతూ కేంద్ర ప్రభుత్వానికి వేర్వేరుగా లేఖలు రాశారు. రొయ్యల మేత ధరల పెరుగుదల, పొగాకుపై అధిక పన్నుల భారం వంటి కీలక అంశాలపై తక్షణమే జోక్యం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

**ఆక్వా రైతులకు ఊరట కల్పించండి.** రాష్ట్రంలో రొయ్యల మేత ధరలు విపరీతంగా పెరగడంపై ఆక్వా రైతులు ఆందోళన చెందుతున్న నేపథ్యంలో సీఎం చంద్రబాబు కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌కు లేఖ రాశారు. 2026 జనవరి నుంచి మే మధ్య కాలంలో సోయా, ఫిష్ మీల్ వంటి ముడిసరుకుల ధరలు 20 శాతానికి పైగా పెరిగాయని, దీంతో మేత తయారీ ఖర్చు కిలోకు రూ.31కి పైగా పెరిగిందని లేఖలో ప్రస్తావించారు. ముడిసరుకుల ధరలు తగ్గినప్పుడు రైతులకు ప్రయోజనం బదిలీ చేయని కంపెనీలు, ఇప్పుడు భారాన్ని మోపడం సరికాదని రైతులు వాదిస్తున్నారని తెలిపారు. ఈ నేపథ్యంలో ఫిష్ మీల్ ఎగుమతులకు ప్రోత్సాహకాలు ఇవ్వాలని, సోయా దిగుమతులపై ఆంక్షలు సడలించాలని కేంద్రాన్ని కోరారు. మరోవైపు, పౌల్ట్రీ తరహాలో ముడిసరుకుల ధరల ఆధారంగా మేత ధరలను ప్రతి నెలా సమీక్షించే విధానాన్ని తీసుకురావాలని రాష్ట్ర ప్రభుత్వం యోచిస్తోంది.

**పొగాకు రైతులను ఆదుకోండి..** ఇదే సమయంలో, ఎఫ్‌సీవీ పొగాకు రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపైనా సీఎం దృష్టి సారించారు. కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్, వాణిజ్య శాఖ మంత్రి పీయూష్ గోయల్‌కు వేర్వేరు లేఖలు రాశారు. సిగరెట్లపై జీఎస్టీ, ఎక్సైజ్ డ్యూటీని భారీగా పెంచడం వల్ల కొనుగోళ్లు మందగించాయని, రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని వివరించారు. గతేడాది వేలంలో కిలోకు రూ.280 ఉన్న ప్రారంభ ధర, ఈ ఏడాది రూ.250కి పడిపోయిందని తెలిపారు. ఈ పన్నుల విధానం వల్ల 43 వేల మంది రైతులు, లక్షలాది మంది కార్మికుల జీవనోపాధి ప్రమాదంలో పడిందని ఆందోళన వ్యక్తం చేశారు. రైతుల ప్రయోజనాలను కాపాడేందుకు పెంచిన పన్నులను పునఃసమీక్షించాలని కేంద్ర ప్రభుత్వాన్ని చంద్రబాబు కోరారు.

# బాబోయ్ 'సన్' స్ట్రోక్!

మండు వేసవి కదా.. ఎండల్లో తిరిగితే సన్‌స్ట్రోక్ (వడదెబ్బ) బారినపడి తీవ్ర ఆరోగ్య సమస్యలతో ఇబ్బందులు పడాల్సి వస్తుంది. మాడుపగిలేలా దంచుతున్న ఈ ఎండల్లో ఇంటి గడపదాటి... మండు వేసవి కదా.. ఎండల్లో తిరిగితే సన్‌స్ట్రోక్ (వడదెబ్బ) బారినపడి తీవ్ర ఆరోగ్య సమస్యలతో ఇబ్బందులు పడాల్సి వస్తుంది. మాడుపగిలేలా దంచుతున్న ఈ ఎండల్లో ఇంటి గడపదాటి బయటకు వెళ్లకపోతే సమస్యే ఉండదు! మరి.. ఎండలకు సంబంధం లేకుండానే 'సన్' స్ట్రోక్ బారినపడితే? అదెంతటి శరాఘాతమనేది కొందరు రాజకీయ నేతలకు బాగా తెలుసు! ఒక్కో ఇటుక పేర్చి ఆకాశహర్మ్యం నిర్మించుకున్నట్లుగా రాజకీయాల్లో క్షేత్రస్థాయి నుంచి అంచెలంచెలుగా అత్యున్నత స్థాయికి ఎదిగిన నేతల్లో కొందరు ఒక్కసారిగా తగిలిన 'సన్' స్ట్రోక్‌తో తల పట్టుకుంటున్నారు. అప్పటిదాకా ప్రజల్లో ఉన్న ఆదరణ, రాజకీయపరంగా అత్యున్నత హోదా, పరపతి అంతా కూడా తనయుల కారణంగా రాత్రికిరాత్రే ప్రమాదంలో పడిన నేతలు ఉన్నారు. ఇటీవల కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమారుడిపై పోక్సో కేసు నమోదు కావడంతో గతంలో పలువురు నేతలకు రాజకీయంగా తగిలిన 'సన్' స్ట్రోక్‌లు రాజకీయ వర్గాల్లో చర్చకు వస్తున్నాయి. ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వ సలహాదారుగా ఉన్న కె. కేశవరావు (కేకే) ఉమ్మడి రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ రాజకీయాల్లో చక్రం తిప్పిన ముఖ్య నాయకుల్లో ఒకరు. కేకే పీసీసీ చీఫ్‌గా ఉన్న రోజుల్లో అంటే 2007లో ఆయనకు 'సన్' స్ట్రోక్ తగిలింది. ఆ ఏడాది సెప్టెంబరు 9న కేకే కుమారుడు వెంకట్ నివాసంలో ఆయన వ్యాపార భాగస్వామి అయిన ప్రశాంత్, బుల్లెట్ గాయాలతో మృతిచెందారు. అది ఆత్మహత్యేనని వెంకట్ కుటుంబసభ్యులు వాదించగా, హత్యేనంటూ ప్రశాంత్ తరఫువారు ఆరోపించారు. ఈ ఘటన అప్పట్లో తెలుగునాట సంచలనమైంది. ఫలితంగా కేశవరావు పీసీసీ చీఫ్ పదవికి రాజీనామా చేయాల్సి వచ్చింది. ఉమ్మడి రాష్ట్రంలో పీసీసీ అధ్యక్షుడిగా రెండుసార్లు పనిచేసిన ధర్మపురి శ్రీనివాస్ కూడా 'సన్'స్ట్రోక్ బాధితులే! ఆయన కుమారుడు ధర్మపురి సంజయ్‌పైన 2018లో లైంగిక వేధింపులు, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు నమోదయ్యాయి. ఈ కేసుల్లో సంజయ్ అరెస్టయ్యారు. ఒకానొక దశలో సీఎం పోస్టుకూ పోటీ పడిన ధర్మపురి శ్రీనివాస్ రాజకీయ జీవితం.. కుమారుడిపై నమోదైన కేసు కారణంగా కొంత ఒడిదుడుకులకు లోనైందన్న అభిప్రాయాలు ఉన్నాయి. సంజయ్‌పై ఆరోపణలకు సంబంధించిన కేసుల్లో సరైన సాక్ష్యాలు లేకపోవడంతో 2020లో న్యాయస్థానం కొట్టివేసింది. రాష్ట్రంలో సంచలనం సృష్టించిన కేసుల్లో మాజీ ఎంపీ సిరిసిల్ల రాజయ్య కోడలు సారిక, ఆమె ముగ్గురు కుమారులు తీవ్ర అనుమానాస్పద స్థితిలో దుర్మరణం పాలైన కేసూ ఒకటి! 2015లో సిరిసిల్ల రాజయ్య నివాసంలో వారు సజీవ దహనమయ్యారు. అప్పటికే సారిక, తన భర్త అనిల్ కుమార్ వేధిస్తున్నాడంటూ పోలీసు కేసు పెట్టింది. ఈ క్రమంలో రాజయ్య కొడుకు, అనిలే భార్య సారికను, ముగ్గురు పిల్లలను హత్య చేశాడని సారిక కుటుంబసభ్యులు ఆరోపించారు. ఈ ఘటనకు కొన్నిరోజుల ముందే వరంగల్ లోక్‌సభ ఉప ఎన్నికలో కాంగ్రెస్ అభ్యర్థిగా రాజయ్య పేరును పార్టీ అధిష్ఠానం ప్రకటించింది. ఈ ఘటన తర్వాత ఆయన టికెట్‌ను రద్దు చేసి.. సర్వే సత్యనారాయణను ప్రకటించింది. 'సన్' స్ట్రోక్ తగిలిన వారిలో బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే మహమ్మద్ షకీల్ కూడా ఉన్నారు. ఆయన కుమారుడు రహీల్ అమీర్.. 2022లో జూబ్లీహిల్స్‌లో నిర్లక్ష్యంగా కారు నడిపి ఓ మహిళ, ఆమె బిడ్డను ఢీ కొట్టాడన్న కేసులో విచారణను ఎదుర్కొంటున్నాడు. నాటి కారు ప్రమాదంలో ఆ మహిళ బిడ్డ మృతిచెందారు. నిర్లక్ష్యంగా కారు నడిపి ప్రగతి భవన్ వద్ద ప్రమాదానికి కారణమయ్యాడనే మరో కేసునూ అమీర్ ఎదుర్కొంటున్నాడు. బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వర్‌రావుకు కూడా 'సన్' స్ట్రోక్ గట్టిగానే తగిలింది. జనవరి 3, 2022లో కొత్తగూడెం జిల్లా పాల్వంచకు చెందిన వ్యాపారి తన భార్య, పిల్లలతో కలిసి ఆత్మహత్య చేసుకున్నాడు. తమ మరణానికి కారణం వనమా వెంకటేశ్వర్‌రావు కుమారుడు వనమా రాఘవేంద్ర అంటూ ఓ సెల్ఫీ వీడియో సందేశాన్ని, సూసైడ్ నోట్‌ను ఆ వ్యాపారి విడుదల చేశాడు. ఈ కేసు అప్పట్లో రాష్ట్రంలో సంచలనం సృష్టించింది. రాఘవేంద్రను పోలీసులు అరెస్టు చేసినా, అతడిని బీఆర్ఎస్ పార్టీ నుంచి సస్పెండ్ చేసినా.. వనమాకు జరగాల్సిన రాజకీయ నష్టం జరిగి పోయింది. మార్చి 28, 2022లో జూబ్లీహిల్స్ పెద్దమ్మగుడి వద్ద ఓ మైనర్ బాలికపై గ్యాంగ్ రేప్ జరిగిందన్న ఆరోపణలపై ఓ ఆరుగురు బాలురపై పోక్సో కేసు నమోదైంది. అయితే ఆరోపణలు ఎదుర్కొంటున్నవారిలో మజ్లిస్, బీఆర్ఎస్ పార్టీల ప్రజాప్రతినిధుల పిల్లలూ ఉన్నారంటూ అప్పట్లో పెద్ద ఎత్తున చర్చ జరిగింది. ఈ కేసు.. ఆయా పిల్లల తల్లిదండ్రుల రాజకీయ జీవితంపై ప్రభావం చూపింది.



# యుద్ధంమధ్యలో నువ్వు, నేను, మనందరం!

యుద్ధంలో వెనుకడుగువేయడం పిరికివాళ్ళ లక్షణమనీ, యుద్ధాన్ని పోరాడి గెలవాలనీ అంటారు. మరి యుద్ధం మనతో మనకే అయితే! మనిషికీ, మనసుకీ జరిగే ఘర్షణ మధ్య మనిషి ఎటుపోవాలి, దేనితో యుద్ధం చేయాలి? అదిగో సరిగ్గా అలాంటి యుద్ధ భూమిలోనే నేడు నువ్వు, నేను, వాళ్ళు, వీళ్ళు అందరం చిక్కుబడి ఉన్నాం అంటారు కవి అఫ్సర్. యుద్ధం ఎక్కడో జరుగుతోంది, మనమిక్కడ శాంతిగా ఉన్నాం.. అనుకుంటూ భ్రమల్లో బతుకుతూ, కళ్ళ ముందు రగులుతున్న మంటలను చూస్తూ కూడా నిద్రని నటిస్తూ, శాంతిని కల కంటున్నాం అనుకుంటూ, రణరంగంలాంటి మనసుతో ఎటువైపు అడుగేయాలో తెలియక అనుక్షణం మనిషి తనతో తానే ఘర్షణ పడుతున్నాడు; కార్చిచ్చు లాంటి ఆ మంటలు మన కాళ్ళ కింది నేల మీదికి వచ్చేలోగా మత్తులాంటి నిద్ర నుంచి మేలు కోవాలి అని హెచ్చరిస్తున్నాడు కవి ఇక్కడ. అఫ్సర్ ఆంగ్లంలో రాసిన 'ఖీుర్ఱఅస్త్ర ుఎఎఅం'ను 'ఉపవాస పద్యాలు' పేరుతో తెలుగులోకి శ్రీనివాస్ గౌడ్ అనువదించారు. ఆ పద్యాల్లో ఓ చోట "ఇఫ్తార్ లేదా సహార్ ఏదో ఒక విందులో పళ్ళెం చేతులోకి తీసుకుని ఓ ఖర్జుర పండుని నోట్లో పెట్టుకోబోతాను. ఆ క్షణంలోనే యుద్ధ శరణార్థ శిబిరాల్లో అవయవాలు తెగి, నెత్తుటి గాయాలతో ఆర్తనాదాలు చేసే వేలమందో, వందలమందో తిన్నారో లేదో అనిపిస్తుంది. కన్నవాళ్ళను కోల్పోయి అనాథలైన ఎంతమంది చిన్నారులు ఆకలికి అలమటిస్తున్నారో అని తలపుకు వస్తే చాలు, నోట్లో పెట్టుకున్న ఖర్జుర పండు చేదుగా అనిపిస్తుంది" అంటారు. పుట్టిన గడ్డ మీద కూడా పరాయితనాన్ని అంటగట్టే ఆటవిక శక్తులతో నిరంతరం పోరాడాల్సిందే అంటారు. ఆ ఆవేదనకు కొనసాగింపుగా ఈ 'యుద్ధం మధ్యలో నువ్వు' అనే శీర్షికతో వచ్చిన కవిత్వ సంపుటిలో నేటి యుద్ధం మనుషుల మధ్యనే కాదు, ఇప్పుడు మనిషి బతికి బట్టకట్టాలంటే చాల రకాల యుద్ధాలు చేయాలి, కంటికి కనిపించని అరాచక శక్తులతో కూడా పోరాటం జరపాల్సిందే అంటారు. మరికొన్ని కవితల్లా అనిపించనివి ఉన్నాయి. మనస్సనే యుద్ధ భూమిలో అప్పటికప్పుడు అనుభవించిన సంవేదనలకు అక్షర రూపం కల్పించి చిత్తశాంతిని పొందడానికి ఈ కవితలు రాశారు అనిపిస్తుంది. వచనాలు పేరాగ్రాఫ్ శైలిలో మనల్ని పలకరిస్తాయి. కొమ్మా రెమ్మా కదలని ఓ నిశ్శబ్ద వేసవి మధ్యాహ్నమో, రెప్పవాలని నిశిరాత్రో హృదయాన్ని మెలితిప్పిన ఏ సంఘటనకో మనసులో ఉత్పన్నం అయిన ఏ వేదనకో వచనాక్షరాలు తోడై తెల్లటి పుస్తక క్షేత్రంలో నల్లటి అక్షర విత్తనాలను చల్లుకుంటూ పోయే అక్షర కృషీవలుడు ఈ 'యుద్ధం మధ్యలో నువ్వు' సంపుటిలో కనిపిస్తాడు. ఈ సంపుటిలో మనం మూడు విభాగాల్లో కవితల్ని దర్శించవచ్చు. మొదటి విభాగాన్ని 'కత్తి అంచు మీద నిలబడి', రెండో విభాగాన్ని 'ఆరు కాలాలు మాయమైన చోట', మూడో విభాగాన్ని 'పంజరాల్ని ఓడించినప్పుడు' అనే శీర్షికలతో రాశారు. "దీవఅఅస్త్ర ఖ స్త్రశీశీస టతీఅవఅస ఎముఅం శ్రీఅర్వఅఅఅస్త్ర... ఒక్క క్షణం, తమ ఒక్క మాటని, ఆవేదనని వినేవాళ్ళు ఒక్కరు ఉన్నా, ఆ ఉన్నవాళ్ళు హృదయ సంపన్నులు అయితే, ఎంతోమంది ఆత్మీయుల బలవన్మరణాలను ఆపవచ్చు. కానీ వినేవారేరి?" అంటూ బాధగా రాసారు 'తెరవెనుక' అనే కవిత వచనాత్మకమైన చోట. "దారిలో ఎవరో ఎదురొస్తారని నువ్వు నడక మొదలుపెట్టలేదుగా నొప్పించే రాళ్ళ సమూహాలు అడుగడుక్కీ నీకేం కొత్త కూడా కాదుగా!" అంటారు 'అయిదు నొప్పించే పద్యాలు' కవితలో. మన ప్రయాణం ఒంటరిదైనా, గమ్యం తెలియనిదైనా, దారి నిండా ముళ్ళూ రాళ్ళూ నడక వేగాన్ని నియంత్రించినా, ప్రయాణాన్ని మాత్రం ఆపకూడదు. అగాధపు జలనిధుల్లో ఆణిముత్యాలు, పగడపు దీవులు ఎదురైనట్లు, పయనపు దారుల్లో నీ వెనుక ఇంకో నాలుగడుగులు తోడవ్వచ్చు. వెలుగు దీపాల్లాంటి ప్రేమమూర్తులు ఎదురు కావచ్చు. మొదలుపెట్టిన ప్రయాణంలో ఎన్నడూ వెనుకడుగు వేయకూడదంటూ ఆశావహ దృక్పథంతో ముందుకు పొమ్మంటారు. "ఎక్కడో యుద్ధాలు జరుగుతున్నాయని అనుకుంటూ ఇక్కడేదో శాంతిలాంటిదేదో ఉంది కదా అని చల్లటి స్పర్శలాగా ఉంటావు కానీ, నువ్వొక రణరంగమైన పెనుమంట అని పొరపాటున కూడా అనుకోవు కదా!" 'యుద్ధం మధ్యలో నువ్వు' అనే వచన కవిత్వంలో "యుద్ధం ఎక్కడో జరగడంలేదు. దురాగతాలను, అన్యాయాలను చూసిన చోట నీ మనసే ఒక రణరంగం. నీ అంతరంగం నిండా రగులుతున్న ఆవేదనకు పోరాటపు పదును పెట్టి, బలహీనమైన పక్షం వైపు నీ అడుగులు పడితే, అప్పుడు యుద్ధం మధ్యలో నిలబడ్డ చైతన్యపు శతఘ్నివి నువ్వే అవుతావు" అంటారు కవి. "చెప్పడానికి చాల ఉన్నప్పుడు పెదాల్ని కుట్టేసేవాళ్ళు పుట్టుకొస్తారు" "...అన్యాయాలను ఎదిరించడానికి ఎత్తిన చేయిని నరికేవాళ్ళు, నాలుగు శాంతివచనాలను ప్రవచించాలని నోరుతెరిచిన వాళ్ళ నాలుకను తెగ్గొట్టే వాళ్ళు, నవ సమాజ నిర్మాణానికి నడుంకట్టే వాళ్ళని పంజరాల్లో బంధించేవాళ్ళు పుట్టుకొస్తూనే ఉంటారు. అయినా సమానత్వ పురోగమన బాటలో నేను వెలుతురు వైపుకే నడుస్తాను" అని తన దృఢ నిశ్చయాన్ని తెలియచేసారు కవి 'పంజరంలోని పాటలు' కవితలో. "తల మీద కాస్త ఆకాశం ఉంది కాళ్ళ కింద ఇంకొంచం నేల మిగిలే ఉంది గుండెలో తడిని ఇంకా ఏ యెడారో కావిలించుకోలేదు పెదవి మీది మాటని ఇంకెవరూ తుంచుకెళ్ళలేదు కాబట్టి కాసింత ప్రశాంతంగానే నిద్రమబ్బుల్ని ఈ రోజు తరిమేస్తాను నీదైన వెలుగులోకి సరాసరి నడిచే వస్తాను" జీవితం నిండా ఆవరించుకున్న ఎన్నో ప్రేమలు, నమ్మకాలు, సంతోషాలు, సమాగమాలు, ఎందరో ఆప్తుల నిష్క్రమణలు ఎన్నింటినో చూసి ఉంటాడు కవి. అట్లే మనసుని మెలిపెట్టే విధ్వంసాలు, యుద్ధాలు, గాయాలు, రోదనలు, వేదనలు, పురిటి గడ్డ మీద ఉనికి కోసం ప్రాణాలను పణంగా పెట్టి జరిపే పోరాటాలను కూడా చూసి ఉంటాము అందరమూ ఏదో ఒక చోట. 'అన్నీ జరిగిపోయాయి, ఇంకేం మిగల్లేదు శూన్యం తప్ప. చుట్టూ చీకటే ఆవరించి ఉంది' అనుకున్న చోట కూడా ఒక వెలుగు రేఖ ఏ దిక్కు నుంచో ప్రసరించవచ్చు. మనిషి దారి ఎప్పుడూ వెలుగు వైపే ఉండాలి అంటారు 'ఆఖరి పంక్తి మీద' అనే కవితలో. సూర్యుడూ కవీ ఎప్పుడూ కునుకు తీయరు. ఓ చోట నిలబడిపోరు. సూర్యుడు నిరంతరం భ్రమణం చెందుతూ విశ్వానికి వెలుగులు పంచితే, కవి మనుషుల హృదయాల నిండా జ్ఞానజ్యోతులను వెలిగిస్తూ ఉంటాడు అనుక్షణం. అఫ్సర్ అక్షరయోధుడిలా యుద్ధాలు లేని నేల కోసం, ఘర్షణ పడని మనసుల కోసం మనుషుల మధ్య నిలబడి శాంతి శతఘ్నిలా ప్రేమ కవితా పుష్పాలను ఇలా నిరంతరం జల్లులుగా కురిపించాలని కోరుకుంటాను.

# అట్టు తిరగేసినట్టే

నాయుడోరి బక్కలసాల నున్నగ తుడిసి నరాలు తేలిన కటిక్కర్రల్లాటి సేతులు మొండి గీట్రుగంపలై పోయావి,ఇలాకత్తలకాసి నాయురాలమ్మ మునోకత్తల కొచ్చిందాకా ఇంటి ముంజూరు కింద 'అమ్మా బుక్కడు గెంజి బోసీవా' అని ఎండిన డొక్కను నొత్తలసత్తుగిన్ని సేసి వొంగోని యెదురు సూసీది మాలపేట గూనిముదిమి,కసిన్ని టీనీలు సుక్కల్తోటి కడుపుమంట సల్లబరుసుకోవాలని ఊరుమద్దిని టీపాక ముందల కొయ్యకి దోపిన తలకిందుల గాజు గళాసులై తలొంచుకొని ఎదురు సూసీవి కుసులొాసులైన కుక్కి మంచాల్లాగ మాలపేట ముసిలి ముడతలు,సిరుగుల కోకముక్కల్లోన దాగోలేక మాయాడ గుంటల యీడు సిగ్గుకి సిండిడిపోయీది.పొద్దల్లా నాయుళ్ళ పొలాలంట పారిన కంబార్ల సెంవటంతా సాయంత్రంకి బుక్కడు కల్లుసుక్కై యీదుల్లంట పొర్లీది,

**ఏ గడపల అడుగెట్టినా..** ఇన్నుమున్నూరుగాలమూ కుక్కిమంచం గన్నిల్లోన ముద్దై మూలగని ఎంవికిల గూలు పలకరించకపోతే.. మీరేసినంత వొట్టు,

బక్కలెనక గొడిముక్కలై పరుగులెట్టమంతే రెండో నగువేత్తారుగానీ

బడిసాలెక్కడుందో యెరగని మాపిక్కురుగుంటలకి అచ్చరమ్ముక్క పొల్తి పట్టడమంతే అదంత మిట్టమీదుండేటి?

సంకటమొత్తే సచ్చీజావులవ్వాల గానీ మందో మాకో యిచ్చిన మాందాతేడి?

ఊరి కాపలాకి దండాసోడు, సాటింపుకి బారికోడు, ఊరబాయికి ఉప్పరోడు, సావుకవురుకి సచ్చరోడు,

**ఇన్ని మాటలేల?** పేటంతే మరేటి కాదు.. ఊరు ముడ్డి కింద పీటసెక్క,

**ఇలగ్గాదని సెప్పి...**

ఊరుదారాన్ని పట్నంకొసకి ముడేసి, సెంవట కాలవలై కెరటాలేసింతరవాత గదా మనుసులుమై తలలెత్తి మా కాలుమీద మాము నిలబడగలుగుతున్నామిప్పుడు,

కసింత గడుసుతనమబ్బింతరవాత గదా మేడలై మెడలెత్తినాయి మా పురిపాకలు,

సూటూబూటూ యేసుకున్న మారాజు కొడుకు సూపుడేలు సూపించిన దార్లోన నడబట్టి గదా యీరోజు బోరిరుసుకోని తిరుగుతంద్రు పేట బిడ్డలు,

మమ్మల్ని లోపలకి రానివ్వని సదువులతోటలోన సొరబడి దోసిడు అచ్చరాలపువ్వుల్ని యేరుకో బట్టే గదా యిస్తిరి మడతలు నలగని గుడ్డల్లోన యెన్నెల పువ్వులై ఎలిగిపోతన్నారు మా పిక్కిరోలు,

తెల్లటి మల్లిపువ్వులాటి పంచిగట్టి, సేతులమొయ్య పూరాకమీజు తొడిగి, ఊరి పెద్దల మద్దిని కురిసీల కూకుంతండంతే మావోడు..

# వితంతువులకు శుభవార్త..

రాష్ట్రంలోని వితంతువులకు ఏపీలోని కూటమి ప్రభుత్వం శుభవార్త చెప్పింది. కూటమి ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు పూర్తవుతున్న సందర్భంగా జూన్ 12వ తేదీ నుంచి కొత్తగా పింఛన్లు మంజూరు చేయనున్నట్లు రాష్ట్ర మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు ప్రకటించారు. శ్రీకాకుళం జిల్లా నిమ్మాడలోని తన క్యాంప్ కార్యాలయంలో ఆదివారం నిర్వహించిన ప్రజాదర్బార్‌లో ఆయన ఈ కీలక ప్రకటన చేశారు. ఈ సందర్భంగా మంత్రి అచ్చెన్నాయుడు మాట్లాడుతూ, అర్హులైన లబ్ధిదారులు త్వరలోనే ఆన్‌లైన్‌లో తమ పేర్లను నమోదు చేసుకునేందుకు అవకాశం కల్పిస్తామని తెలిపారు. ప్రజల నుంచి అర్జీలు స్వీకరించిన అనంతరం ఆయన అధికారులతో మాట్లాడారు. గత ప్రభుత్వ వైఫల్యాల వల్ల అనేక రెవెన్యూ సమస్యలు పేరుకుపోయాయని, వాటిని పరిష్కరించేందుకు అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజా సమస్యలను త్వరితగతిన పరిష్కరించడమే తమ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ సమస్యలను మంత్రి దృష్టికి తీసుకెళ్లారు.

# తిరుమలలో పెట్రోల్, డీజిల్ వాహనాలకు భారీగా టోల్ ఫీజు...

ప్రస్తుతం రోజుకు సగటున 8,000 వాహనాలు తిరుమలకు వస్తుండటంతో పర్యావరణ, శబ్ద కాలుష్యం పెరుగుతోందని రవిచంద్ర తెలిపారు. దీన్ని నివారించేందుకు ఎలక్ట్రిక్ వాహనాలను ప్రోత్సహించాలనే లక్ష్యంతో పెట్రోల్, డీజిల్ వాహనాలపై భారీ టోల్ విధించనున్నారు. అయితే, ఈ నిర్ణయం వెంటనే అమలులోకి రాదని, భక్తులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఆయన స్పష్టం చేశారు. ఎలక్ట్రిక్ వాహనాలకు టోల్ ఫీజు నుంచి మినహాయింపు ఇచ్చి, వాటి కోసం ప్రత్యేకంగా చార్జింగ్ స్టేషన్లు ఏర్పాటు చేయనున్నట్లు వివరించారు. ఈ ప్రణాళికలో మరో కీలకమైన అంశం అలిపిరి వద్ద రూ.500 కోట్ల వ్యయంతో భారీ టౌన్‌షిప్ నిర్మాణం. సుమారు 150 ఎకరాల్లో నిర్మించే ఈ టౌన్‌షిప్‌లో వసతి, పార్కింగ్, భోజన సౌకర్యాలు, పూజా సామగ్రి వంటి అన్ని సదుపాయాలు కల్పించనున్నారు. "దీన్ని తిరుమల కొండ దిగువ భాగంలో అభివృద్ధి చేస్తాం" అని ఈవో తెలిపారు. భక్తులు ఇక్కడే తమ మొక్కులు తీర్చుకుని, ఆ తర్వాత దర్శనం కోసం కొండపైకి వెళ్లేలా ఏర్పాట్లు చేయనున్నారు. వీటితో పాటు, తిరుమలను కఠినంగా 'సైలెన్స్ జోన్'గా అమలు చేసి, శబ్ద కాలుష్యాన్ని 80 శాతం వరకు తగ్గించాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. రూ.100 కోట్లతో అన్నదానం వంటశాలను ఆధునికీకరించడం, క్యూలైన్లకు బదులు భక్తులను నేరుగా అన్నదానం హాల్స్‌కు పంపడం వంటి చర్యలు కూడా చేపట్టనున్నారు. ఈ సంస్కరణల ద్వారా భక్తులను నిరుత్సాహపరచడం కాదని, వారి దర్శనాన్ని మరింత ప్రశాంతంగా, ఆధ్యాత్మికంగా మార్చడమే తమ ఉద్దేశమని ఈవో రవిచంద్ర వివరించారు.

# శాంతి చర్చలు.. ఇరాన్ ముందు అమెరికా ఐదు కఠిన షరతులు

చెప్పింది. ఈ మేరకు ఇరాన్‌కు చెందిన ఫార్స్ న్యూస్ ఏజెన్సీ ఓ నివేదికను విడుదల చేసింది. ఇరాన్ తన వద్ద ఉన్న 400 కిలోల శుద్ధిచేసిన యురేనియంను తమకు అప్పగించాలని అమెరికా డిమాండ్ చేసింది. అలాగే ఇరాన్‌లోని అణు కేంద్రాల్లో కేవలం ఒక్కదానికి మాత్రమే అనుమతి ఇస్తామని పేర్కొంది. విదేశాల్లో స్తంభించిపోయిన ఇరాన్ ఆస్తుల్లో కనీసం 25 శాతాన్ని కూడా విడుదల చేయబోమని తెలిపింది. వివిధ ప్రాంతాల్లో జరుగుతున్న ఘర్షణల ముగింపు ఈ చర్చల పురోగతిపైనే ఆధారపడి ఉంటుందని అమెరికా లింక్ పెట్టింది. ఈ ఐదు షరతులకు ఇరాన్ అంగీకరించినా అమెరికా, ఇజ్రాయెల్ నుంచి ముప్పు అలాగే కొనసాగుతుందని వైనెట్ న్యూస్ అభిప్రాయపడింది. మరోవైపు ఇరాన్ కూడా చర్చల కోసం ఐదు షరతులను విధించింది. ముఖ్యంగా లెబనాన్‌లో ఘర్షణలు ఆపాలని, తమపై ఆంక్షలు ఎత్తివేయాలని, స్తంభించిన నిధులను విడుదల చేయాలని కోరింది. యుద్ధ నష్టపరిహారంతో పాటు హర్మూజ్ జలసంధిపై తమ సార్వభౌమాధికారాన్ని గుర్తించాలని డిమాండ్ చేసింది.

# నరసరావుపేట డీఎస్పీకి తన పాస్‌పోర్ట్ అప్పగించిన విడదల రజని

మాజీ మంత్రి, వైసీపీ నేత విడదల రజిని తన పాస్‌పోర్ట్‌ను నరసరావుపేట డీఎస్పీ కార్యాలయంలో అప్పగించారు. తనపై నమోదైన ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులో ముందస్తు బెయిల్ కోసం హైకోర్టు విధించిన షరతుల మేరకు ఆమె ఈ చర్య తీసుకున్నారు. ఆదివారం నాడు ఆమె డీఎస్పీ కార్యాలయానికి వచ్చి పాస్‌పోర్ట్‌ను పోలీసులకు అందజేశారు. వివరాల్లోకి వెళితే, చిలకలూరిపేటకు చెందిన టీడీపీ నేత పిల్లి కోటి ఇచ్చిన ఫిర్యాదు మేరకు యడ్లపాడు పోలీసులు విడదల రజిని, ఆమె అనుచరులపై అట్రాసిటీ కేసు నమోదు చేశారు. ఈ కేసులో అరెస్టు కాకుండా ఉండేందుకు రజిని హైకోర్టును ఆశ్రయించారు. విచారణ చేపట్టిన న్యాయస్థానం, ఆమె విదేశాలకు వెళ్లకుండా పాస్‌పోర్ట్‌ను తక్షణం పోలీసులకు అప్పగించాలని షరతులతో కూడిన ఆదేశాలు జారీ చేసింది. కోర్టు ఆదేశాలను పాటిస్తూ, విడదల రజిని తన న్యాయవాదులతో కలిసి నరసరావుపేట డీఎస్పీ హనుమంతరావును కలిశారు. పాస్‌పోర్ట్‌ను ఆయనకు అందజేసి, సంబంధిత రిజిస్టర్‌లో సంతకం చేశారు. ఈ సందర్భంగా పోలీసులు ఆమె వాంగ్మూలాన్ని నమోదు చేసుకున్నారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా డీఎస్పీ కార్యాలయం వద్ద భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. 2024 ఎన్నికల్లో ఓటమి తర్వాత విడదల రజిని వరుస కేసులతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గత ప్రభుత్వంలో మంత్రిగా ఉన్నప్పుడు స్టోన్ క్రషర్ యాజమాన్యాన్ని బెదిరించి రూ. 2.20 కోట్లు వసూలు చేశారన్న ఆరోపణలపై ఏసీబీ ఇప్పటికే కేసు నమోదు చేసింది. ఈ కేసులో ఆమె మరిది విడదల గోపిని అధికారులు అరెస్టు కూడా చేశారు.

# బండి భగీరథ్ అరెస్ట్.. కేంద్రానికి సంబంధం లేదు: కిషన్ రెడ్డి

కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమారుడు బండి భగీరథ్ పోక్సో కేసులో అరెస్ట్ కావడంపై బీజేపీ సీనియర్ నేత, కేంద్ర మంత్రి జి.కిషన్ రెడ్డి స్పందించారు. భగీరథ్ ఇప్పటికే సరెండర్ అయ్యాడని గుర్తుచేశారు. ఇక దానిపై చర్చించాల్సిన అవసరం లేదని అభిప్రాయపడ్డారు. ఈ కేసుతో కేంద్ర ప్రభుత్వానికి ఎలాంటి సంబంధం ఉండదని స్పష్టం చేశారు. పూర్తిగా రాష్ట్ర పోలీసులే ఈ వ్యవహారాన్ని చూసుకుంటారని వివరించారు. హైదరాబాద్‌లోని పార్టీ కార్యాలయంలో ఆయన ఆదివారం మీడియాతో మాట్లాడారు. ప్రతిపైసా కేంద్రానిదే మరోవైపు ధాన్యం సేకరణ విషయంలో తెలంగాణ ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని కిషన్ రెడ్డి ఆరోపించారు. ధాన్యం కొనుగోళ్లకు ప్రతిపైసా కేంద్రమే ఇస్తోందని వెల్లడించారు. అయినా రైతుల నుంచి రాష్ట్ర ప్రభుత్వం ఎందుకు కొనడం లేదని ప్రశ్నించారు. ఎన్నికల్లో హామీ ఇచ్చినట్లుగా సన్న వడ్లకు రాష్ట్రం బోనస్ ఇవ్వడం లేదని ఆరోపించారు. ధాన్యం కొనుగోళ్లలో ఆలస్యంపై రైతులు నిరసన వ్యక్తం చేస్తున్నారని.. వారికి రాష్ట్ర ప్రభుత్వమే సమాధానం చెప్పాలన్నారు. మంత్రులు స్వయంగా వెళ్లి క్షేత్రస్థాయిలో కొనుగోళ్లను పర్యవేక్షించాలని సూచించారు.

# గర్భిణికి తిప్పలు

లేక గిరిజనులు అత్యవసర సమయాల్లో నానా పాట్లు పడుతున్నారు. మారుమూల బొంగరం పంచాయతీలోని కొండ శిఖర గ్రామమైన వెదురుగొయ్యికి చెందిన చిక్కుడు సీమాలి అనే నిండు గర్భిణికి ఆదివారం ఉదయం పురిటి నొప్పులు వచ్చాయి. దీంతో కుటుంబ సభ్యులు ఆశ కార్యకర్తకు సమాచారం అందించారు. ఆమె అంబులెన్స్‌కు ఫోన్ ద్వారా సమాచారం అందించింది. గ్రామానికి పక్కా రోడ్డు సౌకర్యం లేని కారణంగా అంబులెన్స్ చేరుకోలేదని డ్రైవర్ చెప్పాడు. గర్భిణిని వంచుర్భ గ్రామం వద్దకు తీసుకురావాలని అంబులెన్స్ డ్రైవర్ చెప్పాడు. దీంతో చేసేది లేక వెదురుగొయ్యి గ్రామం నుంచి వంచుర్భ వరకు రెండు కిలోమీటర్లు అతి కష్టంగా నడిపించుకుంటూ గర్భిణిని తీసుకువచ్చారు. గర్భిణి వచ్చేటప్పటికి అంబులెన్స్ రాకపోవడంతో అక్కడ చాలా సేపు నిరీక్షించాల్సి వచ్చింది. ఓవైపు పురిటినొప్పులు.. మరోవైపు నడకతో అలసటతో గర్భిణి చాలా ఇబ్బంది పడింది. చివరకు అంబులెన్స్ రావడంతో గోమంగి పీహెచ్‌సీకి తరలించారు. అక్కడ వైద్యుడు పరిశీలించి ఆమెకు రక్తంగా ఉండడంతో ముంచంగిపుట్టు సీహెచ్‌సీకి తరలించారు. ముంచంగిపుట్టు సీహెచ్‌సీలో గర్భిణి సీమాలి ఆడబిడ్డకు జన్మనిచ్చింది. ఆమెకు రక్తం ఎక్కించేందుకు వైద్య సిబ్బంది చర్యలు తీసుకుంటున్నారు.

# పెంచిన పెట్రోల్. డీజిల్ గ్యాస్ ధరలను తగ్గించాలి





## -ట్రాలీ ఆటోను తాడుతో కట్టి అర్థ నగ్నంగా లాగి నిరసన

**నంద్యాల ప్రతినిధి. మే 17 . (నంది పత్రిక ):**మోడీ ఎన్నికల హామీ విస్మరించి పెట్రోల్ డీజిల్ వంటగ్యాస్ ధరలను పెంచి ప్రజల పై భారాలు మోపడాన్ని నిరసిస్తూ సిపిఐ పట్టణ సమితి ఆధ్వర్యంలో స్థానిక ఎన్టీఆర్ కాంప్లెక్స్ నుండి అర్ధనగ్నంగా ట్రాలీ ఆటోను తాడుతో లాగుతూ శ్రీనివాస్ సెంటర్. ప్రతాప్ థియేటర్ సెంటర్ వరకు లాగి నిరసన చేయడం జరిగిందని సిపిఐ పట్టణ కార్యదర్శి కె ప్రసాద్ తెలిపారు. ఈ కార్యక్రమానికి సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శిఎస్.బాబా ఫక్రుద్దీన్ సిపిఐ జిల్లా సమితి సభ్యులు డి శ్రీనివాసులు రైతు సంఘం జిల్లా కార్యదర్శి జి సోమన్న.ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య పట్టణ కార్యదర్శి సుశీలమ్మ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.అనంతరం పై నాయకులు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా పెట్రోల్, డీజిల్ ధరలను నిరంతరం పెంచుతూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ప్రజలపై తీవ్రమైన ఆర్థిక భారం మోపుతోందని ఇన్నిసార్లు పెంచుతున్న చంద్రబాబు, పవన్ కళ్యాణ్ నోరు మెదపడం లేదని విమర్శించారు.దేశంలో, ప్రజల రక్తాన్ని పిండి కార్పొరేట్ సంస్థలకు లాభాలు చేకూర్చే విధంగా నరేంద్ర మోడీ ప్రభుత్వం పనిచేస్తోందని మండిపడ్డారు. పెట్రోల్, డీజిల్ ధరల పెరుగుదల వల్ల కేవలం వాహనదారులకే కాదు, సామాన్య ప్రజల జీవితమంతా తీవ్ర ప్రభావానికి గురవుతోందని రవాణా ఖర్చులు పెరగడంతో నిత్యావసర వస్తువుల ధరలు ఆకాశాన్నంటుతున్నాయని, పేద, మధ్యతరగతి ప్రజలు జీవనం సాగించడం కష్టమైందని ఆవేదన వ్యక్తం చేశారు.రైతులకు వ్యవసాయ ఖర్చులు పెరిగి పంటలు సాగు చేయడం భారంగా మారిందని ఆటో కార్మికులు, చిన్న వ్యాపారులు, కూలీలు, ఉద్యోగులు అందరూ ఈ ధరల పెంపుతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం అంతర్జాతీయ మార్కెట్‌లో ముడి చమురు ధరలు తగ్గినా ప్రజలకు ఎలాంటి ఉపశమనం ఇవ్వకుండా ఎక్సైజ్ సుంకాలు పెంచుతూ ప్రజలను దోచుకుంటోందని పెట్రోల్, డీజిల్‌పై భారీ పన్నులు విధించి ప్రజల శ్రమను దోపిడీ చేస్తూ కార్పొరేట్ సంస్థలకు లాభాలు చేకూర్చడమే బీజేపీ ప్రభుత్వ లక్ష్యంగా మారిందన్నారు."ప్రజల బాధలు పట్టని మోడీ ప్రభుత్వం దేశాన్ని కార్పొరేట్ పాలన వైపు నెడుతోందని ఒకవైపు నిరుద్యోగం, మరోవైపు ధరల పెరుగుదలతో ప్రజలు తీవ్ర ఆర్థిక సంక్షోభంలో ఉన్నా కేంద్ర ప్రభుత్వం మాత్రం ప్రచార రాజకీయాల్లో మునిగిపోయిందని సీపీఐ పార్టీ ప్రజల పక్షాన నిరంతరం పోరాటం చేస్తుందని, పెట్రోల్, డీజిల్ ధరలను వెంటనే తగ్గించాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం వెంటనే ఇంధన ధరలపై విధిస్తున్న అధిక పన్నులను రద్దు చేసి ప్రజలకు ఉపశమనం కల్పించాలని కోరారు. లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా మరింత ఉధృతంగా ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు. వెంకటకృష్ణ,రమణారెడ్డి, ఏడుకొండలు,షఫీ,సురేష్,సిద్దయ్య,వెంగళరావు,దస్తగిరి. తదితరులు పాల్గొన్నారు.

# నంద్యాల లయన్స్ క్లబ్ సేవలు ప్రశంసనీయం





**లయన్స్ గవర్నర్ గోపాలకృష్ణ**

**-లయన్స్ గవర్నర్ పర్యటన సందర్భంగా మూడు లక్షల రూపాయల సేవా కార్యక్రమాలు**

**-దివ్యాంగులకు 10 ఎలక్ట్రిక్ మోటార్ ఉన్న కుట్టు మిషన్లు, 8 వినికిడి యంత్రాలు, 8 చక్రాల కుర్చీలు,8 జతల చంక కర్రలు పంపిణీ.**

**-15 మంది దీర్ఘకాలిక జబ్బుల దివ్యాంగులకు ఉచిత నెలవారి మందుల పంపిణీ**

**-బాలికల హాస్టల్ కు క్రీడా పరికరాలు.**

**-హెచ్ఐవి పరివర్తన లైఫ్ సెంటర్ కు ఆహార సరుకుల పంపిణీ.**

**-అంధుల హాస్టల్ కు 100 కేజీల బియ్యం**

**-సంఘమిత్ర బాలలకు 300 నోటు పుస్తకాలు**

**-వేసవి చలివేంద్రం ప్రారంభం**

**నంద్యాల ప్రతినిధి. మే 17 . (నంది పత్రిక ):**ఆదివారం లయన్స్ జిల్లా గవర్నర్ ఇల్లూరి గోపాలకృష్ణ, లయన్స్ జిల్లా ఫస్ట్ లయన్ లేడీ అరుణ దంపతుల నంద్యాల పర్యటన సందర్భంగా నంద్యాల లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో లయన్స్ క్లబ్ అధ్యక్షుడు సోమేశుల నాగరాజు, కార్యదర్శి తాతిరెడ్డి భాస్కర రెడ్డి, కోశాధికారి అమిదేల జనార్ధన్ ల నిర్వహణలో,ఐ.ఎమ్. ఏ జాతీయ కేంద్ర కమిటీ సభ్యులు,లయన్స్ జిల్లా చైర్మన్ డాక్టర్ రవి కృష్ణ, నంద్యాల జిల్లా దివ్యాంగుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఎం.పీ.వి. రమణయ్య, రీజియన్ చైర్మన్ సుధాకర రెడ్డి, జోన్ చైర్మన్ నిజాముద్దీన్ ల పర్యవేక్షణలో, నంద్యాల లయన్స్ క్లబ్ సభ్యుల సహకారంతో పట్టణంలో మూడు లక్షల రూపాయల వ్యయంతో సేవా కార్యక్రమాలు విస్తృతంగా నిర్వహించారు.బాలాజీ కళ్యాణమండపం లో నిర్వహించిన భారీ సేవా కార్యక్రమంలో నంద్యాల లయన్స్ క్లబ్ సభ్యులు లగిశెట్టి విజయ్ కుమార్ శెట్టి,రావుస్ విద్యా సంస్థల అధినేత అప్పారావు,రీజియన్ చైర్మన్ సుధాకర రెడ్డి, గురు రాజా స్కూల్ డైరెక్టర్ షేక్షావలి రెడ్డి, గురు రాఘవేంద్ర బ్యాంక్ కోచింగ్ సెంటర్ డైరెక్టర్ మౌలాలి రెడ్డి, గోళ్ళ సుదర్శనం శెట్టి, రైల్వే రవి ప్రకాష్ , రైల్వే రామన్న, శ్రీరామ డిజిటల్ అధినేత చందా చంద్రమోహన్, రైల్వే వెంకటేశ్వర్ల సౌజన్యంతో 10 మోటార్ తో పనిచేసే కుట్టు మిషన్లను, నంద్యాల లయన్స్ క్లబ్ వ్యవస్థాపక సభ్యులు ఆత్మకూరు సుదర్శనం శెట్టి, భవనాసి జువెలర్స్ నిర్వాహకులు భవనాసి నాగ మహేష్, మహేశ్వర ఆయిల్స్ అధినేత కుంచా మహేశ్వరరెడ్డి, ప్రసాద్ ఫిల్లింగ్ స్టేషన్ అధినేత కూర మురళీకృష్ణ ప్రసాద్, ప్రముఖ దంత వైద్యులు డాక్టర్ బలుసా రాజీవ్, ఇమ్మడి వెంకట రామకృష్ణుడు, బాలాజీ విద్యా మందిర్ అధినేత ఆర్ల వెంకటస్వామి, రఘురాముడు ల ఆర్థిక సహకారంతో 8 చక్రాల కుర్చీలు, నంద్యాల లయన్స్ క్లబ్ వ్యవస్థాపక సభ్యులు ఆంజనేయులు గుప్తా, జోన్ చైర్మన్ నిజాముద్దీన్,కూర మురళీకృష్ణ ప్రసాద్, రావుస్ కళాశాల కరస్పాండెంట్ మౌని, కశెట్టి చంద్రశేఖర్, దూదేకుల దస్తగిరి, బాల అకాడమీ అధినేత రవీంద్రనాథ్, నాగ వీరాంజనేయులు, రాహుల్ గ్రాఫిక్స్ చంద్రమౌళీశ్వర రెడ్డి,విరాళంతో 9 మంది బధిరులకు వినికిడి యంత్రాలు, రావుస్ కళాశాల ప్రిన్సిపల్ రొద్దా సుంకయ్య, తోట శ్రీనివాసులు, హరి ప్రసాద్ ల సహకారంతో 7 జతల చంక కర్రలు దివ్యాంగులకు అందజేశారు.అవ్వారు జువెలర్స్ తరఫున 5 వందల చేతి సంచులు,జీవనజ్యోతి అంధుల హాస్టల్ కు పోసిన సిల్క్స్ అధినేత పోసిన సుబ్బారావు సహకారంతో 100 కేజీల బియ్యం, హెచ్ఐవి లైఫ్ పరివర్తన సెంటర్ కు రైల్వే సుధాకర్ సహకారంతో ఆహార సరుకులు,సంఘమిత్ర బాలుర ఆవాస కేంద్రానికి బేకర్స్ పార్క్ అధినేత సవ్వా మనోహర్ రెడ్డి సహకారంతో మూడు వందల నోటు పుస్తకాలు, ఎయిమ్ ఫర్ సేవ బాలికల హాస్టల్ కు ప్రెస్టీజ్ షోరూం అధినేత శివకుమార్ రెడ్డి సౌజన్యంతో క్రీడా పరికరాలు గవర్నర్ చేతుల మీదుగా అందజేశారు.నంద్యాల వికలాంగుల సంక్షేమ సంఘం కార్యాలయం వద్ద జరిగిన కార్యక్రమంలో నంద్యాల ఐఎంఏ సహకారంతో దివ్యాంగుల హెల్త్ కార్డులు, ఆంధ్ర మెడికల్స్ బైసాని రమేష్ సౌజన్యంతో 15 మంది దివ్యాంగులకు నెలవారి మందులు అందజేశారు. గోళ్ళ సుదర్శనం శెట్టి సహకారంతో దివ్యాంగ మహిళకు ఎలక్ట్రిక్ రైస్ కుక్కర్ అందజేశారు.దివ్యాంగుల సంక్షేమ సంఘం కార్యాలయం వద్ద సోమేసుల నాగరాజు సౌజన్యంతో చలివేంద్రం ప్రారంభించారు.నంద్యాల శివార్లలో పోసిన సిల్క్స్ అధినేత పోసిన సుబ్బారావు ఏర్పాటుచేసిన లయన్స్ క్లబ్ స్వాగత బోర్డ్ ను లయన్స్ గవర్నర్ గోపాలకృష్ణ ఆవిష్కరించారు.ఈ సందర్భంగా లయన్స్ జిల్లా గవర్నర్ ఇల్లూరి గోపాలకృష్ణ మాట్లాడుతూ నంద్యాల లయన్స్ క్లబ్ గత ఐదు దశాబ్దాల పైగా ప్రజలకు విస్తృత సేవలు అందిస్తున్న దని ప్రశంసించారు. భవిష్యత్తులో లయన్స్ క్లబ్ సేవలు మరింత విస్తృతం చేస్తామని అధ్యక్షులు సోమేశుల నాగరాజు ప్రకటించారు.ఈ కార్యక్రమాలలో లయన్స్ సభ్యులు డాక్టర్ సహదేవుడు, భవిరిశెట్టి శ్రీకాంత్,రవి ప్రకాష్, భవనాసి నాగ మహేష్, కశెట్టి చంద్రశేఖర్,

ఎంపీ వి రమణయ్య,వివిధ సేవా కార్యక్రమాలకి సహకరించిన దాతలు, నంద్యాల లయన్స్ క్లబ్ సభ్యులు వారి కుటుంబాలతో పాల్గొన్నారు.






## బెంగళూరులో ఫ్లాట్ల అమ్మకం చేపట్టిన ప్రభుత్వం... వామ్మో అంటున్న మధ్యతరగతి ప్రజలు!

బెంగళూరు డెవలప్‌మెంట్ అథారిటీ (బీడీఏ) ప్రతిష్ఠాత్మకంగా ప్రారంభించిన కొత్త లగ్జరీ ఫ్లాట్ల ప్రాజెక్టుపై కొనుగోలుదారులు తీవ్ర నిరాశ వ్యక్తం చేస్తున్నారు. తూర్పు బెంగళూరులోని కొనదాసపురలో 'స్కందగిరి' పేరుతో నిర్మించిన ఈ అపార్ట్‌మెంట్లలో ధరలు అందుబాటులో లేని స్థాయిలో ఉండటమే ఇందుకు ప్రధాన కారణం.ఈ ఫ్లాట్ల బేస్ ధరలు చూసి మధ్యతరగతి వర్గాలు విస్తుపోతున్నాయి. 1 బీహెచ్‌కే ఫ్లాట్ ధర సుమారు రూ.51 లక్షలు ఉండగా, 3 బీహెచ్‌కే ఫ్లాట్ ధర ఏకంగా రూ.1.44 కోట్లుగా బీడీఏ నిర్ణయించింది. కేవలం ఏడాది వ్యవధిలోనే ధరలు 25 శాతం నుంచి 50 శాతం వరకు పెరగడంపై తీవ్ర అసంతృప్తి వ్యక్తమవుతోంది. ప్రముఖ 'గ్రేడ్-ఏ' ప్రైవేట్ డెవలపర్లు నిర్మించే ఫ్లాట్ల ధరలతో సమానంగా బీడీఏ ధరలను నిర్ణయించడంపై విమర్శలు వస్తున్నాయి. వాస్తవానికి, అందుబాటు ధరలలో ప్రజలకు ఇళ్లు అందించాలనే లక్ష్యంతో బీడీఏ ఏర్పాటైంది. కానీ, ప్రస్తుత ధరలు ఆ లక్ష్యానికి విరుద్ధంగా ఉన్నాయని ఆశావహులు అభిప్రాయపడుతున్నారు. దీంతో బీడీఏ ఫ్లాట్లపై ఆసక్తి తగ్గుతోందని వారు చెబుతున్నారు.

స్కందగిరి ప్రాజెక్టులో భాగంగా 16 టవర్లలో దాదాపు 1,488 ఫ్లాట్లను బీడీఏ నిర్మించింది. వీటితో పాటు ఎలక్ట్రానిక్స్ సిటీ, కెలతమ్మనహల్లి వంటి ఇతర ప్రాంతాలలో కలిపి మొత్తం 4,000కు పైగా ఫ్లాట్లను (సుమారు రూ. 3,200 కోట్ల విలువైనవి) అందుబాటులో ఉంచింది. అయితే, భారీ ధరల కారణంగా ఈ ప్రాజెక్టులు మధ్యతరగతికి దూరమవుతున్నాయనే వాదన బలంగా వినిపిస్తోంది.

# కాల ప్రవాహంలో జీవన తరంగాలు



**నంది పత్రిక:**మనిషి జీవితంసుఖ దుఃఖాల తీరాల మధ్య సాగే ప్రవాహం జీవితంలో సమస్యలుసంక్షోభాలు సహజంజీవితంలో పడుతూలేస్తూ సాగడమే కదా జీవితం జీవితంలో కాలచక్రంఆగదు కాలంతో పాటు కొట్టుకపోక ప్రతి క్షణాన్నిఒక తీపి జ్ఞాపకంగా మలుచుకో కాలం నిరంతరం నడుస్తూనే ఉంటుంది.కాలంతో పాటు నీవు నడవాలిఅడుగు తడబడనీయకు గమ్యం చేరే వరకు ఆగకూకడలి అలలు ఎదురొచ్చినాఆగిపోని నావలా సాగాలినీ పయనం ప్రకృతి వికటించిన నీపట్టుదల సడలద్దు అనుభూతుల హరివిల్లును గుండెల్లో నింపుకోఅలసటలేని పరుగుతోముందుకు సాగిపో అడుగులు అలసిపోవచ్చు.ఆశయాల సాధనలోవెనుకడుగు వేయద్దుచీకటిని తిడుతూ కూర్చుంటే వెలుతురు రాదు ఒక చిరు దివ్వెను వెలిగించి వెలుగును ప్రసాదించురాలిన ఆకుకైచెట్టు రోదించదు.కొత్త చిగురును ఆహ్వానించడమే సృష్టి లక్షణంగతించిన కాలాన్ని తలవక ప్రస్తుత కర్తవ్యమే నీ కార్యచరణ కావాలి.నిరాశ నిస్పృహల ముళ్ళ బాటను దాటి వెళ్లాలి.అపుడే విజయాల పూల బాట నిన్ను వరిస్తుంది కన్నీటి అలలు ఎదురైన వెనుకడుగు వేయకు చిరునవ్వులతో లక్ష్యసాధనకై సాగిపో క్షణ కాలం నవ్వు వెనుక అనంతమైన ఆనందం ఉంది.చే జారిన గతం కోసం ఏడవకు చేతిలోఉన్న ఈ క్షణాన్ని వదలకు లక్ష్య సాధనా మార్గం నుండి వైదొలగకుప్రతి రోజు నవ వసంతమే అంటూ ఉషారుగా ఉరకలు వేయాలిగమ్య స్థానం వైపు ధైర్యంగా నడవాలి.కాలం మనకోసం ఆగదు నేస్తమా ఆగిపోవడంఅంటే జీవితం ముగిసిపోవడం కాదుకొత్త ఆలోచనలను ఆవిష్కరించడం

జీవితంలో ప్రతిక్షణాన్నిఆస్వాదిస్తూ నిరంతరం ముందుకు సాగడమే

నిజమైన జీవితంజీవితంలో ప్రతి క్షణం ఒక మధుర జ్ఞాపకం

భయాన్ని వీడి ఆత్మస్థైర్యంతో ముందడుగు వేయాలి.సాహసమే ఊపిరిగా ఆనందంగా ముందుకు సాగడమే జీవితంకాల రథం పరిగెడుతుంటేనీవు నిలిచిపోతే ఎలా? జీవిత పయనంలోముందుకు సాగిపోకాల ప్రవాహంలో జీవన తరంగాలే జీవన సాఫల్యతకు దిక్సూచిగానిలుస్తాయి.నేదునూరి కనకయ్యఅధ్యక్షులు తెలంగాణ ఎకనామిక్ ఫోరం కాలమిస్ట్ రచయిత మాజీ ఎన్ ఎస్ ఎస్ అధికారి,కరీంనగర్.

# మండే ఎండల్లో మూగజీవాలకు అండగా మర్రిపాడు యువకులు..

### నీటి తొట్టెల్లో నీరు నింపుతూ.. కోతులకు ఆహారం అందిస్తూ సేవా కార్యక్రమాలు..





**మర్రిపాడు మే 16నంది పత్రిక :** వేసవి తీవ్రత రోజురోజుకు పెరుగుతున్న నేపథ్యంలో మూగజీవాలు దాహార్తితో అలమటిస్తున్న వేళ మర్రిపాడు మండలానికి చెందిన కొందరు యువకులు మానవత్వాన్ని చాటుతూ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. మండల కేంద్రం,మర్రిపాడు గ్రామానికి చెందిన కన్నెమరకల రమణయ్య, కన్నెమరకల పెద్ద నరసింహులు, కన్నెమరకల రత్తయ్య, కన్నెమరకల శ్రీనివాసులు, తొడేటి నరేష్, కన్నెమరకల ప్రసాద్ ఆధ్వర్యంలో ఈ సేవా కార్యక్రమాలు కొనసాగుతున్నాయి.మర్రిపాడు నుంచి చుంచులూరు, రాజుపాలెం సరిహద్దు హైవే ప్రాంతాల వరకు ఉన్న పలు నీటి తొట్టెల్లో నీటిని నింపుతూ పశువుల దాహార్తిని తీర్చేందుకు కృషి చేస్తున్నారు. అలాగే అడవి ప్రాంతాలకు సమీపంలో తిరుగుతున్న కోతులకు అరటిపండ్లు, ఇతర ఆహార పదార్థాలను అందిస్తూ మూగజీవాల పట్ల తమ మానవత్వాన్ని చాటుకుంటున్నారు.ప్రస్తుతం 40 డిగ్రీలకు పైగా నమోదవుతున్న ఉష్ణోగ్రతలతో పశువులు, కోతులు నీరు, ఆహారం కోసం తీవ్ర ఇబ్బందులు పడుతున్నాయని స్థానికులు చెబుతున్నారు. ఈ పరిస్థితిని గమనించిన యువకులు ఎండాకాలం ప్రారంభమైనప్పటి నుంచి ఇప్పటికే ఆరు విడతలుగా నీరు, ఆహారం అందిస్తూ సేవా కార్యక్రమాలు నిర్వహించారు. తాజాగా ఏడో విడత కార్యక్రమాన్ని కూడా కొనసాగిస్తున్నారు.ఈ సేవా కార్యక్రమాలకు గ్రామస్థుల నుంచి మంచి స్పందన లభిస్తోంది. మూగజీవాల పట్ల యువకులు చూపుతున్న ప్రేమ, సేవాభావాన్ని పలువురు అభినందిస్తున్నారు. ఈ క్రమంలో గ్రామానికి చెందిన కర్నాటి సుబ్బారెడ్డి కూడా వారి సేవా కార్యక్రమాలకు చలించి తన వంతు సహాయం అందించారు. ఆదివారం నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొని నీరు, ఆహారం పంపిణీలో సహకరించారు.ప్రస్తుతం గ్రామీణ ప్రాంతాల్లో వేసవి తీవ్రత కారణంగా మూగజీవాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో ఇలాంటి సేవా కార్యక్రమాలు మరింత అవసరమని స్థానికులు అభిప్రాయపడుతున్నారు. సమాజంలోని ప్రతి ఒక్కరూ తమ వంతుగా మూగజీవాలకు నీరు, ఆహారం అందించేలా ముందుకు రావాలని సేవా కార్యక్రమ నిర్వాహకులు కోరుతున్నారు.

# ఏ కోడూరు వాసులకు సీఎం సహాయ నిధి



**బండి ఆత్మకూరు నంది పత్రిక మే 17 :** బండి ఆత్మకూరు మండల పరిధిలో ఉన్న ఏ కోడూరు గ్రామానికి చెందిన ఇరువురు వ్యక్తులకు శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రి సహాయ నిధి కింద చెక్కులను అందజేశారు. ఆదివారం ఎమ్మెల్యే స్వగ్రామమైన వేల్పనూరు గ్రామంలో ఏ కోడూరు గ్రామానికి చెందిన ఎనకండ్ల మధుసూదన్ రెడ్డి కి 55,100 రూపాయలు, దూదేకుల షేక్షావలికి 25,166 రూపాయల చెక్కు ను ఎమ్మెల్యే అందజేశారు. ముఖ్యమంత్రి సహాయ నిధి కింద లబ్ధి పొందిన వ్యక్తులు తమ ఆరోగ్య అవసరాలకు నగదును వినియోగించుకోవాలని ఎమ్మెల్యే సూచించారని ఏ కోడూరు గ్రామానికి చెందిన తెలుగుదేశం యువ నాయకుడు మధుసూదన్ రెడ్డి తెలిపారు

# ఆంధ్రప్రదేశ్ గెజిటెడ్ ఆఫీసర్స్ ఫోరం రాష్ట్ర అధ్యక్షుడిగా ఎం.డి. యూనస్ అలీ ఏకగ్రీవ నియామకం



**కర్నూలు నంది పత్రిక బ్యూరో....**ఆంధ్రప్రదేశ్ గెజిటెడ్ ఆఫీసర్స్ ఫోరం రాష్ట్ర అధ్యక్షుడిగా ప్రభుత్వ జనరల్ హాస్పిటల్‌లో చీఫ్ బయోకెమిస్ట్‌గా విధులు నిర్వహిస్తున్న ఎం.డి. యూనస్ అలీ ను నామినేట్ చేసినట్లు ఫోరం సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడిగా ఎం.డి. యూనస్ అలీ మాట్లాడుతూ గెజిటెడ్ అధికారుల సేవా సమస్యల పరిష్కారం, హక్కుల పరిరక్షణ, సంక్షేమం మరియు పరిపాలనా వ్యవహారాల్లో సమర్థవంతమైన నాయకత్వాన్ని అందించాలనే లక్ష్యంతో ఈ నియామకం చేపట్టినట్లు ఆయన పేర్కొన్నారు. ఎం.డి.యూనస్ అలీ తన సేవా కాలంలో నిబద్ధత, పారదర్శకత మరియు సేవాభావంతో ప్రత్యేక గుర్తింపు పొందారని సభ్యులు కొనియాడారు. ఆయన నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్ గెజిటెడ్ ఆఫీసర్స్ ఫోరం మరింత బలోపేతమై, గెజిటెడ్ అధికారుల సంక్షేమం కోసం సమర్థవంతంగా పనిచేస్తుందని విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వివిధ ప్రభుత్వ శాఖలకు చెందిన గెజిటెడ్ అధికారులు, సహచరులు మరియు మిత్రులు ఎం.డి. యూనస్ అలీ హృదయపూర్వక అభినందనలు తెలిపారు.

నంది పత్రిక
సోమవారం 18 - 05 -2026

## యువ సమ్మేళనం జయప్రదం చేయండి : ఏ ఐ వై ఎఫ్ జిల్లా కార్యదర్శి కె శ్రీనివాసులు




**కర్నూల్ ప్రతినిది నంది పత్రిక** అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) రాష్ట్ర సమితి ఆధ్వర్యంలో జూన్ 1 నుంచి 5వ తేదీ వరకు కోటప్పకొండలో నిర్వహించనున్న రాష్ట్ర స్థాయి యువజన విద్యా, వైజ్ఞానిక సాంస్కృ తిక సమేళనంను జయప్రదం చేయాలని ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి కె శ్రీనివాసులు పిలుపునిచ్చారు ఆదివారం స్థానిక సిఆర్ భవన్ నందు ఏఐవైఎఫ్ నగర ముఖ్య నాయకుల సమావేశం నగర అధ్యక్షులు బి నాగరాజు అధ్యక్షతన జరిగింది ఈ సమావేశంలో పాల్గొన్న శ్రీనివాసులు మాట్లాడుతూ ఏఐవైఎఫ్ సమ్మేళనంలో రాష్ట్ర వ్యాప్తం ఎంపిక చేసిన 500 మంది యువత పాల్గొంటారని తెలియజేశారు ఈ సమ్మేళనంలో యువతకు రాజకీయ అవగాహనతో పాటు అందరికీ విద్య, వైద్యం, ఉపాధి హక్కుల సాధన ఏ విధంగా ఉద్యమ కార్యచరణ రూపొందించాలి, పాలకుల నిర్లక్ష్యం వల్ల యువకులు ఎదుర్కొంటున్న నిరుద్యోగ సమస్య ముఖ్యంగా కూటమి ప్రభుత్వం ఎన్నికల సమయంలో నిరుద్యోగ యువతకు ఇచ్చిన హామీ లను అమలు చెయ్యకుండా కేవలం పత్రికా ప్రకటనలతోనే కాలయాపన చేస్తున్నాయని ఇలాంటి తరుణంలో ప్రభుత్వ శాఖలలో ఖాళీగా ఉన్న ఉద్యోగాలను భర్తీ కోసం నిరుద్యోగ యువత ఎదుర్కొం టున్న సమస్యలపై రాష్ట్రస్థాయి యువజన సమ్మేళనంలో చర్చించి భవిష్యత్తు ఉద్యమ కార్యచరణ రూపొందించడానికి వేదిక కానుందని కావున ఈ కార్యక్రమానికి కర్నూలు నుండి అధిక సంఖ్యలో నిరుద్యోగులు యువకులు కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ నగర కార్యదర్శి బీసన్న, నగర నాయకులు అఖిల్, చంటి కాసిం, భాస్కర్, తదితరులు పాల్గొన్నారు

## ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం)కార్యక్రమం సద్వినియోగం చేసుకోండి

**అన్ని మండల రెవెన్యూ కార్యాలయాలు, రెవెన్యూ డివిజనల్ కార్యాలయాలు, మునిసిపల్ కార్యాలయాల్లో కూడ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక**

**అర్జీల పరిష్కారం సమాచారం కోసం కాల్ సెంటర్ నంబర్ 1100 కు ఫోన్ చేసి కనుక్కోవచ్చు**

**జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ.సిరి**




**కర్నూలు నంది పత్రిక బ్యూరో.....** ఈ నెల 18వ తేదీ సోమవారం ఉదయం 9-30 గంటల నుండి కర్నూలు కలెక్టరేట్ లోని సునయన ఆడిటోరియంలో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం) కార్యక్రమం ద్వారా ప్రజల నుండి వినతులు స్వీకరించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా కేంద్రంతో పాటు అన్ని మండల రెవెన్యూ కార్యాలయాలు, రెవెన్యూ డివిజనల్ కార్యాలయాలు, మునిసిపల్ కార్యాలయాల్లో కూడ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం)కార్యక్రమం జరుగుతుందని, ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ తెలిపారు.

**అర్జీల పరిష్కారం సమాచారం కోసం 1100 కు ఫోన్ చేయవచ్చు** అర్జీదారులు తమ దరఖాస్తు పరిష్కారం కాకున్నా, పరిష్కారం ఏ దశలో ఉందో సమాచారం తెలుసుకోవడం కోసం కాల్ సెంటర్ నంబర్ 1100 కు ఫోన్ చేసి తెలుసుకోవచ్చని కలెక్టర్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.. అలాగే అర్జీదారులు (మీకోసం డాట్ ఏపీ డాట్ జివో వి డాట్ ఇన్) వెబ్సైట్ లో వారి అర్జీలు నమోదు చేసుకోవచ్చని కలెక్టర్ తెలిపారు.

## ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక ను సద్వినియోగం చేసుకోండి



**తిరుపతి బ్యూరో చీఫ్ మే17నంది పత్రిక** ప్రతి సోమవారం నగరపాలక సంస్థ కార్యాలయంలో నిర్వహించే డయల్ యువర్ కమిషనర్, ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని నగరపాలక సంస్థ ఇంచార్జి కమిషనర్ శారదా దేవి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. తిరుపతి నగరపాలక సంస్థ కార్యాలయంలో మే 18వ తేది సోమవారం ఉదయం 10 గంటల నుండి 2 గంటల వరకు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం, 10.30 నుండి 11.30 గంటల వరకు డయల్ యువర్ కమిషనర్ కార్యక్రమం జరుగుతుందని తెలిపారు. పోన్ ద్వారా పిర్యాదులు చేసేవారు 0877-2227208 కి కాల్ చేసి మాట్లాడవచ్చని, ఈ కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాల్సిందిగా తిరుపతి ప్రజలకు ఇంచార్జి కమిషనర్ శారదా దేవి తెలియజేశారు.

## ఈనెల 18 నుండి 22వ తేదీ వరకు ప్రత్యేక శిక్షణలో పాల్గొననున్న జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి



**బీమవరం బ్యూరో చీఫ్ మే 17నంది పత్రిక** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పరిపాలనా సామర్థ్యాల అభివృద్ధి మరియు ప్రజా సేవల నాణ్యత మెరుగుదలకు ప్రత్యేక ప్రాధాన్యతనిస్తూ సివిల్ సర్వీసెస్ అధికారుల కోసం వివిధ శిక్షణా కార్యక్రమాలను నిర్వహిస్తోంది. ఈ నేపథ్యంలో హైదరాబాద్ అడ్మినిస్ట్రేటివ్ స్టాఫ్ కాలేజ్ ఆఫ్ ఇండియా నందు ఈ నెల 18 నుండి 22వ తేదీ వరకు ఆంధ్రప్రదేశ్ సివిల్ సర్వీస్ అధికారుల కొరకు "కర్మయోగి మార్పు నిర్వహణ" అంశంపై ఐదు రోజుల రెసిడెన్షియల్ శిక్షణా కార్యక్రమం నిర్వహించబడుతోంది. ఈ శిక్షణా కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి పాల్గొననున్నారు. ప్రభుత్వ పరిపాలనలో నూతన ఆవిష్కరణలు, సమర్థవంతమైన సేవల అందజేత, నాయకత్వ నైపుణ్యాల పెంపు, మార్పు నిర్వహణ విధానాలు, ప్రజా కేంద్రిత పాలన వంటి అంశాలపై ఈ శిక్షణలో విస్తృతంగా చర్చించనున్నారు. జిల్లా కలెక్టర్ శిక్షణలో పాల్గొనే కాలంలో జిల్లా పరిపాలనా వ్యవహారాలు నిరంతరాయంగా కొనసాగించేందుకు జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి ని ఇన్‌చార్జ్ కలెక్టర్‌గా నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. జిల్లా పరిపాలనకు సంబంధించిన అత్యవసర మరియు సాధారణ కార్యక్రమాలు యథావిధిగా కొనసాగుతాయని, ప్రజలకు అందించే సేవల్లో ఎటువంటి అంతరాయం కలగకుండా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయనున్నట్లు కలెక్టర్ పేర్కొన్నారు. ఈ శిక్షణ ద్వారా అధికారుల్లో పరిపాలనా నైపుణ్యాలు మరింత మెరుగుపడి, ప్రజలకు సమర్థవంతమైన సేవలు అందించడంలో ఉపయోగకరంగా నిలుస్తుంది.

# పెంచిన పెట్రోల్ డీజల్ ధరలనువెంటనే ఉప సంహారించు కోవాలి.







## సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు వై ఎల్లయ్య ఆటో సంఘం జిల్లా నాయకుడు మద్దిలేటి స్వామి డిమాండ్.

**బేతంచెర్ల మే 17 ( నందిపత్రిక ).** కేంద్ర ప్రభుత్వం పెంచిన పెట్రోల్, డీజల్ ధరలను ఉప సంహరించు కోవాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు వై ఎల్లయ్య, ఆటో వర్కర్స్ యూనియన్ జిల్లా నాయకులు ఎ.మద్దిలేటి స్వామి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పెరిగిన పెట్రోల్, డీజల్ ధరలను నిరసిస్తూ బేతంచెర్ల పట్టణం,పాత బస్టాండ్, భారత్ బేకరీ కూడలిలో సిఐటియు అధ్యక్షులు బి.రామాంజనేయులు ఆధ్వర్యంలో రాస్తారోకో ఆదివారం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ,కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం,రాష్ట్రం లోని కూటమి ప్రభుత్వం, ఇప్పటికే పెరిగిన నిత్యవసర సరుకుల ధరలు ఆకాశాన్ని అంటుతుంటే,మూలిగే నక్కపై తాటికాయ పడ్డట్టు,మళ్ళీ పెట్రోల్ డీజల్ ధరలు ఉన్నఫలంగా మూడు రూపాయలు పెంచి,ప్రజలపై, వేలకోట్ల రూపాయలు భారం మోపడం,పాలక ప్రభుత్వాల విధానాలు సరైనవి కావని అన్నారు. డీజిల్ పెట్రోల్ ధరలు పెంచడానికి ఇరాన్,ఇజ్రాయిల్ యుద్ధాన్ని సాగు చూపి,5 రాష్ట్రాలలో ఎన్నికలు ముగిసిన వెంటనే,రాత్రికి రాత్రే,పెట్రోల్ డీజిల్ ధరలు పెంచడం సమంజసం కాదన్నారు. భారతదేశం గత నెల రోజుల క్రితమే,రష్యా దేశంతో ఒప్పందం చేసుకొని,క్రూడాయిల్ పెట్రోల్ దిగుమతి చేసుకొని ఉండడాన్ని ప్రజలు మేధావులు గమనిస్తున్నారని తెలిపారు. పెట్టుబడిదారీ కార్పొరేట్ సంస్థలకు ఊడిగం చేయడానికి, అనగా నయారా,రిలయన్స్ అదాని,అంబానీ లాంటి,కార్పొరేట్ సంస్థలకు లాభాలు కట్ట పెట్టడానికే,పెట్రోల్, డిజల్ ధరలను పాలక బిజెపి ప్రభుత్వం పెంచిందని అన్నారు. పెరిగిన డీజిల్ పెట్రోల్ ధరలను సాకు చూపి, త్వరలో రవాణా చార్జీలు కూడా పెరిగే అవకాశం ఉందని అన్నారు. కనుక తక్షణమే పెంచిన డీజిల్,పెట్రోల్ ధరలను పూర్తిగా రద్దు చేసి, ప్రజలపై భారాలు పడకుండా పెంచినపెట్రోల్, డీజల్ ధరలను ఉప సంహరించు కోవాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు ఆటోమద్దిలేటి,రాజబాబు,వెంకటరమణ,రాజు,వెంకటేశ్వర్లు, సుబ్బరాయుడు,రాముడు, తిరుమలేష్,మద్దయ్య,దస్తగిరి,చిన్న కాశీం,కుల్లాయి తదితరులు పాల్గొన్నారు.

# మీ కోసం కాల్ సెంటర్ 1100 సేవలను వినియోగించుకోండి

**ఈ నెల 18 వ తేదీన జిల్లా కలెక్టరేట్ లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహణ**

**జిల్లా,డివిజన్,మండల కేంద్రాలలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహణ**

**ప్రతి సోమవారం ఉదయం 9.30 నుంచి ఉ.10 గంటల వరకు డయల్ యువర్ కలెక్టర్**

**ఫోన్ చేయవలసిన ల్యాండ్ లైన్ నెం.08562-244437లి**

**జిల్లా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలిలి**

**డిఆర్ఓమల్లికార్జునుడు**

**వై ఎస్ ఆర్ కడపబ్యూరో చీఫ్ ,మే17నంది పత్రిక** ఈ నెల 18 వ తేదీన జిల్లా కలెక్టరేట్ లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కు ప్రజలు వినియోగించుకోవాలని డి ఆర్ ఓ మల్లికార్జునుడు ఆదివారం ఒక ప్రకటన లో తెలిపారు. అర్జీదారులు దాఖలు చేసిన తమ అర్జీలు ఇప్పటికీ పరిష్కారం కాకపోయినా,లేదా తమ ఫిర్యాదులకుసంబంధించిన సమాచారం తెలుసుకోవడానికి 1100 నంబర్‌కు కాల్ చేయవచ్చునన్నారు. అర్జీదారులు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవడానికి వీవవనిశీయిఎ.ఖజూ.న్రశీజ.ఱఅ (మీకోసం డాట్ ఏపీ డాట్ జివో వి డాట్ ఇన్) వెబ్సైట్ నందు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవచ్చన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ సమస్యలకు పరిష్కారం పొందాలని విజ్ఞప్తి చేశారు. ఈ నెల 18 వతేదీన సోమవారం కలెక్టరేట్ లోని సభా భవన్ నందు ప్రజాసమస్యలపరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం, పిజిఆర్ఎస్) కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని,ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని కలెక్టరేట్ లో ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందని,ఈ కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లాఅధికారులు పాల్గొంటారని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం లో తమ వివరాలతో పాటు వారి సమస్యలకుసంబంధించి అర్జీలను అంద జేయాలన్నారు. అర్జీదారులు గతంలో ఇచ్చిన అర్జీలకు సంబంధించిన స్లిప్పునుతీసుకురావాలని సూచించారు. సమస్య పరిష్కారమైనప్పుడు ఫోన్ కి మెసేజ్ వస్తుందని,అర్జీదారులు వారి ఫోన్ ను చెక్ చేసుకోవాలన్నారు. నోటీసులు,ఎండార్స్మెంట్ ను వాట్సఅప్ లో పంపిస్తున్నామని, ఎండార్స్మెంట్ బై రిజిస్టర్ పోస్ట్ మీరు ఇస్తున్న అడ్రస్ కు పంపిస్తున్నామన్నారు. అర్జీ ఇచ్చేటప్పుడు దానిని కరెక్ట్ గా పూరించాలన్నారు. రిపీటెడ్ అర్జీదారులు పాత రసీదును తీసుకురావాలన్నారు. జిల్లా ప్రజలుపిజిఆర్ఎస్ కార్యక్రమాన్ని సద్విని యోగం చేసుకోవాలని కోరారు. లిప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ (పీజీర్స్ )" అర్జీల స్వీకరణ కార్య క్రమాన్ని జిల్లా కేంద్రంతో పాటు మండల, మున్సిపల్ స్థాయిలో కూడా నిర్వహిస్తామన్నారు. అర్జీదారులు ఈ విషయాన్ని గమనించి తమ ఫిర్యాదులను సమీపంలోని మండల కార్యాలయాలు లేదా మున్సిపల్ కార్యాలయాలలో కూడా సమర్పించుకోవచ్చునన్నారు

**డయల్ యువర్ కలెక్టర్ కార్యక్రమం:**

డయల్ యువర్ కలెక్టర్ కార్యక్రమాన్ని సోమవారం ఉదయం 9.30 నుండి ఉ.10 గంటల వరకు జరుగుతుందన్నారు. ప్రజలు 08562-244437 ల్యాండ్ లైన్ నెంబరుకు ఫోన్ చేసి తమ సమస్యలను విన్నవించుకోవచ్చునన్నారు ప్రజలు ఈ విషయాన్ని గుర్తించి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని డీఆర్వో ఆ ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

# చెరువు నిండితే... గ్రామ జీవితం పండుతుంది



**ఉపాధి హామీ పనులతో దేవరబండ చెరువుకు పునర్జీవం**

**నంద్యాల జిల్లా రైతుల ఆశలకు కొత్త నీరాజనం**

**నంద్యాల ప్రతినిధి. మే 17 . (నంది పత్రిక ):** నంద్యాల జిల్లా డోన్ మండలానికి చెందిన దేవరబండ గ్రామండ మండల కేంద్రానికి దాదాపు 15 కిలోమీటర్ల దూరంలో ఉన్న పెద్ద గ్రామపంచాయతీ. ఈ గ్రామానికి రేకులకుంట అనే మజర గ్రామం కూడా కలిసివుంటుంది. వేరుశనగ ప్రధాన పంటగా సాగు చేసే ఈ ప్రాంత రైతుల జీవనాధారం ఒకే ఒక చెరువు – "దేవరబండ చెరువు". సుమారు 30 ఎకరాల విస్తీర్ణంలో విస్తరించి ఉన్న ఈ చెరువు కేవలం దేవరబండకే కాదుడ కొచ్చేరువు, రేకులకుంట, దేవరకొండ, చింతలపేట గ్రామాల వ్యవసాయానికి కూడా ప్రధాన ఆధారం. ఈ చెరువు నీటిపైనే ఆధారపడి నాలుగు గ్రామాలకు చెందిన దాదాపు 100 మంది రైతులు 250 నుండి 300 ఎకరాల భూమిని సాగు చేస్తున్నారు. చెరువు పరిసరాల్లో ఉన్న 40 నుంచి 50 బోర్లలో నీటి లభ్యత కూడా ఈ చెరువుపైనే ఆధారపడి ఉంటుంది. కొంతమంది రైతులు చెరువులో మోటార్లు, పైపులు ఏర్పాటు చేసుకుని సాగునీటిని వినియోగిస్తూ తమ పంటలను కాపాడుకుంటున్నారు. అయితే గత ఐదేళ్లుగా పరిస్థితి మారింది. బోరుగడ్డ అటవీ ప్రాంతం నుంచి వచ్చే ఎర్రవంక, వీధులవంక కాలువల్లో పూడిక పేరుకుపోవడంతో చెరువుకు నీటి ప్రవాహం సరిగా చేరలేదు. నాలుగు కిలోమీటర్ల మేర ప్రయాణించి రావాల్సిన వర్షపు నీరు మధ్యలోనే ఆగిపోవడంతో చెరువు పూర్తిగా నిండలేదు. ఫలితంగా రైతులు సాగునీటి కొరతను ఎదుర్కొన్నారు. బోర్లలో నీటిమట్టం పడిపోయింది. పంటలు తగ్గిపోయాయి. ఉపాధి అవకాశాలు కూడా క్షీణించాయి. ఈ పరిస్థితిని గమనించిన అధికారులు గ్రామస్థులతో కలిసి సమస్య పరిష్కారానికి ముందుకొచ్చారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా రూ.5,83,634 నిధులతో పూడికతీత పనులు మంజూరు చేశారు. గత వారం రోజులుగా ప్రతిరోజూ 180 నుంచి 200 మంది ఉపాధి హామీ శ్రామికులు ఎర్రవంక, వీధులవంక కాలువల్లో పూడికతీత పనులు చేస్తున్నారు. కాలువల్లో పేరుకుపోయిన మట్టిని తొలగిస్తూ చెరువుకు మళ్లీ జీవం పోస్తున్నారు. గ్రామస్తులు చెబుతున్న మాటల్లో ఇప్పుడు ఆశ కనిపిస్తోంది. ఈ పనులు పూర్తయితే దేవరబండ చెరువు మళ్లీ నిండుతుంది. చెరువు నిండితే మా బోర్లలో నీరు పెరుగుతుంది. పంటలు బాగా పండుతాయి. వ్యవసాయ భూమి పెరుగుతుంది. గ్రామంలో ఉపాధి అవకాశాలు కూడా పెరుగుతాయి" అని రైతులు ఆనందంగా చెబుతున్నారు. జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూడ "గ్రామీణ ప్రాంతాల్లో చెరువులు, కాలువలు పునరుద్ధరణ చేయడం అంటే కేవలం పూడికతీత మాత్రమే కాదుడ రైతుల భవిష్యత్తుకు భరోసా కల్పించడం. దేవరబండ చెరువు పనులు పూర్తయితే నాలుగు గ్రామాల రైతులకు సాగునీటి సమస్య చాలా వరకు తగ్గుతుంది. భూగర్భ జలాలు పెరుగుతాయి. ఉపాధి హామీ పనుల ద్వారా గ్రామీణ కుటుంబాలకు ఉపాధి కల్పించడమే కాకుండా శాశ్వత ప్రయోజనం కలిగించే ఆస్తులను సృష్టించడం ప్రభుత్వ లక్ష్యం" అని కలెక్టర్ తెలిపారు. ఒకప్పుడు ఎండిన కాలువలుడ ఇప్పుడు కూలీల అడుగులతో కదులుతున్నాయి. ఒకప్పుడు నీటి కోసం ఎదురు చూసిన రైతు కళ్లలోడ ఇప్పుడు ఆశల వెలుగు కనిపిస్తోంది. దేవరబండ చెరువు పూడికతీత పనులు కేవలం అభివృద్ధి కార్యక్రమం మాత్రమే కాదుడ"చెరువు బతికితే గ్రామం బతుకుతుంది" అనే నమ్మకానికి నిలువెత్తు నిదర్శనం.



## మే 18న జిల్లా, డివిజన్, మండల కేంద్రాలలో పి జి ఆర్ ఎస్ కార్యక్రమం నిర్వహణ

**ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి**

**జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి**



**బీమవరం బ్యూరో చీఫ్ మే 17నంది పత్రిక** ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ (పీజీఆర్ఎస్ ) కార్యక్రమాన్ని ఈ సోమవారం కలెక్టరేట్‌లోని పి.జి.ఆర్.ఎస్ నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి తెలిపారు. జిల్లా కలెక్టరేట్ తో పాటు డివిజన్, మండల కేంద్రాలలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్) కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. అర్జీదారులు తమ అర్జీలను అధికారిక వెబ్‌సైట్ వీవవనిశీయిఎ.ఖజూ.న్రశీజ.ఱఅ ద్వారా నమోదు చేసుకోవచ్చును. అర్జీ స్థితి లేదా ఇతర వివరాలకు సంబంధించి సమాచారం కోసం నేరుగా 1100 కాల్ సెంటర్ ను సంప్రదించవచ్చును. జిల్లా మరియు మండల స్థాయి అధికారుల హాజరు,

వికలాంగులకు ప్రత్యేక సదుపాయాలు, తాగునీటి సౌకర్యం, అల్పాహారం, భోజనం, అర్జీల పర్యవేక్షణ తదితర ఏర్పాట్లు చేయడమైనది. అర్జీదారులు ఈ అవకాశాన్ని వినియోగించుకొని తమ సమస్యలకు పరిష్కారం పొందాలని కలెక్టర్ ఆ ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

# కర్నూలు జిల్లా ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల అత్యవసర సమావేశం



## ముఖ్య అతిథులుగా జిల్లా ఇన్చార్జులు పులికుంట్ల గోపీ మాదిగ , దుమ్ము చిన్న మాదిగ ..

**కర్నూలు నంది పత్రిక బ్యూరో....** ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు , సామాజిక పరివర్తకుడు , పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు దేశవ్యాప్తంగా నేడు అన్ని జిల్లా కేంద్రాలలో జరిగిన ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల అత్యవసర సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది ఈ కార్యక్రమానికి ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు రెడ్డిపోగు భాస్కర్ మాదిగ అధ్యక్షత జరిగింది . ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా హాజరైన కర్నూలు జిల్లా ఇన్చార్జులు పులికుంట్ల గోపీ మాదిగ , దుమ్ము చిన్న వెంకటేశ్వర్లు మాదిగ మాట్లాడుతూ భారతదేశ దళితుల అభ్యున్నతి కోసం నిరంతరం ఆలోచించే ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మాదిగ బిడ్డల శాశ్వత భవిష్యత్తు కోసం విద్యా అభివృద్ధి , ఉద్యోగ అభివృద్ధి , సామాజిక , రాజకీయ అభివృద్ధి కోసం జాతీయ స్థాయిలో పల్లెలలకు పోదాం ( గో టు విలేజ్ ) లో భాగంగా ఎమ్మార్పీఎస్, ఎం ఎస్ పి శ్రేణులు మొత్తం గ్రామ స్థాయిలో వెళ్ళి ఉన్నత విద్య లక్ష్యం గా జాతిని మేల్కొలపాలని సామాజిక పరివర్తకులు మందకృష్ణ మాదిగ పిలుపు మేరకు కర్నూలు జిల్లా లో నియోజకవర్గాల పరిధిలో పని చేస్తున్న ఇన్చార్జులు , జిల్లా సీనియర్ నాయకత్వం మండలాల అధ్యక్షులు , బాధ్యులు గ్రామ గ్రామాన మాదిగ వాడలకు వెళ్లి 40 రోజులపాటు నిరంతరాయంగా పని చేస్తూ విధ్యార్థులను , యువతను చైతన్య పరచి ఉన్నత విద్య లక్ష్యం కోసం , ఉద్యోగ , ఉపాది లక్ష్యం కోసం మేల్కొలుపు కార్యక్రమాలు నిర్వహించాలని అలాగే కర్నూలు జిల్లాలో అన్ని గ్రామాలలో ఎమ్మార్పీఎస్ మరియు ఎంఎస్పి గ్రామ కమిటీల ఏర్పాటు , గ్రామ స్థాయిలో పునర్నిర్మాణం చేపట్టి నూరు శాతం గ్రామాలలో ఎమ్మార్పీఎస్ జెండా ఆవిష్కరణ కార్యక్రమం చేపట్టాలని పిలుపునిచ్చారు . ఈ కార్యక్రమంలో ఎం ఎస్ పి రాష్ట్ర నాయకులు రాచపూడి ఆనంద్ మాదిగ , మాదిగ కళామండలి రాష్ట్ర అధ్యక్షులు రెడ్డిపోగు విజయ్ మాదిగ, ఎం ఎస్ పి జిల్లా అధికార ప్రతినిధి బండారి హనుమంతు మాదిగ , కర్నూలు పట్టణ ఇన్చార్జి పాముల కుమార్ మాదిగ , మాదిగ యువజన విభాగం రాష్ట్ర నాయకులు ఆశపోగు మధు మాదిగ , ఎం ఎస్ పి జిల్లా ప్రధాన కార్యదర్శి అనేపోగు రవి మాదిగ , ఆదోని నియోజకవర్గ ఇన్చార్జ్ బండారి గిద్దయ్య మాదిగ ,దేవనకొండ మండలం ఇన్చార్జ్ ఈరన్న మాదిగ , కప్పట్రాళ్ల లక్ష్మణ మాదిగ , ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు లక్ష్మణ్ మాదిగ, నగర కార్యదర్శి స్టాలిన్ మాదిగ , కర్నూలు పట్టణ నాయకులు రవి మాదిగ , ఆదోని పట్టణ కో కన్వీనర్లు కన్వీనర్ దత్తు మాదిగ , నందవరం మండలం అధ్యక్షుడు పూలచింత పెద్దయ్య మాదిగ , ఎమ్మిగనూరు మండల అధ్యక్షులు ఎం సీ గిడ్డయ్య మాదిగ , గూడూరు మండల బాధ్యులు మణిరాజు మాదిగ , కర్నూలు నగర అధికార ప్రతినిధి చంద్ర మాదిగ , దేవనకొండ మండలం ఈరన్న మాదిగ , కల్లూరు మండలం ఇన్చార్జ్ రమేష్ మాదిగ , నగర అధికార ప్రతినిధి ఎస్ చంద్ర మాదిగ , బి రవి కుమార్ మాదిగ , ఆదోని జగన్నాథ్ మాదిగ తదితరులు పాల్గొన్నారు .



# ఈనెల 18వ తేదీ సోమవారం యధావిధిగా పీజీఆర్ఎస్ మరియు రెవిన్యూ క్లినిక్ ల నిర్వహణ

### 1100 టోల్ ఫ్రీ నెంబర్ కి ఫోన్ చేసి ఫిర్యాదు నమోదు, స్థితి తెలుసుకోవచ్చు



**ఏలూరు, బ్యూరో చీఫ్ మే, 17 నంది పత్రిక :** ఏలూరు కలెక్టరేట్ గోదావరి సమావేశం మందిరంలో ఈనెల 18వ తేదీ సోమవారం ఉదయం 10 గంటల నుంచి జిల్లా స్థాయిలో యధావిధిగా పిజిఆర్ఎస్, రెవిన్యూ క్లినిక్ కార్యక్రమాలు నిర్వహించబడతాయని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి తెలిపారు. ఫిర్యాదు నమోదు, ఫిర్యాదుల స్థితి తదితర సమాచారం తెలుసుకోవాలంటే 1100 టోల్ఫ్రీ నంబర్కు కాల్ చేసి తెలుసుకోవచ్చున్నారు. ఇప్పటివరకు జిల్లా స్థాయిలో అమలవుతున్న ఫిర్యాదుల స్వీకరణ వ్యవస్థను ప్రభుత్వం ఇప్పుడు వికేంద్రీకరించిందని, ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ (పీజీర్స్ ) సేవలను ఈ నెల 18 వ తేదీ సోమవారం మండల, డివిజనల్ మరియు మున్సిపల్ స్థాయిల్లో కూడా నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి తెలిపారు. ప్రజలు తమ ఫిర్యాదులను సమీప మండల కార్యాలయాల్లో, డివిజనల్ కార్యాలయాల్లో, లేదా మున్సిపల్ కార్యాలయాల్లో నేరుగా సమర్పించుకోవచ్చన్నారు.అలాగే, ఇంటి నుంచే ఆన్లైన్ ద్వారా ఫిర్యాదు చేసేందుకు, ప్రభుత్వం అందించిన అధికారిక వెబ్సైట్: ఈ వ్యవస్థ వల్ల ప్రజల సమస్యలు తక్షణమే సంబంధిత అధికారులకు చేరి, సమయానుకూలంగా పరిష్కారమవుతాయని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని ప్రజలు గుర్తించి పూర్తి స్థాయిలో ఉపయోగించుకోవాలని కలెక్టర్ వెట్రిసెల్వి కోరారు

# సమ్మర్ క్యాంప్ లో పేపర్ తో బొమ్మల తయారీ



**పోరుమామిళ్ల, మే 17 (నంది పత్రిక):** గ్రంథాలయంలో గ్రంథాలయ అధికారి అఫ్రిది, జన విజ్ఞాన వేదిక నాయకులు ఖాసిం వల్లి ల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సమ్మర్ క్యాంప్ లో ఆదివారం విద్యార్థులు పేపర్ క్రాఫ్ట్ తయారు చేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని తమకు నచ్చిన బొమ్మల్ని తయారు చేశారు. మోక్షిత, ఐమన్ హిమనీ,మాహిన్, నసీమున్, మునవ్వర్, ముహిసిన్ తదితరులు తయారు చేసిన బొమ్మలు గ్రంథాలయ పాఠ కులను విశేషంగా ఆకర్షించాయి. ఈ సందర్భంగా గ్రంథాలయ అధికారి అఫ్రిది మాట్లాడుతూ...విద్యార్థులలో దాగి ఉన్న సృజనాత్మక శక్తిని వెలికి తీసేందుకు ఈ పేపర్ క్రాఫ్ట్ తయారీ కార్యక్రమం నిర్వహించామన్నారు. విద్యార్థులు ఈ పేపర్ క్రాఫ్ట్ తయారీలో చురుకుగా పాల్గొనడం చాలా సంతోషంగా ఉందన్నారు. విజేతలకు బహుమతులు అందజేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు అబ్దుల్ హుస్సేన్,గ్రంథాలయ పాఠకులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.



# ప్రపంచమంతా శాంతిమంత్రమై వర్ధిల్లాలి..





## విజయవాడ డయాసిస్ (ఆర్సీఎం) బిషప్ తెలగతోటి జోసెఫ్ రాజారావు క్రీస్తు చూపినబాటలో నడవాలని పిలుపు.

**కర్నూలు నంది పత్రిక బ్యూరో...** ప్రపంచమంతా శాంతిమంత్రమై వర్ధిల్లాలని, సమాజంలో ప్రేమ, సౌభ్రాతృత్వం విలసిల్లాలని విజయవాడ డయాసిస్ బిషప్ తెలగతోటి రాజారావు అభిలషించారు. ఆదివారం నంద్యాల చెక్ పోస్ట్ లోని ఊర్ధ్వమాత కృథిడ్రల్ (బిషప్ చర్చి) లో కర్నూలు డయాసిస్ బిషప్ గోరంట్ల జ్వాన్నేస్ తో కలిసి క్రీస్తు మోక్షారోహణ మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. బిషప్ గోరంట్ల జ్వాన్నేస్ మరియు డయాసిస్ సభ్యుల ఆహ్వానం మేరకు క్రీస్తు మోక్షారోహణ పండుగ సంప్రదాయ ప్రార్థనలకు ఆయన ప్రధానార్చకులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన దైవసందేశమందిస్తూ.. యేసు క్రీస్తు సాధారణ మానవునిగా జన్మించి శ్రమలననుభవించి, శిలువమీద కొట్టబడి, మరణించి, మూడవనాడు సమాధినుండి లేచి మృత్యుంజయుడిగా నిలిచారన్నారు. నలువది రోజులు ఆయన వివిధ సందర్భాలలో స్థానిక ప్రజలకు కనిపించి నిత్యసత్యాలు బోధించారన్నారు. అనంతరం శరీరంతోనే మోక్షారోహణమై పరలోకంలో సింహాసనాసీనుడయ్యారన్నారు. మానవుడు ఏ రోజుకైనా పరలోకం చేరుకోవలసిందేనని, ఈ లోకంలో మనం నిర్వర్తించవలసిన ధర్మ కార్యాలు నెరవేర్చి దేవున్ని చేరుకోవాలన్నారు. క్రీస్తు ఈ లోకంలో నేర్పిన ప్రేమ, సేవ, త్యాగాలను పాటిస్తూ ఉత్తమ జీవితాన్ని జీవించాలన్నారు. ప్రార్థనలనంతరం ఆయనకు చర్చి సభ్యులు సన్మానం నిర్వహించారు. శనివారం బిషప్ జోసెఫ్ రాజారావు, బిషప్ గోరంట్ల జ్వాన్నేస్ కర్నూలులో వందేళ్లు పూర్తి చేసుకుని, వారసత్వ సంపదగా నిలిచిన చిల్డ్రన్స్ పార్క్ వద్దగల పునీత పెద్ద తెరేసమ్మ దేవాలయాన్ని సందర్శించారు. అనంతరం అక్కడ ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.

# రేపు వార్డుల ప్రతిపాదిత ముసాయిదా ప్రచురణ

### ఈ నెల 24 వరకు సలహాలు, సూచనల స్వీకరణ

### నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు



**కర్నూలు నంది పత్రిక బ్యూరో....** రాష్ట్ర ప్రభుత్వం మార్చి 24న జారీ చేసిన జీవో నెంబర్ 65 ఉత్తర్వుల మేరకు కర్నూలు నగరపాలక సంస్థ పరిధిలో ప్రస్తుతం ఉన్న 52 ఎన్నికల వార్డులను 68 వార్డులుగా పునర్విభజనకు సంబంధించి ప్రతిపాదిత ముసాయిదాను సోమవారం ప్రచురించనున్నట్లు నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. సోమవారం వార్డుల సరిహద్దులతో కూడిన ప్రతిపాదిత ముసాయిదాను అధికారికంగా ప్రచురించి, మున్సిపల్, కలెక్టరేట్, ఆర్డీవో, తహశీల్దార్లు, సబ్-రిజిస్ట్రార్ కార్యాలయాల నోటీసు బోర్డులపై ప్రదర్శించనున్నట్లు తెలిపారు. 2011 జనాభా లెక్కల ఆధారంగా, అన్ని సమగ్ర అంశాలను పరిగణనలోకి తీసుకొని ఈ ముసాయిదాను రూపొందించినట్లు కమిషనర్ పేర్కొన్నారు. ముసాయిదాపై ప్రజలు, ప్రజాప్రతినిధులు, రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాల ప్రతినిధులు తమ అభిప్రాయాలు, సలహాలు, సూచనలు ఏవైనా ఉంటే ఈ నెల 24వ తేదీ సాయంత్రం 5 గంటల లోపు నగరపాలక కార్యాలయంలోని పట్టణ ప్రణాళిక విభాగానికి వ్రాతపూర్వకంగా సమర్పించాలని కమిషనర్ కోరారు.

# నూతన కార్యాలయ పనులు ముమ్మరం చేయాలి





### రూ.3.65 కోట్ల బిల్లులు మంజూరుతో నిర్మాణ పనులకు ఊతం

### నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు

**కర్నూలు నంది పత్రిక బ్యూరో....** కర్నూలు నగర పాలక సంస్థ నూతన కార్యాలయ నిర్మాణ పనులను వేగవంతం చేసి, నిర్ణీత గడువులోపు పూర్తి చేయాలని నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు సంబంధిత అధికారులను ఆదేశించారు. ఆదివారం ఆయన ఎన్ఆర్ పేటలోని పాత కార్యాలయ భవనాన్ని పరిశీలించి, అక్కడ ఇంకా మిగిలి ఉన్న పాత దస్త్రాలు, ఫర్నిచర్, ఇతర సామాగ్రిని వెంటనే తరలించాలని స్పష్టం చేశారు.

రెండు రోజుల్లో పాత కార్యాలయం పూర్తిగా ఖాళీ కావాలని, ఎలాంటి సామాగ్రి అక్కడ మిగలకూడదని సూచించారు. నూతన కార్యాలయ నిర్మాణానికి ఆటంకం కలగకుండా త్వరలోనే పాత కార్యాలయ భవనాన్ని కూల్చివేయనున్నట్లు తెలిపారు.గుత్తేదారుడికి బిల్లుల చెల్లింపుల ఆలస్యం కారణంగా నిర్మాణ పనులు నిలిచాయని, ఇటీవలే రూ.3.65 కోట్ల బిల్లులు మంజూరు చేసినందున ఇకపై పనులు మరింత ముమ్మరంగా చేపట్టాలని ఆదేశించారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు ఆధునిక సౌకర్యాలతో కూడిన నూతన కార్యాలయం వీలైనంత త్వరగా అందుబాటులోకి రావాలని కమిషనర్ ఆకాంక్షించారు. కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ సతీష్ కుమార్ రెడ్డి, ఎస్ఈ రమణమూర్తి, ప్రజారోగ్య అధికారి డాక్టర్ ఎం. రఘు, ఎంఈలు మనోహర్ రెడ్డి, గిరిరాజ్ తదితర అధికారులు పాల్గొన్నారు.

# పేకాట రాయుళ్లు అరెస్టు ,

### రూ.4050,6 బైకులు స్వాధీనం..



**మహానంది మే 17 (నంది పత్రిక):-** మహానంది మండలం గాజులపల్లె గ్రామంలో పేకాట ఆడుతున్న ఇద్దరు వ్యక్తులను అరెస్టు చేసి రూ.4050 స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ రామ్మోహన్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆదివారం మధ్యాహ్నం గ్రామంలోని గంగమ్మ గుడి వద్ద కొంతమంది వ్యక్తులు గుంపుగా కూడి అందర్ బహార్ పేకాట ఆడుతూ పారిపోతూ ఉండగా దాడులు నిర్వహించామన్నారు. 6 మంది వ్యక్తులు పారిపోగా,ఇద్దరు వ్యక్తులను అరెస్టు చేసి,నాలుగు బైక్ లను స్వాధీనం చేసుకున్నామన్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు.

# ఆ ఆరు రోజులు తెలుగు రాష్ట్రాల్లో నిప్పుల వర్షమే!

ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో ఎండలు దంచికొట్టనున్నాయి. రానున్న వారం రోజుల పాటు ప్రజలు అత్యంత అప్రమత్తంగా ఉండాలని వాతావరణ శాఖ తీవ్ర హెచ్చరికలు జారీ చేసింది. ముఖ్యంగా మే 19 నుంచి 24వ తేదీ వరకు ఆరు రోజుల పాటు భానుడి ప్రతాపం చుక్కలు చూపించనుందని, బలమైన వడగాలులు వీచే అవకాశం ఉందని తెలిపింది. ఈ రోజుల్లో పలు ప్రాంతాల్లో ఉష్ణోగ్రతలు 45 డిగ్రీల మార్కును దాటి రికార్డు స్థాయిలో నమోదయ్యే ప్రమాదం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు.వాతావరణ శాఖ నివేదికల ప్రకారం, ఈ ఆరు రోజుల్లో వడగాల్పుల ప్రభావం అత్యంత తీవ్రంగా ఉండనుంది. దీనివల్ల వడదెబ్బ తగిలి ప్రాణాలకు ముప్పు వాటిల్లే ప్రమాదం ఉన్నందున ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు. ప్రధానంగా ఉదయం 10:30 గంటల నుంచి సాయంత్రం 4:00 గంటల మధ్య అత్యవసరమైతే తప్ప ఎవరూ బయటకు రావద్దని స్పష్టం చేశారు. బయటకు వెళ్లాల్సి వస్తే తప్పనిసరిగా తాగునీటి బాటిల్ను వెంట ఉంచుకోవాలని, వదులుగా ఉండే కాటన్ దుస్తులు ధరించాలని సూచించారు. శరీరం డీహైడ్రేషన్కు గురికాకుండా ఉండేందుకు కొబ్బరి బొండాలు, మజ్జిగ, ఓఆర్ఎస్ ద్రావణం వంటివి ఎక్కువగా తీసుకోవాలని వైద్యులు సలహా ఇస్తున్నారు. ముఖ్యంగా వృద్ధులు, చిన్నపిల్లలు, గర్భిణీ స్త్రీలు, రోగులు ఈ కాలంలో ఎండకు దూరంగా, సురక్షితమైన ప్రదేశాల్లోనే ఉండటం శ్రేయస్కరం.



## ఆళ్లగడ్డ జాతీయ రహదారిపై రోడ్డు ప్రమాదం

### లారీని ఢీ కొట్టిన ప్రైవేట్ ట్రావెల్ బస్సు

### ఒకరుమృతి ఇద్దరికీ గాయాలు

### పట్టణ సీఐ నాగరాజారావు







**ఆళ్లగడ్డ ప్రతినిధి మే 17 నంది పత్రిక** ఆళ్లగడ్డ పట్టణసమీపంలో 40వ జాతీయ రహదారిపై ఆదివారం తెల్లవారుజామున ప్రైవేట్ ట్రావెల్ బస్సు లారీని ఢీ కొనడంతో ఒకరు మృతి చెందగా ఇద్దరికీ గాయాలయ్యా వివరాల్లోకెళితే పుదుచ్చేరి నుంచి హైదరాబాద్ కు వెళ్తున్న జై భారత్ ట్రావెల్ బస్సు ఆళ్లగడ్డ సమీపంలోని హైవే గార్డెన్ , ఏవి గోడౌన్ మధ్యలో ముందు వెళ్తున్న బొగ్గు లారీని ఢీకొంది . ఈ ప్రమాదంలో బస్సులో ముందు వరుసలో కూర్చున్న సుబ్రహ్మణ్యశ్రీ ( 45 ) అక్కడికక్కడే మృతి చెందాడు. ఇతనిది చిత్తూరు జిల్లా కమ్మవారిపల్లె మండలం కురువపల్లె గ్రామం. బస్సులో ప్రయాణిస్తున్న మరో ఇద్దరు ప్రయాణికులకు గాయాలయ్యాయి వారిని 108 వాహనాల్లో నంద్యాలకు తరలించారు. అతివేగమే ఈ ప్రమాదానికి కారణంగా పోలీసులు భావిస్తున్నారు. బస్సు డ్రైవర్ ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఆళ్లగడ్డ పట్టణ సీఐ నాగరాజరావు, ఎస్సై పీరయ్య పోలీస్ సిబ్బందిఘటన స్థలికి చేరుకొని ప్రమాదానికి గురైన బస్సులోని ప్రయాణికులను ఇతర బస్సుల్లో వారి గమ్యస్థానాలకు చేర్చారు. కాగా బస్సులో మొత్తం 30 మంది ప్రయాణికులు ప్రయాణిస్తున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు పట్టణ సీఐ నాగరాజరావు తెలిపారు.

## నేడు ప్రజా సమస్యల పరిష్కార వేదిక

### వేసవి దృష్ట్యా సమయ మార్పు - ఉదయం 9:30 నుంచి మధ్యాహ్నం 1:00 వరకు




**నంద్యాల బ్యూరో, మే 17(నంది పత్రిక):-** జిల్లా వ్యాప్తంగా ప్రజల సమస్యలను వేగవంతంగా పరిష్కరించేందుకు నేడు (సోమవారం)న ప్రజా సమస్యల పరిష్కార వేదిక నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమం నంద్యాల జిల్లా కలెక్టరేట్‌తో పాటు అన్ని డివిజన్, మండల కేంద్రాలు మరియు మున్సిపల్ కార్యాలయాల్లో ఒకేసారి నిర్వహించబడుతుందన్నారు. వేసవి ఉష్ణోగ్రతలను దృష్టిలో ఉంచుకుని కార్యక్రమాన్ని ఉదయం 9:30 గంటల నుంచి మధ్యాహ్నం 1:00 గంటల వరకు నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. ప్రజలు తమ అర్జీలను ప్రత్యక్షంగా సమర్పించడమే కాకుండా వెబ్‌సైట్ ద్వారా ఆన్లైన్‌లో కూడా నమోదు చేసుకునే సౌకర్యం కల్పించబడిందన్నారు. అర్జీల పరిష్కార స్థితిని అదే వెబ్‌సైట్‌లో లేదా టోల్ ఫ్రీ నెంబర్ 1100 ద్వారా తెలుసుకోవచ్చని కలెక్టర్ తెలిపారు. అర్జీదారులు ముందుగా తమకు సంబంధించిన మండల, డివిజన్ లేదా మున్సిపల్ కార్యాలయాల్లో అధికారులకు వినతిపత్రాలు సమర్పించాలని, అక్కడ పరిష్కారం కాని సమస్యలనే జిల్లా స్థాయి వేదికకు తీసుకురావాలని సూచించారు. జిల్లా కేంద్రంలో ఉదయం 9:30 గంటలకు ప్రారంభమయ్యే ఈ కార్యక్రమానికి సంబంధిత శాఖల అధికారులందరూ తప్పనిసరిగా హాజరుకావాలని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## పెంచిన పెట్రోల్. డీజిల్ గ్యాస్ ధరలను తగ్గించాలంటూ సీపీఐ నిరసన

**బనగానపల్లె మే 17నందిపత్రిక** పెట్రోల్, డీజిల్ గ్యాస్ ధరలకు నిరసనగా ఆదివారం సీపీఐ ఆధ్వర్యంలో నిరసన తెలిపారు ఈ నిరసన లో పొట్టి శ్రీరాములు సర్కిల్ నందు ఆటో ను తాడుతో లాగుతూ ఇందన ధరలు తగ్గించాలంటూ నిరసన తెలిపారు కేంద్ర ప్రభుత్వం ఎన్నికల హామీ విస్మరించి పెట్రోల్ డీజిల్ గ్యాస్ ధరలు పెంచి ప్రజలపై భారాన్ని మోపడాన్ని నిరసిస్తూ సిపిఐ బనగానపల్లె మండల సమితి ఆధ్వర్యంలో కొండపేట నుండి పొట్టి శ్రీరాములు సర్కిల్ వరకు ఆటోను తాడుతో లాగుతూ నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సిపిఐ మండల కార్యదర్శి శివయ్య రైతు సంఘం జిల్లా అధ్యక్షులు సుబ్బారెడ్డి ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎర్రిస్వామి మాట్లాడుతూ దేశవ్యాప్తంగా పెట్రోల్, డీజిల్ ధరలను నిరంతరం పెంచుతూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ప్రజలపై తీవ్రమైన ఆర్థిక భారం మోపుతోందని ఇన్నిసార్లు పెంచుతున్న చంద్రబాబు, పవన్ కళ్యాణ్ నోరు మెదపడం లేదని విమర్శించారు దేశంలో, ప్రజల రక్తాన్ని పిండి కార్పొరేట్ సంస్థలకు లాభాలు చేకూర్చే విధంగా నరేంద్ర మోడీ ప్రభుత్వం పనిచేస్తోందని మండిపడ్డారు. పెట్రోల్, డీజిల్ ధరల పెరుగుదల వల్ల కేవలం వాహనదారులకే కాదు, సామాన్య ప్రజల జీవితమంతా తీవ్ర ప్రభావానికి గురవుతోందని రవాణా ఖర్చులు పెరగడంతో నిత్యావసర వస్తువుల ధరలు ఆకాశాన్నంటుతున్నాయని, పేద, మధ్యతరగతి ప్రజలు జీవనం సాగించడం కష్టమైందని ఆవేదన వ్యక్తం చేశారు.రైతులకు వ్యవసాయ ఖర్చులు పెరిగి పంటలు సాగు చేయడం భారంగా మారిందని ఆటో కార్మికులు, చిన్న వ్యాపారులు, కూలీలు, ఉద్యోగులు అందరూ ఈ ధరల పెంపుతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు.కేంద్ర ప్రభుత్వం అంతర్జాతీయ మార్కెట్‌లో ముడి చమురు ధరలు తగ్గినా ప్రజలకు ఎలాంటి ఉపశమనం ఇవ్వకుండా ఎక్సైజ్ సుంకాలు పెంచుతూ ప్రజలను దోచుకుంటోందని పెట్రోల్, డీజిల్‌పై భారీ పన్నులు విధించి ప్రజల శ్రమను దోపిడీ చేస్తూ కార్పొరేట్ సంస్థలకు లాభాలు చేకూర్చడమే బీజేపీ ప్రభుత్వ లక్ష్యంగా మారిందన్నారు.ప్రజల బాధలు పట్టని మోడీ ప్రభుత్వం దేశాన్ని కార్పొరేట్ పాలన వైపు నెడుతోందని ఒకవైపు నిరుద్యోగం, మరోవైపు ధరల పెరుగుదలతో ప్రజలు తీవ్ర ఆర్థిక సంక్షోభంలో ఉన్నా కేంద్ర ప్రభుత్వం మాత్రం ప్రచార రాజకీయాల్లో మునిగిపోయిందని సీపీఐ పార్టీ ప్రజల పక్షాన నిరంతరం పోరాటం చేస్తుందని, పెట్రోల్, డీజిల్ ధరలను వెంటనే తగ్గించాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం వెంటనే ఇంధన ధరలపై విధిస్తున్న అధిక పన్నులను రద్దు చేసి ప్రజలకు ఉపశమనం కల్పించాలని కోరారు. లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా మరింత ఉధృతంగా ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల సమితి సభ్యులు శివ నాగయ్య ఏఐఎస్ఎఫ్ బనగానపల్లె మండల అధ్యక్షుడు మతేష్ మహిళా సమైక్య మండల అధ్యక్ష కార్యదర్శులు ఎల్లేశ్వరమ్మ స్వరూప సిపిఐ నాయకులు సుబ్బయ్య రవి మహిళా నాయకులు నరసమ్మ మహాలక్ష్మి లక్ష్మీదేవి తదితరులు పాల్గొన్నారు




# నంద్యాల నియోజక వర్గంలో నూతనంగా ఫ్యాక్టరీని ప్రారంభించబోతున్న నంద్యాల వాసి ప్రముఖ వ్యాపారవేత్త,సామాజికవేత్త గోళ్ళ రాజేష్..

### అతి త్వరలోనే ఫ్యాక్టరీ భూమి పూజ శంకుస్థాపనకు నాంది కాబోతుంది నంద్యాల..

**నంద్యాల సిటీ బ్యూరో మే 17 ( నంది పత్రిక )** నంద్యాలలో సంవత్సరం కాలం పైగా నంద్యాల నియోజకవర్గ ప్రజలందరికీ ఎన్నో రకాల సేవా కార్యక్రమాలు ఆర్థిక సహకారాలు అందిస్తూ అందరికి ఆత్మ బంధువుల తన వంతు సేవా సహకారాలు అందిస్తు వస్తున్నారు గోళ్ళ రాజేష్.. ఇప్పటివరకు నంద్యాల నియోజకవర్గంలో నంద్యాల చరిత్రలో ఎవరు తీసుకోలేని సాహసోపేతమైనటువంటి నిర్ణయాలు,ఆర్థిక సంబంధించినటువంటి నిర్ణయాలు, తనకు లక్షలాది రూపాయలు ఆర్థికంగా ఖర్చు అవుతున్నప్పటికీ వాటిని లెక్కచేయకుండా కేవలం నంద్యాల నియోజకవర్గంలో ఎన్నో సంక్షేమ పథకాలు రూపొందిస్తూ వాటిని అమలు పరుస్తూ ప్రతి ఒక్కరూ ఔరా అనిపించే విధంగా ఇప్పటివరకు మొదలుపెట్టిన ఏ కార్యక్రమం ఆపకుండా నంద్యాల నియోజకవర్గ ప్రజల సంక్షేమమే ధ్యేయంగా నంద్యాల ప్రజలు వారి ఆర్థిక స్వావలంబమే లక్ష్యంగా ఎన్నో పథకాలను రూపొందిస్తున్నారు నంద్యాల వాసి గోళ్ళ రాజేష్. అలాంటి నేపథ్యంలో నంద్యాల నియోజవర్గం ప్రజలపై ఉన్న ప్రేమ, అభిమానాలు తాను పుట్టిన గడ్డను మరువకుండా గోళ్ళ రాజేష్ ఎక్కడున్నా నంద్యాల నియోజకవర్గ ప్రజలందరికీ తనవంతు సహాయ సహకారాలు అందిస్తూనే ముందుకెళుతున్నారు.గోళ్ళ రాజేష్ పై నంద్యాల నియోజకవర్గ ప్రజలు చూపించే ప్రేమాభిమానాలకు గోళ్ళ రాజేష్ తనపై చూపించే ఆదరాభిమానాలు కు ప్రజలందరికీ గోళ్ళ రాజేష్ కృతజ్ఞతలు అభినందనలు తెలియజేస్తున్నారు.అందులో భాగంగా నంద్యాల నియోజవర్గంలో నూతనంగా ఒక ఫ్యాక్టరీ ఏర్పాటు చేయాలని అందుకు సంబంధించి ఏర్పాట్లు కూడా కొనసాగుతున్నట్లు అతి త్వరలోనే ఫ్యాక్టరీ ప్రారంభోత్సవానికి భూమి పూజ, శంకుస్థాపన కూడా చేయబోతున్నట్లు గోళ్ళ రాజేష్ తెలియజేశారు. నంద్యాలలో ఫ్యాక్టరీ ఏర్పాటు చేయడానికి ప్రధాన ఉద్దేశం నంద్యాల నియోజకవర్గ ప్రజలకు ప్రత్యక్షంగా పరోక్షంగా ఎన్నో వందల మందికి ఉపాధి కల్పించడం నంద్యాల నియోజకవర్గ ప్రజల జీవితాలలో వెలుగు నింపేలా మహిళలు, నిరుద్యోగులు,విద్యార్థులు ప్రతి ఒక్కరు కూడా వారు వారి కాళ్ళపై వాళ్ళు నిలబడాలని వారు స్వయం శక్తితో స్వయం కృషితో వారి జీవితాలను మలుచుకుని వారి బంగారు భవిష్యత్తుకు బంగారు బాటలు ఏర్పరుచుకోవాలనే ముఖ్య



ఉద్దేశంతో ఈ ఫ్యాక్టరీ ప్రారంభోత్సవం చేయబోతున్నట్లు గోళ్ళ రాజేష్ తెలిపారు. ఈ కార్యక్రమాలన్నిటి కూడా నంద్యాల నియోజకవర్గ ప్రజలందరికీ ఆశీర్వచనాలు,ఆధార అభిమానాలు తనపై ప్రేమను ఎల్లకాలం ఉండాలని గోళ్ళ రాజేష్ తెలిపారు.

# ఫ్రెండ్లి క్రికెట్ మ్యాచ్ ఆడి పోలీసు సిబ్బందిని ఉత్సాహపరిచిన ... కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్





### నంద్యాల ఎస్పీ సునీల్ షోరాణ్ ఐపియస్

### క్రీడలతో ఒత్తిడి తగ్గి ఫిట్‌నెస్ పెరుగుతుంది ...

### ఎస్పీలు విక్రాంత్ పాటిల్, సునీల్ షోరాణ్.

**కర్నూలు నంది పత్రిక బ్యూరో....** క్రీడలు ఆడటం ద్వారా మానసిక ఉల్లాసం కలిగించడంతో పాటు విధి నిర్వహణ లో ఎదురయ్యే ఒత్తిడిని తగ్గించడంలో ఎంతో దోహదపడతాయని కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ నంద్యాల ఎస్పీ సునీల్ షోరాణ్ ఐపియస్ లు తెలిపారు. ఈ సందర్భంగా ఆదివారం కర్నూలు ఎపిఎస్పీ 2 వ బెటాలియన్ మైదానంలో ఉమ్మడి కర్నూలు జిల్లా పోలీసులకు ఇరు జట్ల మధ్య నిర్వహించిన క్రికెట్ మ్యాచ్ ను కర్నూలు ఎస్పీ , నంద్యాల ఎస్పీ లు కలిసి ప్రారంభించారు. మ్యాచ్ లో పాల్గొని క్రికెట్ ఆడుతూ పోలీసు సిబ్బందిని ఉత్సాహపరిచారు. కర్నూలు జిల్లా పోలీసుల జట్టు కు కెప్టెన్ గా కర్నూలు ఎస్పీ వ్యవహరించారు. నంద్యాల జిల్లా పోలీసుల జట్టుకు కెప్టెన్ గా నంద్యాల ఎస్పీ వ్యవహరించారు. ఇరు జట్ల మధ్య జరిగిన ఫ్రెండ్లి క్రికెట్ మ్యాచ్ లో నంద్యాల జిల్లా పోలీసు జట్టు గెలుపొందారు. ఈ సంధర్బంగా కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ మాట్లాడుతూ...పోలీసుల ఒత్తిడిని తగ్గించడంతో పాటు శారీరక దారుఢ్యాన్ని పెంపొందించి ప్రజలకు మరింత మేరుగైన సేవలందించే ఉద్దేశ్యంతో ఈ ఫ్రెండ్లి క్రికెట్ మ్యాచ్ నిర్వహించామన్నారు.శాంతిభద్రతల పరిరక్షణలో నిత్యం విధుల్లో ఉండే సిబ్బందికి క్రీడలు ఫిట్ నెస్ తో ఉండడానికి, మానసిక ఉత్సహాన్ని ఇస్తాయన్నారు. నంద్యాల ఎస్పీ సునీల్ షోరాణ్ ఐపియస్ మాట్లాడుతూ... కర్నూలు , నంద్యాల జిల్లా పోలీసుల మధ్య స్నేహ పూర్వక వాతావరణాన్ని పెంపొందించేందుకు ఈ ఫ్రెండ్లి క్రికెట్ మ్యాచ్ నిర్వహించామన్నారు . క్రీడలు శారీరక ధృడత్వానికి, ఆరోగ్యానికి దోహదం చేస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో డిస్పీలు సుధాకర్, శ్రీనివాసులు, సిఐలు , ఆర్ ఐలు, ఎస్సైలు, ఆర్ ఎస్సైలు ఉన్నారు.



# కర్నూలులో విజయవంతంగా నిర్వహించిన "తాలీమ్-ఎ-హునర్" టాలెంట్ పరీక్ష





**కర్నూలు నంది పత్రిక బ్యూరో...**ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వక్ఫ్ బోర్డు ఛైర్మన్ జనాబ్ షేక్ అబ్దుల్ అజీజ్ ఆధ్వర్యంలో, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి జనాబ్ ఎన్.ఎం.డి. ఫరూక్ సహకారంతో, ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి గౌరవ నారా చంద్రబాబు నాయుడు ప్రత్యేక దృష్టితో ప్రారంభించిన తొలి పైలట్ ప్రాజెక్ట్ "తాలీమ్-ఎ-హునర్" టాలెంట్ పరీక్ష కర్నూలు జిల్లాలో విజయవంతంగా నిర్వహించబడింది.ఈ ప్రతిష్టాత్మక కార్యక్రమం ద్వారా ఎంపికైన మైనార్టీ విద్యార్థులకు రెండు సంవత్సరాల కార్పొరేట్ ఇంటర్మీడియట్ విద్యతో పాటు హాస్టల్ సౌకర్యం, అలాగే మరియు ఇతర పోటీ పరీక్షలకు ప్రత్యేక శిక్షణ అందించనున్నారు.రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 7,392 మంది విద్యార్థులు ఈ పరీక్షకు హాజరయ్యారు. కర్నూలు జిల్లాలో మొత్తం 910 మంది విద్యార్థులు పాల్గొనగా, పరీక్షలను రెండు కేంద్రాల్లో నిర్వహించారు. వాటిలో ఒస్మానియా కళాశాల మరియు గవర్నమెంట్ జూనియర్ కాలేజ్ టౌన్ మోడల్ కేంద్రాలు ఉన్నాయి.ఒస్మానియా కళాశాల ప్రిన్సిపాల్, తాలీమ్-ఎ-హునర్ కర్నూలు జిల్లా నోడల్ ఆఫీసర్ మరియు ఇన్‌చార్జ్ డాక్టర్ సయ్యద్ సమీఉద్దీన్ ముజమ్మిల్ మాట్లాడుతూ, మొత్తం 910 మంది విద్యార్థుల్లో కేవలం 85 మంది మాత్రమే గైర్హాజరయ్యారని తెలిపారు. పరీక్షల నిర్వహణకు సంబంధించి అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి పూర్తి స్థాయిలో ఏర్పాట్లు చేసినట్లు చెప్పారు.ఏపీ రాష్ట్ర వక్ఫ్ బోర్డు సూపరింటెండెంట్ ఇన్‌స్పెక్టర్ & ఆడిటర్ ముక్తార్, అదోని వక్ఫ్ ఇన్‌స్పెక్టర్ సయ్యద్ సుహైల్ తదితర అధికారులు పరీక్షా ఏర్పాట్లను పర్యవేక్షిస్తూ ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు లేకుండా పరీక్షలను విజయవంతంగా నిర్వహించారు.

## ఇరాన్‌లో శ్రీమహావిష్ణువు ఆలయం... ఎక్కడుందో చెప్పిన అమితాబ్ బచ్చన్

బాలీవుడ్ లెజెండ్ అమితాబ్ బచ్చన్ తన సోషల్ మీడియా ఫాలోయర్స్‌కు చరిత్ర పాఠాలు చెప్పే ప్రయత్నం చేశారు. ఆదివారం తన ఇన్‌స్టాగ్రామ్‌లో ఇరాన్‌లోని బందర్ అబ్బాస్‌లో ఉన్న ఒక హిందూ విష్ణు ఆలయం వీడియోను పంచుకున్నారు. 'ఏ విష్ణు జాన్' అనే పర్షియన్ గీతాన్ని జతచేసి ఈ వీడియోను పోస్ట్ చేశారు. అయితే, సుమారు 135 ఏళ్ల క్రితం నిర్మించిన ఈ ఆలయాన్ని ఆయన పొరపాటున "పురాతన ఆలయం" అని పేర్కొనడం చర్చనీయాంశమైంది."ఇరాన్‌లోని బందర్ అబ్బాస్‌లో ఉన్న పురాతన హిందూ విష్ణు ఆలయం.. 1892లో ఖజార్ శకంలో నిర్మించబడింది. నగరంలో పనిచేస్తున్న భారతీయ హిందూ వ్యాపారుల కోసం దీనిని నిర్మించారు" అని అమితాబ్ తన క్యాప్షన్‌లో రాసుకొచ్చారు. ఆయన చెప్పినట్లుగా ఇది 1892లో నిర్మితమైనప్పటికీ, దానిని పురాతన ఆలయంగా అభివర్ణించడంపై నెటిజన్లు స్పందిస్తున్నారు. భారత్, ఇరాన్ మధ్య వేల సంవత్సరాల నాటి సాంస్కృతిక, చారిత్రక బంధం ఉంది. 1947లో దేశ విభజనకు ముందు భారత్, ఇరాన్‌కు సరిహద్దు ఉండేది.

# సైబర్ నేరగాళ్ల కొత్త,కొత్త ఎత్తుగడలకు మహిళలు మోసపోవద్దు.





**పెళ్లి పత్రికల పేరుతో సైబర్ మోసాలు**

**మహిళలు శక్తి యాప్ డౌన్లోడ్ చేసుకోండి.**

**మహిళల రక్షణ కోసం శక్తి టీం రక్షణ కల్పిస్తుంది.**

**నంద్యాల సిటీ బ్యూరో మే 17 ( నంది పత్రిక ).**రాష్ట్రంలో సైబర్ నేరగాళ్లు కొత్త,కొత్త ఎత్తుగడలతో మహిళలను మోసం చేస్తున్నారని,సైబర్ నేరగాళ్ల ఉచ్చులో పడవద్దని మహిళా పోలీస్ స్టేషన్ సీఐ జయ రాములు పేర్కొన్నారు. నంద్యాల దేవ నగర్ పార్కు దగ్గర ఏర్పాటు చేసినటువంటి అవేర్నెస్ ప్రోగ్రాం కు నంద్యాల 3 టౌన్ సిఐ , నంద్యాల త్రీ టౌన్ ఎస్ఐ, మహిళా పోలీస్ స్టేషన్ సిఐ జయరాములు హాజరై అక్కడికి విచ్చేసినటువంటి మహిళలకు మహిళ చట్టాలపై, మహిళలకు సంబంధించిన ఆంధ్రప్రదేశ్ గవర్నమెంట్ ఏర్పాటు చేసినటువంటి శక్తి టీమ్స్ మరియు శక్తి యాప్ లపై వారికి అవగాహన కల్పించారు. మీకు సంబంధించిన ఫోన్లో శక్తి యాప్లను డౌన్లోడ్ చేసుకోవాలని మీకు ఎటువంటి సమస్య వచ్చినా పోలీస్ నెంబర్ 112 మరియు సైబర్ నేరాలు జరిగినప్పుడు 1930 ఫోన్ నెంబర్లకు ఫోన్లు చేసి పోలీస్ సహాయము తీసుకోగలరు నేటి సమాజంలో నేరాలు మనకు తెలియకుండానే మన చిన్న తప్పును ఆసరా చేసుకొని సైబర్ నేర గాళ్లు కొత్త కొత్త ఎత్తుగడ్డలతో మీ సంబంధించిన అకౌంట్ లో నుంచి డబ్బులు దోచుకుంటున్నారు ఏవైనా మీకు తెలియని ఫోన్ నెంబర్ల నుంచి ఫోన్లో వచ్చిన లేకపోయినా మీకు సంబంధం లేని వీడియో కాల్ లను ఎత్తకపోవడం మంచిది ఇప్పుడు నేరగాళ్లు కొత్త పందాలు అనుసరిస్తున్నారు కొత్తగా పెండిల్ల సీజన్ కాబట్టి మీ ఫోన్ లకు పెళ్లి పత్రికలు పంపిస్తూ ఈ పెళ్లి పత్రిక ఓపెన్ చేసే విధంగా మీ బంధువులు పంపినారు అనేవిధంగా పంపించి ఏమాత్రం పత్రిక ఓపెన్ చేస్తే మీ డబ్బులు ఖాళీ అవుతాయి సఖి వన్ స్టాప్ సెంటర్ లపై అవగాహన కల్పించడం చిన్నపిల్లలకు పెళ్లిళ్లు చేయకపోవడం మంచిది అని పేర్కొన్నారు.






## బ్రహ్మంగారిమఠంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన పోతిరెడ్డి నాగార్జున రెడ్డి, ఎన్నారైలు



**బ్రహ్మంగారిమఠం, మే 17 (నంది పత్రిక):**బ్రహ్మంగారిమఠంలోని శ్రీ శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామివారిని మాజీ ప్రభుత్వ సలహాదారు పోతిరెడ్డి నాగార్జున రెడ్డి, ఆయన కుమారుడు అమెరికన్ ఫుట్‌బాల్ ఇండియన్ కెప్టెన్ పోతిరెడ్డి సందీప్ రెడ్డి దర్శించుకున్నారు. అలాగే అమెరికాలో నివసిస్తున్న ఎన్నారైలు రాధాకృష్ణారెడ్డి, లక్ష్మిరెడ్డి కూడా స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా బ్రహ్మంగారి గుడి మరియు ఈశ్వరమ్మ గుడిలో ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి ఆశీస్సులు పొందారు. అనంతరం ఆలయ ప్రతినిధులు వారిని కండువాలు, పూలమాలలతో సన్మానించారు. ఈశ్వరమ్మ మఠం పీఠాధిపతి శ్రీ శివస్వామితో కలిసి ఆలయ అభివృద్ధి, ఆధ్యాత్మిక కార్యక్రమాలపై చర్చించారు.ఆ తరువాత శ్రీవిరిజానంద స్వామిని కలిసి చాలాసేపు ఆధ్యాత్మిక విషయాలపై మాట్లాడారు. స్వామి నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమాలు, గోశాల, విద్యా వికాస కేంద్రాలు, అధిష్టానం మందిర నిర్మాణం వంటి సేవా కార్యక్రమాల గురించి తెలుసుకుని ఎన్నారైలు ప్రశంసలు వ్యక్తం చేశారు. అలాగే శ్రీవిరిజానంద స్వామిని అమెరికాకు రావాలని ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో సమరసత ఫౌండేషన్ జిల్లా కన్వీనర్ బి. నాగేశ్వర్ రెడ్డి, సుంకర సురేష్, ఆర్ఎస్ఎస్ కార్యవాహ ప్రభాకర్ రెడ్డి, నెల్లూరు అవినాష్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



# తప్పిపోయిన బాలున్ని తల్లిదండ్రులకు అప్పగింత

**పోలీసులను అభినందించిన నంద్యాల సబ్ డివిజన్ అడిషనల్ ఎస్పి ఎం. జావళి ఆల్ఫోన్స్**

**నంద్యాల క్రైం, మే17(నంది పత్రిక):-** తల్లి మందలించడంతో మనస్తాపానికి గురై ఇంటి నుండి వెళ్లిపోయిన ఒక పేద మైనర్ బాలుడు బోయపాటి

నాగరాజు(వయసు 14) ఈ నెల 9.5.2026 తన తల్లి చిన్న విషయంగా మందలించడంతో నందమూరి నగర్ లోని తన ఇంటి నుండి ఎవరికి చెప్పకుండా వెళ్లిపోయిన విషయం తెలిసిన వెంటనే కుటుంబ సభ్యులు ఆందోళనకు గురై తాలూకా పోలీస్ వారికి పోలీసులకు సమాచారం అందించగా వారు క్రైమ్ నెంబర్ 83/2026 గా నమోదు చేసి దర్యాప్తు చెప్పటారు. విషయం తెలిసీన నంద్యాల జిల్లా ఎస్పి సునీల్ షోరన్ నంద్యాల ఏఎస్పీ ఎం.జావళి ఆధ్వర్యంలో సీసీస్ టీం మరియు తాలూక పోలీస్ వారితో ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేశారు . సంబంధిత పోలీసు బృందాలు వెంటనే అప్రమత్తమై గాలింపు చర్యలు ప్రారంభించాయి.పోలీసులు పరిసర ప్రాంతాలు, బస్టాండ్లు, రైల్వే స్టేషన్లు, జనసంచారం ఉన్న ప్రాంతాలు, అనుమానాస్పద స్థలాల్లో విస్తృతంగా తనిఖీలు నిర్వహించారు. సాంకేతిక సమాచారం, స్థానిక సమాచార సేకరణ ఆధారంగా బాలుడి ఆచూకీ కసాపురం ఆంజీనేయస్వామి గుడి, గుంతకల్ వద్ద ఉన్నాడు అని 16.5.2026 తేదీన తెలుసుకొని అతడిని సురక్షితంగా పట్టుకున్నారు. అనంతరం బాలుడి కుటుంబ వివరాలను ధృవీకరించి,



అవసరమైన చట్టపరమైన ప్రక్రియలను పూర్తి చేసి తల్లిదండ్రులకు అప్పగించారు. ఇటువంటి ఘటనల్లో పిల్లలు ఆవేశానికి లోనై ఇంటి నుండి దూరమయ్యే అవకాశం ఉన్నందున, తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు సంయమనంతో వ్యవహరించాలని, పిల్లల మనోస్థితిని అర్థం చేసుకుని వారితో స్నేహపూర్వకంగా మాట్లాడాలని పోలీసులు సూచించారు. బాలల భద్రతపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ఏ చిన్న సమాచారం ఉన్నా వెంటనే పోలీసులకు తెలియజేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ సంధర్భంగానంద్యాల జిల్లా ఎస్పి సీసీస్ మరియు తాలూకా పోలీస్ వారిని అభినందించారు .

## కర్నూలు జిల్లా ఎయిడ్స్ నివారణ & నియంత్రణ, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో "వారసత్వాన్ని వెలిగిద్దాం" - ఎయిడ్స్ పై వివక్ష వద్దు - అవగాహన ముద్దు




**కర్నూలు నంది పత్రిక బ్యూరో....**కర్నూలు జిల్లా ఎయిడ్స్ నివారణ & నియంత్రణ, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో "వారసత్వాన్ని వెలిగిద్దాం" - ఎయిడ్స్ పై వివక్ష వద్దు - అవగాహన ముద్దు " అనే నినాదంతో ఆదివారం సాయంత్రం క్యాండిల్ లైట్ ర్యాలీని జిల్లావైద్య ఆరోగ్య శాఖా కార్యాలయము నుండి కర్నూలు వైద్య కళాశాల వరకు నిర్వహించి మానవహారము ద్వారా జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్. కామేశ్వరప్రసాద్ అధ్యక్షతన ప్రతిజ్ఞ చేసారు. ఈ సందర్భంగా డాక్టర్. కామేశ్వరప్రసాద్ మాట్లాడుతూ హెచ్.ఐ.వి తో మరణించిన వారి ఆత్మకు శాంతి చేకూరాలని హెచ్.ఐ.వి తో జీవిస్తున్న వారికి మనోధైర్యాన్ని ఇస్తూ భావితరాలకు కళంకం లేని సమాజాన్ని వారసత్వంగా ఇవ్వడం ర్యాలీ ముఖ్య ఉద్దేశమని, సకాలములో హెచ్. ఐ. వి పరిక్షలు, వైరల్ లోడ్ రక్తపరీక్షలు, హెచ్.ఐ. వి ఉన్న వారు క్రమం తప్పకుండ ఏ.ఆర్.టి మందులు వాడాలని, అప్పుడే హెచ్.ఐ.వి మరణాలను తగ్గించగలమని తెలియజేసారు. జిల్లా లెప్రసి ఎయిడ్స్ & టి. బి అధికారి డాక్టర్ ఎల్. భాస్కర్ మాట్లాడుతూ మిషన్ ఎయిడ్స్ సురక్ష కార్యక్రమము అమలు చేస్తున్నామని అందులో భాగంగా జాతీయ ఎయిడ్స్ నియంత్రణ సంస్థ సూత్రాన్ని అమలుచేసి క్షేత్ర స్థాయిలో విస్తృతంగా అవగాహన కార్యక్రామాలు, యువతలో సురక్షిత లైంగిక ప్రవర్తన, కండోమ్ వాడకం పై అవగాహన కల్పించడం, జిల్లా కలెక్టర్ సూచనలు మరియు సహకారముతో 95.95.99 సూత్రాన్ని అమలుచేసి ఎయిడ్స్ రహిత జిల్లా కోసం అడుగులు వేస్తున్నామని తెలియజేసారు. ఈ కార్యక్రమములో వైద్య ఆరోగ్య శాఖ వైద్యాధికారులు, జిల్లా గణాంక అధికారి హేమసుందర్, క్లస్టర్ ప్రోగ్రాం మేనేజర్ అలీ హైదర్, దేవి శంకర్ గౌడ, ఏ ఆర్ టి వైద్యులు, ఐ.సి.టి.సి. ఏ.ఆర్.టి సిబ్బంది, జిల్లా పాజిటివ్ నెట్వర్క్ అధ్యక్షురాలు సుధారాణి , స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు , ఎయిడ్స్ నివారణ కార్యక్రమ సిబ్బంది , ఏ పి సాక్స్ పార్టనర్స్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గంజాయి, ఇతర మత్తు పదార్థాల నిర్మూలనకు "డ్రగ్ డిటెక్షన్ కిట్స్" తో విస్తృత తనిఖీలు





**అనుమానిత యువకులపై , గంజాయి సేవించిన వారిని గుర్తించేందుకు .... ప్రత్యేక డ్రగ్స్ పరీక్షలు నిర్వహించిన కర్నూలు టూ టౌన్ పోలీసులు**

**కర్నూలు నంది పత్రిక బ్యూరో....** కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ ఆదేశాల మేరకు ఆదివారం సాయంత్రం కర్నూలు ఇన్‌చార్జ్ డీఎస్పీ ఉపేంద్రబాబు ఆధ్వర్యంలో, కర్నూలు టూ టౌన్ సీఐ శ్రీధర్ , ఎస్సైలు మరియు పోలీసు సిబ్బంది కలిసి కర్నూలు టూ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని మేదం కాంపౌండ్, సంకల్ బాగ్ తదితర ప్రాంతాల్లో విస్తృత తనిఖీలు నిర్వహించారు.గంజాయి మరియు ఇతర మత్తు పదార్థాల నిర్మూలనలో భాగంగా అనుమానిత యువకులను గుర్తించి జిల్లా పోలీస్ శాఖ కు అందజేసిన "డ్రగ్ డిటెక్షన్ కిట్స్" సహాయంతో గంజాయి సేవించిన వారిని గుర్తించేందుకు డ్రగ్స్ పరీక్షలు నిర్వహించారు.మాదక ద్రవ్యాల వినియోగం వల్ల కలిగే దుష్ప్రభావాలపై యువతకు అవగాహన కల్పించి, గంజాయి మరియు ఇతర మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని కర్నూలు పోలీసులు హెచ్చరించారు.అలాగే ప్రజలు గంజాయి సంబంధిత కార్యకలాపాలపై సమాచారం తెలిసిన వెంటనే స్థానిక పోలీసులకు గాని , డయల్ 112 గాని లేదా డయల్ 100 కు గాని లేదా ఈగల్ టోల్ ఫ్రీ నంబర్ 1972కు సమాచారం అందించాలని కర్నూలు పోలీసులు సూచించారు.



## అంతర్జాతీయ ఎయిడ్స్ కొవ్వొత్తుల స్మారక దినం సందర్భంగా ఎయిడ్స్ బాధితులకు ఘన నివాళి

**బద్వేల్, మే 17( నంది పత్రిక):**అంతర్జాతీయ ఎయిడ్స్ కొవ్వొత్తుల స్మారక దినాన్ని పురస్కరించుకుని బద్వేల్ మున్సిపాలిటీ పరిధిలో డీహెచ్‌వైఎస్ ఆధ్వర్యంలో ఆదివారం అవగాహన ర్యాలీ మరియు ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. బద్వేల్ పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన ఈ కార్యక్రమంలో హెచ్‌ఐవీ/ఎయిడ్స్ కారణంగా మృతి చెందిన వారి ఆత్మలకు శాంతి చేకూరాలని కోరుతూ కొవ్వొత్తులు వెలిగించి ఘనంగా నివాళులర్పించారు.

ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ హెచ్‌ఐవీ/ఎయిడ్స్ పై సమాజంలో ఇంకా విస్తృత స్థాయిలో అవగాహన అవసరమని తెలిపారు. ఎయిడ్స్ బాధితులను వివక్షకు గురి చేయకుండా మానవత్వంతో ఆదరించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. వ్యాధి నియంత్రణకు జాగ్రత్తలు పాటించడం, నిరంతర పరీక్షలు చేయించుకోవడం మరియు సమయానికి చికిత్స పొందడం ఎంతో ముఖ్యమని వివరించారు. అలాగే ఎయిడ్స్ నివారణపై ప్రజల్లో చైతన్యం కల్పించేందుకు ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సుబ్బారెడ్డి, డాక్టర్ శ్రీకాంత్, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ సీ. మురళీకృష్ణ, అట్లూరు డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ బి. యంగయ్య, తొట్టిగారిపల్లి హెల్త్ సూపర్వైజర్ శివరామిరెడ్డి, గోపవరం హెల్త్ అసిస్టెంట్ జనార్ధన్, ఐసీటీసీ కౌన్సిలర్ శ్రీనివాసులు, క్లస్టర్ లింక్ వర్కర్ కవిత, ఆర్‌కేఎస్‌కే భారతి, పీర్ ఎడ్యుకేటర్ ఉన్నరమ్మ తదితరులు పాల్గొని ఎయిడ్స్‌తో మృతి చెందిన వారిని స్మరించుకున్నారు.



## నేర ప్రవృత్తికి స్వస్తి పలకాలని రౌడీ షీటర్లకు కౌన్సిలింగ్ చేస్తున్న కర్నూలు పోలీసులు.

**చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు దూరంగా ఉండండి.**

**కర్నూలు నంది పత్రిక బ్యూరో...** కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ ఆదేశాల మేరకు జిల్లాలో నేరనియంత్రణ , శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా పోలీసు అధికారులు అన్ని పోలీసు స్టేషన్ల పరిధిలలో రౌడీ షీటర్లకు , నేరచరిత్ర గలవారికి , చెడు నడత కలిగిన వ్యక్తులకు కౌన్సిలింగ్ నిర్వహించారు.సత్ప్రవర్తనతో జీవించాలని, నేర ప్రవృత్తికి స్వస్తి పలకాలని, చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని సూచించారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలలో పాల్గొంటే తప్పనిసరిగా చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని పోలీసు అధికారులు హెచ్చరించారు.



## మంత్రి టి జి భరత్ పై వైకాపా నాయకులు అసత్య ఆరోపణలు చేయడం సరికాదు

**-ప్రజలే తగిన బుద్ధి చెప్పిన వైఎస్సార్ సీపీ నాయకులు తీరు మారడం లేదు**

**- టీడీపీ ఇన్చార్జి ఎన్.రాఘవేంద్ర రెడ్డి**



**మంత్రాలయం , న్యూస్ :-** భారీ పరిశ్రమల శాఖ & ఫుడ్ ప్రాసెసింగ్ మంత్రి టీ.జీ భరత్ పై వైఎస్సార్‌సీపీ యువజన విభాగం నాయకుడు బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి అసత్య ఆరోపణలు చేయడం సరికాదని మంత్రాలయం టిడిపి ఇన్చార్జ్ రాఘవేంద్ర రెడ్డి అన్నారు. ఆదివారం మండల పరిధిలోని మాధవరం గ్రామంలోని ఆయన స్వగృహంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ మంత్రి టీజీ భరత్ తన పదవిని అడ్డం పెట్టుకుని అవినీతికి పాల్పడుతున్నారంటూ చేసిన ఆరోపణలను ఆయన తీవ్రంగా ఖండించారు.గత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వమే అవినీతికి కేరాఫ్ అడ్రస్‌గా మారిందని విమర్శించారు.టీ జీ భరత్ కుటుంబానికి కర్నూలు జిల్లాలో ఉన్న ప్రజాదరణ, వారు దశాబ్దాలుగా చేస్తున్న సేవా కార్యక్రమాలను చూసి ఓర్వలేకనే వైఎస్సార్‌సీపీ నేతలు ఇలాంటి చౌకబారు విమర్శలకు దిగుతున్నారని మండిపడ్డారు. టీజీ కుటుంబం ప్రజల కోసం నిరంతరం సేవలు అందిస్తోందని,వారి ఎదుగుదలను చూసి అసత్య ఆరోపణలు చేయడం సరైన పద్ధతి కాదన్నారు.గత ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ ఘోర పరాజయానికి వారి అహంకార వైఖరి, అసత్య ప్రచారాలే ప్రధాన కారణమని గుర్తు చేశారు. ప్రజలు వైఎస్సార్‌సీపీ అక్రమాలను గమనించి వారిని కేవలం 11 సీట్లకే పరిమితం చేశారని అన్నారు.ఆకాశం వైపు చూసి ఉమ్మేస్తే అది తిరిగి మన ముఖంపైనే పడుతుందని, వైఎస్సార్‌సీపీ నాయకులు చేసిన అవినీతి ప్రజలకు బాగా తెలుసుని. అలాంటి వారు నేడు నిప్పులాంటి నాయకులపై బురదజల్లడం హాస్యాస్పదం అని ఆయన వ్యాఖ్యానించారు.ఇప్పటికైనా బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి తన వైఖరిని మార్చుకుని బాధ్యతాయుతంగా మాట్లాడాలని సూచించారు. లేకపోతే ప్రజలే రానున్న రోజుల్లో తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు.ఈకార్యక్రమంలో నియోజకవర్గ కూటమి ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## జనసేన పార్టీలో చేరికలు

**ప్రతి కార్యకర్తకు అందుబాటులో ఉంటాం**

**పాణ్యం జనసేన నియోజకవర్గ ఇన్చార్జి చింత సురేష్ బాబు**



**కర్నూలు నంది పత్రిక...** కోడుమూరు నియోజకవర్గం కర్నూలు మండలం దిన్నదేవరపాడు గ్రామం బి.చిత్రసేనుడు,బి.శ్రీనివాసులు, బి. శివకుమార్,వీ.శ్రీను,బి.రాము,బి.రమేష్,బి.శేష కుమార్, బి.జయన్న మరియు వారి మిత్రబృందం ఆధ్వర్యంలో దాదాపు 100 మంది యువకులు పెద్దలు జనసేన పార్టీ సిద్ధాంతాలు కొణిదెల పవన్ కళ్యాణ్ ఆశయాలు నచ్చి ఉమ్మడి కర్నూలు జిల్లా కోఆర్డినేటర్ & పాణ్యం నియోజకవర్గ ఇన్చార్జ్ చింతా సురేష్ బాబు సమక్షంలో జనసేన పార్టీలో చేరడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాలివాహన కుమ్మరి వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ పిబివి. సుబ్బయ్య , కోడుమూరు నియోజకవర్గ నాయకులు సంధ్యా విక్రమ్ కుమార్ , దుర్గం బాలాజీ శర్మ,దినేదేవరపాడు లక్ష్మన్న, కృష్ణ బాబు, దేవమాడ జాన్, ఆకెపోగు విజయకుమార్ మరియు జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## రేపు నగరపాలకలో పిజిఆర్‌యస్ కార్యక్రమం

**నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు**

**కర్నూలు నంది పత్రిక బ్యూరో...** కర్నూలు నగరపాలక సంస్థలో సోమవారం 'ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక' (పిజిఆర్‌యస్) కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు కమిషనర్ చల్లా ఓబులేసు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 09:30 గంటలకే కార్యక్రమం ప్రారంభమవుతుందని, స్థానిక ఎస్బిఐ ఎంప్లాయీస్ కాలనీలోని నగరపాలక సమావేశ భవనంలో పిజిఆర్‌యస్ నిర్వహించబడుతుందన్నారు. ఈ కార్యక్రమానికి నగరపాలక సంస్థకు చెందిన అన్ని విభాగాల అధికారులు హాజరవుతారని, కాలనీల్లోని మౌలిక వసతులు, రహదారులు, డ్రైనేజీ, వీధి దీపాలు, పరిశుభ్రత వంటి సమస్యలను ప్రజలు లిఖితపూర్వకంగా సమర్పించవచ్చని సూచించారు.ప్రతి ఫిర్యాదును స్వీకరించిన వెంటనే సంబంధిత అధికారులకు పంపించి, పరిష్కారం కోసం నిర్దిష్ట గడువులు నిర్ణయించబడతాయని కమిషనర్ తెలిపారు. అదేవిధంగా, ప్రతి ఫిర్యాదు పురోగతిని పౌరులు వెబ్‌సైట్ ద్వారా తెలుసుకోవచ్చని వివరించారు.



# ఆక్రమణల వల్ల అభివృద్ధి పనులకు తీవ్ర ఆటంకం

**ప్రజా హితం కోసమే ఈ నిర్ణయం. అర్హులైన ప్రతి పేదవాడికీ ఉచిత ఇంటి స్థలం ఇస్తాం - సొంత ఇంటి కలను నిజం చేస్తాం - దర్జాగా జీవించే భరోసా పేదలకు కల్పిస్తాం. దుగ్గిరాల క్యాంపు కార్యాలయంలో నిత్య ప్రజా దర్బార్ - అర్జీలు స్వీకరించి పరిష్కారాన్ని చర్యలు చేపడతామంటూ భరోసా ఇచ్చిన ఎమ్మెల్యే చింతమనేని.**



**దుగ్గిరాల బ్యూరో చీఫ్ మే 17 నంది పత్రిక** ప్రజా హితాన్ని కాంక్షిస్తూ, నియోజకవర్గ సమగ్ర అభివృద్ధే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతోందని దెందులూరు శాసనసభ్యులు చింతమనేని ప్రభాకర్ స్పష్టం చేశారు. ఆదివారం దుగ్గిరాలలోని తన క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన నిత్య ప్రజా దర్బార్' లో ఆయన పాల్గొని ప్రజల నుండి వినతులను స్వీకరించారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలో ప్రభుత్వ స్థలాలు, డ్రెయిన్లు, వంటి ఆక్రమణలపై ఎమ్మెల్యే గారు ప్రజలకు ఒక కీలకమైన సూచన మరియు చేశారు.

**ఆక్రమణలు శాశ్వతం కావు – ఎమ్మెల్యే చింతమనేని:** ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ.. "ప్రభుత్వ స్థలాలు, డ్రెన్లు, ఇరిగేషన్ (సాగునీటి శాఖ) స్థలాలను ఆక్రమించటం సరికాదని సూచించారు.. అటువంటి వివాదాస్పద లేదా ప్రభుత్వ ప్రాంతాల్లో నివాసాలు, వ్యాపార సముదాయాలు వంటివి ఏర్పాటు చేసుకోవాలని చూస్తే అవి ఎప్పటికీ శాశ్వతం కావని, ఏదో ఒకరోజు వాటిని వదిలి వెళ్లాల్సిందే అనే నిజాన్ని ప్రతి ఒక్కరూ గుర్తించాలన్నారు. ఆక్రమిత స్థలాల్లో జీవిస్తే.. ఏ రోజు ఏ అధికారులు వచ్చి ఇళ్లను తొలగిస్తారో అనే భయాందోళనలతో ప్రతి నిత్యం గడపాల్సి వస్తుందని" ఆవేదన వ్యక్తం చేశారు.

**అభివృద్ధికి ఆటంకం:** ఈ ఆక్రమణల వల్ల గ్రామాల్లో డ్రెన్ల (మురుగు కాలువల) నిర్వహణకు, రహదారుల విస్తరణకు మరియు ఇతర ప్రభుత్వ అభివృద్ధి పనులకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని ఎమ్మెల్యే చింతమనేని గారు పేర్కొన్నారు. ప్రజా క్షేమాన్ని పణంగా పెట్టి చేసే ఇటువంటి ఆక్రమణలను కూటమి ప్రభుత్వం ఎట్టిపరిస్థితుల్లోనూ ప్రోత్సహించదని ఆయన కరాఖండిగా తేల్చి చెప్పారు. కావున ఈ అంశాన్ని అర్థం చేసుకుని ప్రజలందరూ ప్రభుత్వానికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

**పేదవాడి సొంత ఇంటి కల మా బాధ్యత:** నిజమైన పేదవాడి సొంత ఇంటి కలను నిజం చేయడానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ గారు భరోసా ఇచ్చారు. "అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ప్రభుత్వం తరపున ఉచితంగా ఇంటి స్థలాన్ని కేటాయిస్తామని ప్రకటించారు. అలా లభించిన సొంత స్థలంలో ఎటువంటి ఆందోళన, భయం లేకుండా ప్రశాంతంగా, శాశ్వతంగా జీవించవచ్చని" తెలిపారు. క్యాంపు కార్యాలయంలో జరిగిన నిత్య ప్రజా దర్బార్ లో నియోజకవర్గంలోని వివిధ మండలాల నుండి వచ్చిన ప్రజల సమస్యలను ఎమ్మెల్యే గారు పరిశీలించారు.. రెవెన్యూ, ఉపాధి, వ్యక్తిగత సమస్యలపై అందిన అర్జీలను పరిశీలించి, తక్షణమే పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

## రెండు మోటార్ సైకిళ్ల ఢీకొని యువకుడు మృతి

**ముగ్గురికి గాయాలు.. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు ఎస్ఐ బి. సురేష్**



**వెలుగోడు, మే 17 (నంది పత్రిక):** వెలుగోడు మండలం శివారులోని మంచి నీళ్ల వాగు సమీపంలో ఆదివారం మధ్యాహ్నం జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో ఓ యువకుడు అక్కడికక్కడే మృతి చెందగా, మరో ముగ్గురికి గాయాలయ్యాయి. ఈ ఘటన స్థానికంగా విషాదాన్ని నింపింది. వెలుగోడు ఎస్ఐ బి. సురేష్ తెలిపిన వివరాల ప్రకారం.. వెలుగోడు మండలం రేగడగూడూరు గ్రామానికి చెందిన అర్షద్ తన తండ్రిని మోటార్ సైకిల్ నంబర్ ఏపీ 39 క్యూఏ 9928 పై వెనుక కూర్చోబెట్టుకుని గ్రామం వైపు వెళ్తున్నాడు. మధ్యాహ్నం సుమారు 1.45 గంటల సమయంలో మంచి నీళ్ల వాగు సమీపానికి చేరుకున్నప్పుడు అతివేగంగా, నిర్లక్ష్యంగా వాహనం నడుపుతూ ఎదురుగా వస్తున్న ఏపీ 39 టీ 5912 నంబరు గల మరో మోటార్ సైకిల్‌ను ఢీకొట్టాడు.ఈ ప్రమాదంలో ఏపీ 39 టీ 5912 మోటార్ సైకిల్‌పై కూర్చొని ప్రయాణిస్తున్న కాసర్పు అశోక్ (22) వెనుక తీవ్రంగా కిందపడిపోయి రక్త గాయాలతో అక్కడికక్కడే మృతి చెందాడు. ప్రమాదంలో ఇరు వాహనాలపై ఉన్న మరో ముగ్గురికి గాయాలు కావడంతో వారిని చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు.ప్రమాదంలో రెండు మోటార్ సైకిళ్లు పూర్తిగా ధ్వంసమయ్యాయని ఎస్ఐ బి. సురేష్ పేర్కొన్నారు. మృతుడి తల్లి కాసర్పు హేమలత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. అతివేగం, నిర్లక్ష్యపు డ్రైవింగ్ కారణంగానే ప్రమాదం జరిగినట్లు ప్రాథమిక విచారణలో వెల్లడైందని, వాహనదారులు రహదారి నియమాలను పాటిస్తూ జాగ్రత్తగా పర్యవేక్షించాలని ఎస్ఐ సూచించారు.

## వార్డుల పెంపు ముసాయిదా బిల్లు పై అభ్యంతరాలు ఉంటే తెలపండి: జీ.వెంకట్రామిరెడ్డి, మున్సిపల్ కమిషనర్.

**29 నుండి 32 ఎలక్షన్ వార్డులగా కొత్త వార్డుల పునర్విభజన.**

**అన్ని సచివాలయాల యందు వార్డుల హద్దుల విభజన ముసాయిదా పత్రుల ప్రచురణ.**

**నందికొట్కూరు మే 17( నంది పత్రిక )** రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ప్రస్తుతం నందికొట్కూర్ పురపాలక సంఘంలోనే 29 ఎలక్షన్ వార్డులను 32 ఎలక్షన్ వార్డులుగా కొత్తగా పునర్విభజన చేయవలసిందిగా ఆదేశించడం జరిగిందని మున్సిపల్ కమిషనర్ జి వెంకట్ రామిరెడ్డి పత్రిక ప్రకటనలో తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మున్సిపాలిటీ చట్టం 1995 95 మేరకు జీవో నెంబర్ 61 ప్రకారం వార్డు విభజనలో పురపాలక సంఘం నందికొట్కూర్ పురపాలక సంఘం వార్డులు ఉత్తరమున ప్రారంభమై తూర్పు దక్షిణం తర్వాత పడమర దిశకు క్లాక్ వైస్ ప్రకారం పూర్తి చేస్తూ 32 ఎలక్షన్ వార్డులుగా తయారు చేయబడిన ముసాయిదా విభజన హద్దులను 1. నందికొట్కూరు పురపాలక సంఘం కార్యాలయం2. రెవిన్యూ డివిజన్ అధికారి ఆత్మకూర్ 3. సబ్ రిజిస్టర్ వారి కార్యాలయం నందికొట్కూర్ 4. నందికొట్కూరు తహసిల్దార్ కార్యాలయం 5. ప్రధాన తపాలా కార్యాలయం నందికొట్కూర్ 6. సబ్ రిజిస్టర్ కార్యాలయం నందికొట్కూర్ 7. నందికొట్కూర్ పరిధిలోని అన్ని వార్డు సచివాలయాల వద్ద నోటీస్ బోర్డ్ నందు ప్రజల సౌకర్యార్థం వార్డుల విభజన ముసాయిదా ప్రతులను ప్రచురించడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. ప్రచురించిన ముసాయిదా వార్డుల విభజనకు సంబంధించి తగిన సలహాలు సూచనలు మే నెల 24వ తేదీ లోపల పురపాలక సంఘం కార్యాలయం నందు తెలియజేయాలని కమిషనర్ జి వెంకట్రామిరెడ్డి ప్రజలకు విజ్ఞప్తి చేశారు.



## పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్రంలో పెట్రోల్, డీజిల్ ధరల పెరుగుదలకు నిరసనగా కార్యక్రమం



**కర్నూలు నంది పత్రిక బ్యూరో...** వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు రేపు (సోమవారం) ఉదయం 9 గంటలకు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నంద్యాల జిల్లా అధ్యక్షులు, పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రామభూపాల్ రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్రంలో పెట్రోల్, డీజిల్ ధరల పెరుగుదలకు నిరసనగా కార్యక్రమం నిర్వహించబడును.అధికారంలోకి రాగానే పెట్రోల్, డీజిల్ ధరలు తగ్గిస్తామని హామీలు ఇచ్చిన కూటమి ప్రభుత్వం రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వైఖరికి వ్యతిరేకంగా, కాటసాని రామభూపాల్ రెడ్డి నివాసం వద్ద నుంచి ర్యాలీగా బయలుదేరి కల్లూరు తహసీల్దార్ కార్యాలయం వరకు చేరుకొని అధికారులకు వినతి పత్రం అందజేయడం జరుగును.కావున పాణ్యం నియోజకవర్గ పరిధిలోని పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా కోరుచున్నాము.

## పెంచిన పెట్రోల్ డీజీల్ ధరలకు వ్యతిరేకంగా వైసీపీ నిరసన

**బనగానపల్లె మే 17నందిపత్రిక** పెంచిన పెట్రోల్ డీజీల్ ధరలకు నిరసనగా పార్టీ ఆదేశాల మేరకు సోమవారం బనగానపల్లె లో మాజీ శాసన సభ్యులు కాటసాని రామిరెడ్డి ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ చేపట్టనున్నట్లు పార్టీ జిల్లా కార్యదర్శి సిద్ధం రామ్ మోహన్ రెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.ఈ ర్యాలీ వైసీపీ కార్యాలయం నుండి తహసీల్దార్ కార్యాలయం వరకు జరుగుతుందని ఈ ర్యాలీ కార్యక్రమానికి నియెజకవర్గ వ్యాప్తంగా వైసీపీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు హాజరుకావాలని ఆయన పిలుపునిచ్చారు.

## పేకాట రాయులు అరెస్ట్.. నగదు స్వాధీనం.

**ఎస్సై నరేంద్ర. ముచ్చుమర్రి పోలీస్ స్టేషన్.**



**నందికొట్కూరు మే 17( నంది పత్రిక )** పగిడ్యాల మండల పరిధిలోని నెహ్రూనగర్ గ్రామంలో జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు స్పెషల్ డ్రైవ్ కార్యక్రమంలో భాగంగా ఆదివారం పేకాట ఆడుతున్నారన్న రాబడిన సమాచారం మేరకు ఎస్సై నరేంద్ర తన సిబ్బందితో కలిసి గ్రామంలోని ఓపాడు బడిన భవనంలో ఆకస్మిత దాడులు కొనసాగించారు. దాడుల్లో నెహ్రూ నగర్ గ్రామానికి చెందిన ఐదుగురు వ్యక్తులు పేకాట ఆడుతూ పట్టుకోవడం జరిగిందని వారి వద్ద నుండి 14,250 నగదును స్వాధీనం చేసుకొని వారిపై కేసు నమోదు చేయడం జరిగిందని ఎస్ఐ నరేంద్ర తెలిపారు. చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడితే అలాంటి వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ముచ్చుమర్రి పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## శ్రీ చౌడేశ్వరి అమ్మవారి ఆలయ అభివృద్ధికి రూ.50,116 విరాళం

**దాతలకు ఆలయ మర్యాదలతో సత్కారం**

**బనగానపల్లె, మే 17 నందిపత్రిక** మండలంలోని నందవరం గ్రామంలో వెలసిన శ్రీ చౌడేశ్వరి అమ్మవారి దేవస్థానానికి ఆలయ అభివృద్ధి నిమిత్తం కడప జిల్లా ప్రొద్దుటూరు వాస్తవ్యులు గిద్దలూరు జయశంకర్ వారి కుమారుడు గిద్దలూరు యశ్వంత్ శివ ఆదివారం రూ.50,116 నగదు విరాళంగా అందజేశారు.ఈ విరాళాన్ని ఆలయ డెవలప్‌మెంట్ కమిటీ చైర్మన్ పి.వి. కుమార్ రెడ్డి, ఆలయ కమిటీ చైర్మన్ పి.వి. నాగార్జున రెడ్డి సమక్షంలో ఆలయ అర్చకులకు అందించారు. ఈ సందర్భంగా దాతలను ఆలయ మర్యాదలతో సత్కరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఆలయ అభివృద్ధికి భక్తులు సహకరించడం అభినందనీయమని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.



# వైసీపీ పాలనలో రైతాంగం పూర్తిగా సంక్షోభంలోకి వెళ్లింది

**- ఇప్పుడు కపట ప్రేమ చూపించడం దారుణం**

**- వైసీపీ నేతల వ్యాఖ్యలపై మంత్రి అచ్చెన్నాయుడు ఘాటు స్పందన**

**అమరావతి,బ్యూరో చీఫ్ మే 17నంది పత్రిక** రాష్ట్రంలో రైతుల సమస్యలు పడుతున్నారు అంటూ వైసిపి నాయకులు చేస్తున్న వ్యాఖ్యలను వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తీవ్రంగా ఖండించారు. గత ఐదేళ్ల పాటు అధికారంలో ఉండి రైతాంగాన్ని పూర్తిగా అప్పుల ఊబిలోకి నెట్టిన వైసీపీ నేతలు, ఇప్పుడు రైతుల పట్ల సానుభూతి మాటలు మాట్లాడటం ప్రజలు గమనిస్తున్నారని మండిపడ్డారు. వైసీపీ పాలనలో వ్యవసాయ రంగం తీవ్రంగా దెబ్బతిందన్నారు. రైతులకు సరైన సమయంలో విత్తనాలు, ఎరువులు అందక ఇబ్బందులు ఎదురయ్యాయని, పంటలకు గిట్టుబాటు ధర లేక రైతులు నష్టపోయారని గుర్తుచేశారు. రైతు భరోసా పేరుతో ప్రచారం చేసుకున్నా, వాస్తవంగా రైతుల జీవితాల్లో భరోసా లేకుండా చేశారని విమర్శించారు. మామిడి రైతుల సమస్యలపై మాట్లాడే ముందు, వైసీపీ హయాంలో హార్టికల్చర్ రైతులు ఎదుర్కొన్న కష్టాలను గుర్తు చేసుకోవాలని మంత్రి సూచించారు. ఎగుమతులు తగ్గి, మార్కెటింగ్ వ్యవస్థలు కూలిపోయి, రైతులు మధ్యవర్తుల చేతిలో దోపిడీకి గురైనప్పుడు వైసీపీ ప్రభుత్వం ఏం చేసిందని ప్రశ్నించారు. మొక్కజొన్న రైతుల పరిస్థితి కూడా వైసీపీ పాలనలో అత్యంత దారుణంగా మారిందన్నారు. కనీస మద్దతు ధర అమలులో పూర్తిగా వైఫల్యం చెందారని, రైతులు రోడ్లపై ఆందోళనలు చేసినా అప్పటి ప్రభుత్వం పట్టించుకోలేదన్నారు. రైతు సమస్యలపై స్పందించాల్సిన నాయకులు, అప్పట్లో కేవలం ప్రచార రాజకీయాలకు మాత్రమే పరిమితమయ్యారని విమర్శించారు. వ్యవసాయ శాఖను వైసీపీ కాలంలో పూర్తిగా నిర్వీర్యం చేసిన వారే ఇప్పుడు నీతులు చెప్పడం విడ్డూరం అని అచ్చెన్నాయుడు ఘాటుగా వ్యాఖ్యానించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రైతులకు న్యాయం జరిగేలా ప్రతి అంశాన్ని సమీక్షిస్తూ ముందుకెళ్తోందన్నారు. మామిడి రైతులకు మార్కెటింగ్ సదుపాయాలు, కొనుగోలు కేంద్రాలు, ధరల స్థిరీకరణపై ప్రభుత్వం ఇప్పటికే చర్యలు ప్రారంభించిందని తెలిపారు. మొక్కజొన్న రైతులకు గిట్టుబాటు ధర అందేలా అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేస్తున్నారని చెప్పారు. రైతుల సమస్యలపై ప్రభుత్వం పూర్తిగా అప్రమత్తంగా ఉందని స్పష్టం చేశారు. రైతుల పేరుతో డ్రామాలు చేయడం వైసీపీకి అలవాటైపోయిందని, కానీ ప్రజలు ఇప్పుడు వాస్తవాలను గుర్తిస్తున్నారని అన్నారు. రైతుల కోసం నిజంగా పనిచేయాలనే ఉద్దేశం ఉంటే చౌకబారు విమర్శలు మానుకోవాలని మంత్రి హితవు పలికారు. రాష్ట్రంలో రైతు సంక్షేమం, వ్యవసాయాభివృద్ధి కూటమి ప్రభుత్వ అత్యున్నత ప్రాధాన్యమని, రైతుల ప్రయోజనాల కోసం ఎలాంటి నిర్ణయాలైనా తీసుకోవడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని మంత్రి అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు.



# నీటి సమస్య తీర్చండి మహాప్రభో!



**బండి ఆత్మకూరు నంది పత్రిక మే 17 :** బండి ఆత్మకూరు మండల పరిధిలో ఉన్న ఈర్నపాడు గ్రామంలో తాగునీటి ఇబ్బందులు తలెత్తుతున్నాయని గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గ్రామంలో ఉన్న బోరు గ్రామస్తుల దాహార్తి తీర్చే విధంగా పనిచేస్తుందని బోరు రిపేరీ కి రావడం వల్ల తమ ఇబ్బందులు పడుతున్నామని గ్రామస్తులు పేర్కొంటున్నారు. బస్టాండ్ ప్రాంతంలో ఉన్న చేతి బోరు ఏడాది కాలం నుండి మరమ్మత్తుగా నోచుకోవడం లేదని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ బోరుకు నీరు అందడం లేదని అదనంగా పైపులు ఏర్పాటు చేస్తే బోరు వినియోగంలోకి వస్తుందని ప్రజలు పేర్కొంటున్నారు. ఏడాది కాలం నుండి బోరు పనిచేయక పోవడంతో తాము ఇబ్బందులు పడుతున్న అధికారులు పట్టించుకోవడంలేదని విచారం వ్యక్తం చేస్తున్నారు. ఎరుకల కాలనీలో చేతి పంపును తీసివేసి ఏడాదికితం మోటారు ఏర్పాటు చేశారని, కొంతకాలం తర్వాత అక్కడి మోటారు మరొక ప్రాంతానికి మార్చారని పేర్కొంటున్నారు. కాలనీలో ఉన్న చేతి పంపును బిగించకుండా, మోటారు ఏర్పాటు చేయకపోవడం వల్ల నీటి సమస్యలతో తాము ఇబ్బందులు పడుతున్నామని అంటున్నారు. ఈ విషయంలో అధికారులు సంబంధించి నీటి సమస్యను పరిష్కరించాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

# పేకాట రాయుల్లు అరెస్ట్

**- ఎస్ ఐ జయ శేఖర్**

**కొత్తపల్లి - నంది పత్రిక:** పేకాట ఆడుతూ కొంత మంది వ్యక్తులు పట్టుపడినట్లు ఎస్ఐ జయశేఖర్ ఆదివారం రాత్రి తెలిపారు. ఆయన తెలిపిన వివరాల మేరకు మండల పరిధిలోని ఎర్రమఠం గ్రామ శివారుల్లోని ఓ వ్యవసాయ కల్లంలో కొంతం మంది వ్యక్తులు పేకాట ఆడుతున్నారు. రాబడిన సమాచారం మేరకు సిబ్బందితో కలసి దాడి నిర్వహించామన్నారు. నలుగురు పేకాటరాయుళ్లను అరెస్ట్ చేసి వారి వద్ద నుంచి రూ.12150 నగదు స్వాదీనం చేసుకున్నామన్నారు. పేకాట ఆడుతూ పట్టుపడ్డ జి.ఓబులేసు, బాలుగ్రం, ఈ. రమణగౌడ్, ఉశేనయ్యలపై కేసు నమోదు చేసినట్లు ఆయన వెల్లడించారు. గ్రామాలలో ఇలాంటి అసాంఘీక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు.

# ప్రార్థించే పెదవుల కన్నా సహాయం చేసే చేతులు మిన్న అన్న నానుడిని నిజం చేస్తున్న కల్వల యువత





**కందిపాటి రాము కుటుంబానికి రూ.5.64 లక్షల ఆర్థిక సహాయం.**

**సేవ స్ఫూర్తిని ప్రతి ఒక్కరు కొనసాగించాలి: మార్కెట్ చైర్మన్ సంజీవరెడ్డి.**

**కేసముద్రం, మే 17(నంది పత్రిక):** మానవసేవే మాధవ సేవ అని, ప్రార్థించే పెదవుల కన్నా సహాయం చేసే చేతులు మిన్న అన్న నానుడలను నిజం చేస్తున్న కల్వల యువత సేవాస్ఫూర్తిని ప్రతి ఒక్కరు కొనసాగించాలని కేసముద్రం వ్యవసాయ మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి అన్నారు. కేసముద్రం మండలం లోని కల్వల గ్రామానికి చెందిన కందిపాటి రాము ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా అతని కుటుంబానికి మగతోడు లేకపోవడంతో ఆ కుటుంబానికి అండగా ఉండాలనే ఉద్దేశ్యంతో గ్రామానికి చెందిన బొగ్గుల రాజేష్ తనమిత్ర బృందంతో కలిసి దాతల సహకారంతో సేకరించిన రూ.5.64 లక్షలలో రాము కుమారుడు పేరు మీద రూ.2 లక్షలు, కూతురు పేరు మీద రూ.2.5.0 లక్షలు, రాము తల్లి ఎల్లమ్మ పేరు మీద రూ.60 వేలతో ఎస్బీఐ లైఫ్ ఇన్సూరెన్స్ ద్వారా చేసిన ఫిక్స్ డిపాజిట్ బాండ్ పేపర్లను ఆదివారం కల్వల గ్రామ పంచాయతి అవరణలో నిర్వహించిన మావేశంలో మార్కెట్ చైర్మన్ గంట నంజీవ రెడ్డి, గ్రామ నర్పంచ్ వేల్పుల నుజాత రాంచంద్రయ్య తదితర నాయకుల చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మార్కెట్ చైర్మన్ గంట సంజీవ రెడ్డి మాట్లాడుతూ ఇంతటి బృహత్తర కార్యక్రమానికి పూనుకున్న బొగ్గుల రాజేష్ నూర్తిని ప్రతి ఒక్కరు అలవర్చుకోవాలన్నారు. బొగ్గుల రాజేష్ తో పాటు దాతల నుండి ఆర్థికసహాయం సేకరించడంలో సహకరించిన మార్గం విష్ణు, కందిపాటి రాజు, కందిపాటి శిరీష రవి. మూరగుండ్ల వెన్నెల, గడ్డం అశోక్, డోనికెని యుగేందర్, వేల్పుల యాకయ్య, ఆరెపు అనూప్, ఇసంపల్లి ఉదయ్, పవన్ తదితరులను అభినందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ పెదగాని రవి, వార్డు సభ్యులు గంట బాలకృష్ణా రెడ్డి, మూరగుండ్ల విజయ గాలయ్య, కల్వల గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు గండి శ్రీనివాస్, మాజీ ఉప సర్పంచ్ మూరగుండ్ల యాదగిరి, పెరుమాండ్ల ఎల్లా గౌడ్, మాజీ కాంగ్రెస్ గ్రామాధ్యక్షుడు బొగ్గుల నాగయ్య, రిటైర్ ఉపాధ్యాయుడు మోడెం నర్సయ్య, మాజీ బిఆర్ఎస్ మండలాధ్యక్షుడు మోడెం రవీందర్ గౌడ్, సీనియర్ నాయకులు ఆకుల నుధాకర్, కొంతం శరత్ తదితరులు పాల్గొన్నారు.



# కల్వల మోడల్ కాలేజ్ లో అడ్మిషన్స్ కు దరఖాస్తులు ఆహ్వానం:ప్రిన్సిపాల్ పరిమి నవీన్

**కేసముద్రం, మే 17(నంది పత్రిక):** మండలంలోని కల్వల గ్రామంలో గల ఆదర్శ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ ప్రవేశాలకు ఈనెల 25 లోగా దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ పరిమి నవీన్ ఒక ప్రకటనలో తెలిపారు. ధరఖాస్తుల ప్రక్రియ ఈనెల 13 నుంచి కొనసాగుతున్నట్లు పేర్కొన్నారు. ఎంపికైన విద్యార్థుల జాబితాను మే 27న ప్రకటించి, 28 నుంచి 30 వరకు ధృవపత్రాల పరిశీలనతో పాటు



ప్రవేశ ప్రక్రియ నిర్వహించనున్నట్లు తెలిపారు. కళాశాలలో ఎంపీసీ, బైపిసి, ఏసిఈ కోర్సులు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఏసిఈ గ్రూపులో అకౌంటెన్సీ, కామర్స్, ఎకనామిక్స్ సబ్జెక్టులు బోధించబడతాయని పేర్కొన్నారు. పదవ తరగతిలో సాధించిన మెరిట్ ఆధారంగా విద్యార్థులకు ప్రవేశాలు కల్పించనున్నట్లు వెల్లడించారు. కళాశాలలో అనుభవజ్ఞులైన అధ్యాపకులతో నాణ్యమైన విద్య అందిస్తున్నామని తెలిపారు. బాలికల కోసం 100 మంది విద్యార్థినులకు ఉచిత హాస్టల్ సదుపాయం కల్పించబడినందున జిల్లాలో ఏ ప్రాంతానికి చెందిన విద్యార్థులైనా దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. మెరిట్ ప్రకారం ప్రవేశాలు కల్పిస్తామని పేర్కొన్నారు. విద్యార్థులకు ఉచిత విద్యతో పాటు పాఠ్య పుస్తకాలు, యూనిఫాం, మధ్యాహ్న భోజనం వంటి సౌకర్యాలు అందుబాటులో ఉంటాయని తెలిపారు. పదో తరగతిలో మంచి ఫలితాలు సాధించిన విద్యార్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ప్రిన్సిపల్ పరిమి నవీన్ కోరారు.

# పట్టపగలే ఓ ఇంట్లో చోరీ-- రెండు లక్షల నగదు అపహరణ





**మంత్రాలయం , న్యూస్ :-** పట్టపగలే ఓ ఇంట్లో చోరీ జరిగి రెండు లక్షల నగదు అపహరణకు గురైన సంఘటన మండల పరిధిలోని చిలకలడోణ గ్రామంలో ఆదివారం చోట చేసుకుంది. ఎస్ఐ మల్లికార్జున తెలిపిన వివరాల మేరకు చిలకలడోణ గ్రామానికి చెందిన దివంగత బోయ చిప్ప మారెన్న పోస్ట్ ఆఫీసు సమీపంలోని బీసీ కాలనీలోని ఇంట్లో ఎవరు లేని సమయంలో గుర్తు తెలియని దుండగులు ఇంటి తాళాలు పగలగొట్టి అల్మారార్ లో రూ. 2 లక్షల నగదు దొంగలించిడం జరిగిందన్నారు. బాధితుడు బోయ చిప్ప వీరేష్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

# పదవ తరగతి టాపర్లకు ఘన సన్మానం



**గ్రామస్థులు, నాయకుల సహకారంతోనే ఉపాధ్యాయుల కృషి: హెచ్ఎం బండారు నరేందర్.**

**విద్యార్థులు మరింత ఉన్నత లక్ష్యాలు సాధించాలి:మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి.**

**కేసముద్రం, మే 17(నంది పత్రిక)**:కేసముద్రం మండలం కల్వల జడ్పీ హైస్కూల్లో ఇటీవల విడుదలైన పదవ తరగతి ఫలితాల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన టాపర్ విద్యార్థులను మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి ఆదివారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పాఠశాలకు సంబంధించిన ప్రత్యేక కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ ఏడాది పదవ తరగతి పరీక్షల్లో మంద సహస్ర 600 మార్కులకు గాను 561 మార్కులు సాధించి మొదటి స్థానం, బానోతు నవ్య 558 మార్కులతో రెండో స్థానం, భూక్య అనూష 554 మార్కులతో మూడో స్థానం సాధించి పాఠశాలకు మంచి పేరు తీసుకువచ్చారు. ఈ ముగ్గురు విద్యార్థినులను శాలువాలు కప్పి, అభినందించి సన్మానించారు. ఈ సందర్భంగా మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులు కూడా పట్టుదలతో చదివితే గొప్ప ఫలితాలు సాధించగలరని విద్యార్థులు నిరూపించారు. మార్కులు మాత్రమే కాదు, క్రమశిక్షణ, విలువలు కూడా జీవితంలో ఎంతో ముఖ్యమైనవి. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు పోటీ ప్రపంచంలో ముందుండాలని కోరుకుంటున్నానని, ఉపాధ్యాయుల కృషి, తల్లిదండ్రుల సహకారం, విద్యార్థుల శ్రమ కలిస్తేనే ఇలాంటి విజయాలు సాధ్యమవుతాయన్నారు. ఈ టాపర్లు ఇతర విద్యార్థులకు ఆదర్శంగా నిలిచి మరిన్ని ఉన్నత లక్ష్యాలు పెట్టుకుని ఇంటర్, డిగ్రీ, పోటీ పరీక్షల్లో కూడా రాణించాలని ఆకాక్షించారు. చదువు ఒక్కటే జీవితాన్ని మార్చగల శక్తివంతమైన ఆయుధం. ప్రతి విద్యార్థి తమ కుటుంబానికి, గ్రామానికి గర్వకారణం కావాలి. కల్వల పాఠశాల పేరు మరింత ఎత్తుకు తీసుకెళ్లాలని ఆశిస్తున్నానని తెలిపారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి ఫలితాలు కొనసాగాలని కోరుకున్నారు. గ్రామస్థులు, నాయకుల సహకారంతోనే ఉపాధ్యాయుల కృషి చేశారని, ఈ సహకారం ప్రభుత్వ పాఠశాలకు ఎల్లా వేళలా ఉండాలని హెచ్ఎం బండారు నరేందర్ అన్నారు. ప్రభుత్వం నుండి వేతనం తీసుకుంటున్న తమకు విద్య నేర్పించడానికి విద్యార్థులు అవసరమని, నేటి నుండి చేపట్టనున్న బడిబాట కార్యక్రమానికి గ్రామస్థులు సహకరించి విద్యార్థుల సంఖ్య పెంచడంలో భాగస్వామ్యం కావాలని కోరారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ వేల్పుల సుజాత రామచంద్రయ్య, ఉపాధ్యాయులు తండా సదానందం, యాకాంబ్రం, వార్డు సభ్యులు, మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, సి ఆర్ పి ఉదయ్, విద్యార్థులు పాల్గొన్నారు.



# కోవెలకుంట్ల కేంద్రంగా పిడిఎస్ రైస్ అక్రమ రవాణా

**పిడిఎస్ రైస్ స్మగ్లర్ల పై పి డి ఆక్ట్ పెడతాం అన్న మంత్రి మాటలు ఒట్టిదే**

**పత్తాలేని విజిలెన్స్ శాఖ**

**కోవెలకుంట్ల మే 17 నంది పత్రిక** పౌరసరఫరాల కు చెందిన బియ్యాన్ని అక్రమంగా తరలించే వారిపై పిడి ఆక్ట్ నమోదు చేస్తామని చట్ట విరుద్ధమైన ఈ చర్యను వ్యవస్థీకృత నేరంగా పరిగణించి క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని గతంలో ఓ సందర్భంగా పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ అన్నారు. అయితే పిడిఎస్ రైస్ అక్రమ రవాణా అనేది ఆగడం లేదు. బనగానపల్లె నియోజకవర్గం లో కోవెలకుంట్ల కేంద్రంగా ఓ పార్టీకి చెందిన అనుచరుడు పిడిఎఫ్ రైస్ ను అక్రమంగా తరలిస్తూ సొమ్ము చేసుకుంటున్నా స్థానిక పోలీసులు గాని విజిలెన్స్ శాఖ అధికారులు గానీ పట్టించుకోకపోవడం పలు విమర్శలకు తావిస్తున్నది.

**మండలాలను పంచుకున్న అక్రమ వ్యాపారులు** బనగానపల్లె నియోజకవర్గంలో పిడిఎస్ రైస్ ను అక్రమంగా తరలించేందుకు రాజకీయ పార్టీ అండదండలు ఉన్న వ్యక్తులు అక్రమ వ్యాపారాన్ని సాగించేందుకు మండలాలను ఎంచుకున్నట్లు సమాచారం.వారు ఎంచుకున్న మండలాల్లో కూలి పని వారిని పెట్టి బియ్యాన్ని సేకరిస్తున్నారు వారు తెచ్చిన బియ్యానికి కేజీ 13 రూపాయల చొప్పున వారికి ఇస్తున్నారు. సేకరించిన పిడిఎస్ బియ్యాన్ని అక్రమ వ్యాపారులు మాత్రం కేజీ 24 రూపాయల చొప్పున నెల్లూరు పోర్టులకు తరలిస్తూ సొమ్ము చేసుకుంటున్నట్లు సమాచారం ఇంత అక్రమ వ్యాపారం కోవెలకుంట్ల కేంద్రంగా జరుగుతున్నా అక్రమాన్ని అడ్డుకునే అధికారి లేకపోవడం గమనర్హం.



# బంచరాయితండలో భారీ అగ్ని ప్రమాదం.

## మిర్చి తోటలు, వ్యవసాయ పరికరాలు దగ్ధం రైతులకు లక్షల్లో నష్టం.

కురవి మండలం బంచరాయితండ గ్రామ సమీపంలోని వ్యవసాయ భూముల్లో ఆదివారం మధ్యాహ్నం భారీ అగ్ని ప్రమాదం సంభవించి రైతులకు తీవ్ర నష్టం వాటిల్లింది. ఒక్కసారిగా ఎగిసిపడిన మంటలు వేగంగా వ్యాపించి మిర్చి తోటలను పూర్తిగా దహనం చేశాయి. ఈ ఘటనలో రైతులు బాదావత్ పుల్య, బానోతు కుమారి (లక్ష్మణ్), లూనావత్ కీమాకు చెందిన పంటలు పూర్తిగా కాలిపోయినట్లు సమాచారం. అగ్ని ప్రమాదంతో పాటు వ్యవసాయానికి ఉపయోగించే మోటార్లు, కరెంట్ వైర్లు, పైపులు, స్ప్రే యంత్రాలు తదితర విలువైన వ్యవసాయ పరికరాలు కూడా మంటల్లో దగ్ధమయ్యాయి. స్థానికుల సమాచారం మేరకు ఒక వ్యవసాయ భూమి వద్ద ప్రారంభమైన మంటలు గాలులు బలంగా వీయడంతో క్షణాల్లోనే పక్కనున్న పొలాలకు వ్యాపించాయి. ప్రమాదాన్ని గమనించిన గ్రామస్తులు, రైతులు వెంటనే సంఘటనా స్థలానికి చేరుకొని మంటలను అదుపు చేసేందుకు తీవ్రంగా శ్రమించినప్పటికీ మంటల ఉధృతి ఎక్కువగా ఉండటంతో పంటలను పూర్తిగా కాపాడలేకపోయారు. ఈ అగ్ని ప్రమాదంతో బాధిత రైతులు లక్షల రూపాయల మేర నష్టపోయినట్లు తెలుస్తోంది.



ఇప్పటికే ఎరువుల ధరలు, కార్మిక వ్యయాలు, సాగు ఖర్చులతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న సమయంలో ఈ ప్రమాదం తమను ఆర్థికంగా కుదేలు చేసిందని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం వెంటనే స్పందించి నష్టాన్ని అంచనా వేసి తక్షణ ఆర్థిక సహాయం అందించాలని బాధితులు కోరుతున్నారు. ఘటనపై సమాచారం అందుకున్న అధికారులు ప్రమాద స్థలాన్ని పరిశీలించనున్నట్లు తెలిసింది. విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగానే మంటలు చెలరేగి ఉండవచ్చని స్థానికులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది.

# బండి సంజయ్‌ను కేబినెట్ నుంచి బర్తరఫ్ చేయాలి: కేటీఆర్

**హైదరాబాద్, బ్యూరో చీఫ్ మే 17నంది పత్రిక :** పోక్సో చట్టం కింద బండి భగీరథ్ అరెస్ట్ అయిన నేపథ్యంలో ఈ కేసు నిష్పక్షపాతంగా విచారణ జరగాలంటే కేంద్ర మంత్రి బండి సంజయ్‌ను కేబినెట్ నుంచి బర్తరఫ్ చేయాలని ప్రధాని మోదీని బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ డిమాండ్ చేశారు. ఆదివారం ఎల్ బీ నగర్‌లో నిర్వహించిన 'నా బూత్.. నా భవిష్యత్తు' కార్యక్రమంలో కేటీఆర్ మాట్లాడారు. ప్రధాని మోదీ 'బేటీ పడావో.. బేటీ బచావో' అంటున్నారన్నారు. కేవలం ఇది నినాదాలకే పరిమితమైతే న్యాయం జరగదని పేర్కొన్నారు. భారతదేశంలో మొట్టమొదటిసారి కేంద్రమంత్రి కుమారుడి మీద లుకౌట్ నోటీస్ ఇచ్చే పరిస్థితి వచ్చిందని చెప్పారు. ..బండి సంజయ్‌ను కేంద్రమంత్రి పదవి నుంచి బర్తరఫ్ చేయకపోతే ఈ కేసు విచారణ సజావుగా జరిగే పరిస్థితి లేదని ఆందోళన వ్యక్తం చేశారు. తప్పు చేసిన కొడుకుని తొమ్మిది రోజులు దాచి పెట్టారంటూ కేంద్రమంత్రి సంజయ్‌పై ఆయన నిప్పులు చెరిగారు. సంజయ్ లాంటి వ్యక్తి పదవిలో కొనసాగడం తెలంగాణకే కాదు.. భారతదేశానికి కూడా అవమానకరమన్నారు. కేంద్ర మంత్రి కొడుకు మైనర్ బాలికకు అన్యాయం చేశాడని విమర్శించారు. మైనర్ బాలిక తల్లిదండ్రుల్ని స్వయాన కేంద్ర మంత్రి భయభ్రాంతులకు గురిచేశారని గుర్తు చేశారు. ఈ కేసును నీరుగార్చే ప్రయత్నం చేసింది ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని కేటీఆర్ ఆరోపించారు. హనీ ట్రాప్ అని, మీడియాను మనీ ట్రాప్‌లో వేసి.. సీఎం రేవంత్, కేంద్ర మంత్రి బండి సంజయ్.. ఇద్దరూ మీడియాలో వార్తలు రానీవ్వకుండా చేశారని మండిపడ్డారు. కేంద్ర మంత్రి పదవి నుంచి సంజయ్‌ను వెంటనే బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. అలా చేయకుంటే తన మీద అఘాయిత్యం జరిగినా ముందుకు వచ్చే ధైర్యం ఏ ఆడబిడ్డ చేయదని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. అందుకే బండి సంజయ్‌ను కేంద్రమంత్రి పదవి నుంచి తొలగించి.. ఈ కేసు విచారణను నిష్పక్షపాతంగా జరిపించాలని కేంద్రానికి ఆయన స్పష్టం చేశారు. కేంద్రమంత్రి ఎన్ని రకాలుగా బెదిరింపులు, ఒత్తిళ్లు తెచ్చినా బాధిత బాలికకు తల్లి అండగా నిలబడిందన్నారు. ముఖ్యమంత్రి, కేంద్ర మంత్రి ఇద్దరూ కుమ్మక్కై ఆ అమ్మాయికి అన్యాయం చేయాలనుకున్నా.. ఆ తల్లిదండ్రులు వెనకడుగు వేయలేదని తెలిపారు. బాలిక తరపున పోరాటం చేసిన బీఆర్ఎస్ పార్టీ మహిళా విభాగానికి ఈ సందర్భంగా కేటీఆర్ అభినందనలు తెలియజేశారు. బీఆర్ఎస్ నేత ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్ కూడా ఈ కేసులో చాలా గట్టిగా కొట్లాడారని గుర్తు చేశారు. బండి భగీరథ్ లొంగిపోయాడు, అరెస్టయ్యాడంటూ డ్రామా నడుస్తున్నదని బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ పేర్కొన్నారు..

## ఆవోపా ఆధ్వర్యంలో 10,వేల రూపాయలు విలువచేసే ప్లేట్లు పంపిణీ




**ఆళ్లగడ్డ ప్రతినిధి మే 17 నంది పత్రిక** ఆవోపా వారి శాశ్వత సేవానిధి కార్యక్రమంలో భాగంగా ఆదివారం నాడు ఆవోపా సేవాసదన్ లో చిరంజీవి టంగుటూరి స్వాగతికజన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని శాశ్వత సేవానిధి కార్యక్రమం ఏర్పాటు చేశారు.ఇందులో భాగంగా రూ:10,వేల - విలువ గల 100 మీల్స్ ప్లేట్స్ సేవాభారతి ఆర్ఎస్ఎస్ వారికి అందజేశారు.ఈ కార్యక్రమానికి ఆవోపా సభ్యులు, మహిళా విభాగ సభ్యులు మరియు సేవాభారతి సభ్యులు శరత్ చంద్ర మునిరామకృష్ణ కళ్యాణ్ నారాయణ మల్లికార్జున, నారాయణ రావు హాజరైనారు. దాత టంగుటూరు సత్యనారాయణ తమ కుమార్తె చిరంజీవి స్వాగతిక జన్మదిన సందర్భంగా గొప్ప సేవా సంస్థ అయిన సేవాభారతి వారికి స్టీల్ ప్లేట్లు ఇవ్వడం చాలా సంతోషంగా ఉందన్నారు.సేవాభారతి ఖండ కార్యవాహక శరత్ చంద్ర మాట్లాడుతూ భారతీయ విలువలు సమాజం పట్ల పౌరుల బాధ్యతలు మరియు అవొపా వారి సేవలను గురించి తెలిపారు. అలాగే 25 మంది యసీ మహిళలకు చీరలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా అవొపా వారు మాజీ ఎంపీ,మాజీ మంత్రి టీజీ వెంకటేష్ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.




# కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని రంగాల్లో విఫలం.. వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమే




## ఉమ్మడి జిల్లా సమన్వయ కర్త వి.గంగాధర్ గౌడ్

బాన్సువాడ పట్టణంలో కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని రంగాల్లో విఫలమైందనీ, వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమే అని ఉమ్మడి జిల్లా సమన్వయ కర్త వి.గంగాధర్ గౌడ్ ధీమా వ్యక్తం చేశారు. బాన్సువాడ నియోజకవర్గ స్థాయి బీఆర్ఎస్ కార్యకర్తల సమావేశం ఆదివారం పట్టణంలో జరిగింది. సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేయడంపై కార్యకర్తలకు దిశానిర్దేశం చేసేందుకు ఈ సమావేశం నిర్వహించారు.

కాంగ్రెస్ పాలనపై విమర్శలు ఈ సందర్భంగా సభ్యత్వ నమోదుపై ఉమ్మడి జిల్లా సమన్వయ కర్త వి.గంగాధర్ గౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని రంగాల్లో విఫలమైంది. వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమే అని ధీమా వ్యక్తం చేశారు. తెలంగాణను కాంగ్రెస్ నిర్లక్ష్యం చేసింది. బీఆర్ఎస్ పోరాడే పార్టీ, పోరాటానికి సిద్ధంగా ఉన్నాం. పదేళ్ల పాలనలో ఎంతో అభివృద్ధి చేశాం అని, రైతు బంధు అమలులో, కరెంటు సరఫరాలో కాంగ్రెస్ ఫెయిల్ అయింది. మనం రైతు పంట కొనుగోలు చేశాం, వాళ్లు ఏ పంటా కొనడం లేదు. ప్రజల కష్టసుఖాలు వారికి తెలియదు అని విమర్శించారు. బూత్ స్థాయి కమిటీల ఏర్పాటు బాజిరెడ్డి గోవర్ధన్ నాయకత్వంలో పార్టీని బలోపేతం చేయాలి అన్నారు. బాన్సువాడలో 259 పోలింగ్ బూతులు ఉన్నాయి. 518 మంది పోలింగ్ బూత్ యాక్టివ్ కార్యకర్తలు కావాలి. 50 మందితో సమన్వయ కమిటీ ఉంటుంది. ఇందులో సర్పంచ్లు, ప్రజాప్రతినిధులు, మాజీ ప్రతినిధులు, బూత్ కమిటీ సభ్యులు ఉంటారు. ప్రతి బూత్లో ఇద్దరు ఆండ్రాయిడ్ ఫోన్ ఉన్నవారు కావాలి అని గంగాధర్ గౌడ్ వివరించారు.

డిజిటల్ విధానంలో సభ్యత్వ నమోదు "కేంద్రం అన్ని పనులు డిజిటలైజేషన్లో చేస్తున్నందున మనం కూడా డిజిటల్ విధానంలో సభ్యత్వ నమోదు చేస్తున్నాం. జనగణన డిజిటల్ విధానంలో జరిగినట్టు ఎస్ఐర్ నమోదు చేయాలి. ప్రతి బూత క్కు ఒక వ్యక్తి బాధ్యత వహిస్తారు. ఉమ్మడి జిల్లాలో 2361 బూతులు ఉన్నాయి. 5,000 మంది ఈ ప్రక్రియలో పాల్గొంటారు. క్రియాశీల సభ్యులకు రూ.50, సాధారణ సభ్యులకు రూ.10 ఫీజు ఉంటుంది అని, ఒకరోజు శిక్షణ కార్యక్రమం ఉంటుంది అని, ప్రతి జిల్లాకు ఒక టెక్నీషియన్ ఉంటాడు అని, సమయం ఇచ్చిన వారినే ఈ బాధ్యతకు ఇవ్వండి అని సూచించారు. అందరూ గ్రామాల్లో తిరగాలి. వేరే వారిని కన్వీన్స్ చేయాలి.

నాయకుడు వేరే ప్రాంతాల నుంచి ఎందుకు,ఇక్కడ నేనో రవీందర్ రెడ్డియో కాదు, మీలో ఒకరు ముందుకు రండి అని బాజిరెడ్డి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా రైతుబంధు మాజీ అధ్యక్షుడు అంజిరెడ్డి, మాజీ వైస్ చైర్మన్ జుబేర్, నార్ల రత్నకుమార్, ధర్మతేజ బీర్కూర్ సర్పంచ్, కిషన్, సాయిలు, ఎర్రవటి సాయిబాబా, రాంచందర్, కౌన్సిలర్లు ఖలీల్, ఫెరోజ్ తదితరులు పాల్గొన్నారు.

# 59 డిఫెన్స్ లిక్కర్ బాటిల్స్ పట్టివేత



మేడ్చల్ మల్కాజిగిరి పరిధిలోని తిరుమలగిరి, మారుతీ నగర్ ప్రాంతాల్లో యాదగిరి మనోజ్ కుమార్ అనే వ్యక్తి డిఫెన్స్ మద్యం బాటిల్ల అమ్మకాలు జరుగుపుతున్న సందర్భంగా కాప్రా ఎస్ హెచ్ ఓ ఎక్సైజ్ అధికారులు పట్టుకున్నారు. నిందితుని వద్ద 59 డిఫెన్స్ లిక్కర్ బాటిల్స్ పట్టుకున్నారు. డిఫెన్స్ బాటిల్స్ తో పాటు స్కూటీని కాప్రా స్టేషన్ లో అప్పగించినట్లు మల్కాజిగిరి ఎక్సైజ్ ఈ ఎస్ నవీన్ తెలిపారు.

# 20న మెడికల్ షాపుల బంద్ కు మద్దతు




– ఆన్లైన్ ద్వారా మెడిసిన్ విక్రయాలను, కార్పొరేట్ సంస్థల అధిక డిస్కౌంట్లను వెంటనే నిలిపి వేయాలని అంబర్పేట కెమిస్ట్స్ అండ్ డ్రగ్గిస్ట్స్ అసోసియేషన్ ప్రతినిధులు డిమాండ్ చేశారు. ఆల్ ఇండియా ఆర్గనైజేషన్ ఆఫ్ కెమిస్ట్స్ అండ్ డ్రగ్గిస్ట్స్ ఇచ్చిన పిలుపు మేరకు ఈనెల 20వ తేదీన దేశ వ్యాప్త మెడికల్ షాపుల బందుకు వారు పూర్తి మద్దతు ప్రకటించారు. బంద్ పోస్టర్ ను ఆదివారం వారు ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ చిన్న, స్వతంత్ర కెమిస్టుల జీవనాధారాన్ని దెబ్బతీస్తున్న ఆన్ లైన్ మెడిసిన్ ల విక్రయాలు, కార్పొరేట్ సంస్థల అధిక డిస్కౌంట్లను నిలిపివేయాలన్నారు. నకిలీ, నాణ్యతలేని మందుల విక్రయలను పూర్తిగా అరికట్టాలని, ఇది ప్రజారోగ్య భద్రతకు అత్యంత అవసరమని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణమే స్పందించి తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని వారు కోరారు.

# మిరప పంటను చోరీ చేసిన దుండగులు

## పోలీసుల అదుపులో నిందితులు

## నిందితులపై కేసు నమోదు



**మంత్రాలయం, మే 17,**:మంత్రాలయం పోలీస్ స్టేషన్ పరిధిలోని సూగూరు గ్రామంలో గుర్తు తెలియని దుండగులు మిరప పంటను చోరీ చేశారు. అయితే ప్రస్తుతం నిందితులు పోలీసుల అదుపులో ఉన్నట్లు సమాచారం. వివరాల మేరకు గ్రామానికి చెందిన బోయ తలారి చిన్న భీమన్న అనేరైతు తనకున్న భూమిలో ఐదు ఎకరాలు మిరప పంటను సాగుచేశాడు. ప్రస్తుతం రైతు మిరపను తన పొలంలోనే నిల్వ ఉంచాడు. అయితే శనివారం రాత్రి సమయంలో రైతు పొలంలో ఉన్న మిరపను దుండగులు ఎత్తుకెళ్లారు. సమాచారం తెలుసుకున్న రైతు మంత్రాలయం పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు.పోలీసులు దుండగులను పట్టుకోవాలని వెతికారు. మాధవరం స్టీల్ ఫ్యాక్టరీ లో సిసి కెమెరాలు పరిశీలన చేశారు. ఈ సిసి కెమెరాలో దుండగులను గుర్తించి స్టేషన్ కు తరలించడం జరిగింది. ఈ విచారణలో దుండగులు చోరీ చేసిన మిరపను ఎక్కడ ఉంచారో కనుగొన్నారు. పోలీసుల చొరవతో చోరీకి గురైన మిరపను రైతుకు అందించారు. దీంతో రైతు ఊపిరి పీల్చుకున్నాడు. ప్రస్తుతం నిందితులు పోలీసుల అదుపులో ఉన్నారు. మంత్రాలయం పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

# బెల్లం పట్టివేత



హైదరాబాదు నుంచి అచ్చంపేటకు కారులో వెళ్తున్న బెల్లాన్ని ఎస్టిఎఫ్ బి టీం ఎస్ఐ బాలరాజు పట్టుకున్నారు. కారులో 150 కేజీల ఆలం, 90 కేజీల బెల్లాన్ని స్వాధీనం చేసుకున్నట్లు స్వాధీనం చేసుకున్నారు. ఆలంతోపాటు కారును కూడా స్వాధీనం చేసుకున్నట్లు ఎస్టిఎఫ్ బి టీం ఎస్సై బాలరాజు తెలిపారు.

# ఎండమూరి లేఔట్ నూతన సంక్షేమ సంఘ కార్యవర్గం ఏర్పాటు

– మహదేవపురం డివిజన్ పరిధిలోని ఎండమూరి లేఔట్‌లో నూతన సంక్షేమ సంఘ కార్యవర్గం ఏర్పాటైంది. సంక్షేమ సంఘం అధ్యక్షుడిగా సుమన్ రెడ్డి, చైర్మన్‌గా వెంకట్ రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా తిరుపతి రెడ్డి, వైస్ చైర్మన్‌గా మల్లేశం, కోశాధికారులుగా అకెళ్ళ శ్రీనివాస్, గోవింద్, ఉపాధ్యక్షులుగా రవి సజన్ ఎన్నికయ్యారు. అదేవిధంగా సలహాదారులుగా శివానంద్ మాడపాటి, వీరబాబు, అంజి రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, చందు, రమేష్ రెడ్డి, కృష్ణ నియమితులయ్యారు. ఎగ్జిక్యూటివ్ మెంబర్స్‌గా భీమా రెడ్డి, రవి, శ్రీకాంత్‌లను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు, పెద్దలు, మాజీ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్ష కార్యదర్శులు మాట్లాడుతూ కాలనీలోని అంతర్గత రహదారులు, డ్రైనేజీ, తాగునీరు, స్ట్రీట్ లైట్ల సమస్యలను త్వరితగతిన ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తామని తెలిపారు.



# అచ్చం ట్రంప్ లాగే ఉంది... వైరల్ అవుతున్న బంగ్లాదేశ్ గేదె!

బంగ్లాదేశ్‌లో రెండు తెల్ల గేదెలు ఇప్పుడు స్థానికంగా పెద్ద ఆకర్షణగా మారాయి. ఢాకా సమీపంలోని నారాయణ్‌గంజ్‌లో ఉన్న ఒక ఫామ్‌లోని ఈ గేదెలకు వాటి యజమానులు పెట్టిన పేర్లే ఈ క్రేజ్‌కు కారణం. ఒక గేదెకు 'డొనాల్డ్ ట్రంప్' అని, మరొకదానికి 'బెంజమిన్ నెతన్యాహు' అని పేర్లు పెట్టడంతో, వాటిని చూసేందుకు జనం గుంపులుగా తరలివస్తున్నారు. వాటితో సెల్ఫీలు తీసుకుంటూ సోషల్ మీడియాలో పోస్టు చేయడంతో ఇవి వైరల్ అయ్యాయి.

# పవన్ కల్యాణ్‌ను కలిసి ఆనందంతో పొంగిపోయిన టాలీవుడ్ నటుడు...

టాలీవుడ్ నటుడు తనీష్ అల్లాడి, ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, జనసేన అధినేత పవన్ కల్యాణ్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. మంగళగిరిలోని జనసేన పార్టీ కేంద్ర కార్యాలయంలో ఈ భేటీ జరిగింది. పార్టీలో చురుకుగా పనిచేస్తున్న తనీష్, 'జనసేన సాధక్' సమావేశంలో పాల్గొనేందుకు మంగళగిరి వచ్చినట్లు సమాచారం. గత కొంతకాలంగా తెలంగాణ జనసేన విభాగంలో తనీష్ చురుకైన పాత్ర పోషిస్తున్నారు. ఈ క్రమంలోనే పవన్ కల్యాణ్‌తో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. భేటీ అనంతరం తనీష్ తన సోషల్ మీడియా ఖాతాలో భావోద్వేగ పోస్ట్ పెట్టారు. పవన్‌ను కలవడంపై ఆనందం వ్యక్తం చేస్తూ, "ఏం కావాలి ఇంతకన్నా.

## కొల్లూరు గ్రామంలో కొనుగోలు కేంద్రం వద్ద ఆందోళన చెందుతున్నరైతులు



**ఆలేరు మే 17 సూర్యా న్యూస్ :-** ఆలేరు మండల కేంద్రంలోని కొల్లూరు గ్రామంలో పేరుకపోయిన ధాన్యం రైతులు ఆందోళన చెందుతున్నారు. 6,35,453 మెట్రిక్ టన్నుల వడ్లు కల్లాలనే నిల్వ ఉన్నాయని, గతంలో లేని విధంగా ఈసారి చాలా ఇబ్బందులు పడవలసి వస్తుందని, రోజుకు ఒక లారీ వచ్చేది అది రావడం లేదు అని రైతు బాలస్వామి ఆవేదన వ్యక్తం చేశారు. కొల్లూరు వ్యవసాయ మార్కెట్ కొనుగోలు కేంద్రానికి ప్రభుత్వం వెంటనే లారీలను పంపియాలని అన్నారు, ఈ కార్యక్రమంలో రైతులు ముద్దేపాక గణేష్, గాజుల వెంకటేష్ యాదవ్, కోటగిరి మొగిలిరాజు, బీసు మహేష్,గాజుల, పరమేష్ గ్యాధపా బాబు, కస్తూరి యాదగిరి, రైతులు పాల్గొన్నారు.

## మన ఓర్పును లాగేసుకుంటున్న స్మార్ట్‌ఫోన్...!

రెండు దశాబ్దాల క్రితం నాటి రోజులను ఒకసారి గుర్తుచేసుకుంటే ఆశ్చర్యం వేస్తుంది. ఒక ఉత్తరానికి సమాధానం కోసం ప్రజలు వారాల తరబడి ఎంతో ఓపిగ్గా వేచి ఉండేవారు. రైలు ఒక గంట ఆలస్యమైనా స్టేషన్ ప్లాట్‌ఫారమ్ మీద నవ్వుతూ నిరీక్షించేవారు. ఒక కొత్త సినిమా థియేటర్‌లో చూడడానికి ముందు రోజే లైన్ లో నిలబడి టిక్కెట్ కొనుక్కుని, ఆ ఎదురుచూపులో ఒక మధురమైన ఆనందాన్ని అనుభవించేవారు. ఆ నిరీక్షణలో ఒక అందం ఉండేది. కానీ నేడు? వాట్సాప్ మెసేజ్ పంపి రెండు నిమిషాల్లో బ్లూ టిక్స్ పడకపోతే లేదా రిప్లై రాకపోతే అవతలి వ్యక్తిపై ఆందోళన, కోపం మొదలవుతాయి. యూట్యూబ్ వీడియో లోడ్ అవడానికి మూడు సెకన్లు పట్టినా విసుగు పుడుతుంది. స్విగ్గీలో ఆర్డర్ పెట్టి పదిహేను నిమిషాల్లో ఆహారం చేతికి అందకపోతే డెలివరీ బాయ్‌పై ఆగ్రహం కట్టలు తెంచుకుంటుంది. అసలు ఈ పరిస్థితి సమాజంలోకి ఎలా వచ్చింది?సమాధానం చాలా సూటిగా ఉంది టెక్నాలజీ మనకు విపరీతమైన వేగం ఇచ్చింది, కానీ మనకు తెలియకుండానే మన నుండి సహనాన్ని లాక్కుంది. ప్రతి సేవ, ప్రతి సమాచారం క్షణాల్లో లభించడం వల్ల మన మనస్సుకు ఆ వేగం అలవాటైంది. ఈ అలవాటు క్రమంగా ఒక బలమైన అంచనాగా మారింది. ఆ అంచనా ఒక అవసరంగా రూపాంతరం చెందింది. చివరకు ఆ అవసరం అనుకున్న సమయానికి తీరకపోతే అది తీవ్రమైన అసహనంగా, కోపంగా పేలిపోతోంది.ఆధునిక న్యూరోసైన్స్ పరిశోధనలు ఒక షాకింగ్ నిజాన్ని వెల్లడిస్తున్నాయి మన మెదడు క్రమంగా "డోపమైన్" (ఆశీజూఖఎఅఅవ) అనే రసాయనానికి బానిసవుతోంది. సోషల్ మీడియాలో మనం పెట్టిన పోస్టుకు ఒక లైక్ వచ్చినప్పుడు, ఫోన్ నోటిఫికేషన్ మోగినప్పుడు, షార్ట్స్ లేదా రీల్స్‌లో ఒక కొత్త వీడియో చూసినప్పుడు మెదడులో డోపమైన్ తక్షణమే విడుదలవుతుంది. ఇది ఒక రకమైన డిజిటల్ మత్తు వంటిది. ఈ మత్తు పదే పదే కావాలని మన మెదడు కోరుకుంటుంది. అందువల్ల మెదడు నిరంతరం కొత్తదేదో, వేగంగా ఏదో ఒకటి కావాలని డిమాండ్ చేస్తూ ఉంటుంది.దీని తక్షణ ఫలితం సమాజంలో స్పష్టంగా కనిపిస్తోంది.నిదానంగా, విశ్లేషణాత్మకంగా మాట్లాడే వ్యక్తి మనకు నచ్చడు.ఆఫీసులో నెమ్మదిగా, జాగ్రత్తగా పని చేసే సహోద్యోగి చికాకనిపిస్తాడు.బస్ స్టాప్‌లో లేదా ట్రాఫిక్ సిగ్నల్ దగ్గర నిరీక్షించడం ఒక పెద్ద శిక్షలా అనిపిస్తుంది.పిల్లలకు పరీక్షల ఫలితాలు, ర్యాంకులు వెంటనే రావాలని తల్లిదండ్రులు ఒత్తిడి పెంచుతారు.ప్రేమికులు మెసేజ్‌లకు రిప్లై ఆలస్యమైందని అర్థం లేని గొడవలు పడతారు.రాజకీయ నేతలు పాలనను రాత్రికి రాత్రే మార్చేయాలని జనం రోడ్లపైకి వస్తారు.ఇవన్నీ వేరు వేరు సందర్భాలుగా పైకి కనిపిస్తున్నప్పటికీ, నిజానికి ఇవన్నీ ఒకే ఒక మూలం నుండి వచ్చిన కొమ్మలు. ఆ విషపూరితమైన మూలం పేరే అసహనం.ఒకప్పుడు భోజనం సమయం అంటే కుటుంబ సభ్యులంతా ఒకచోట చేరే పవిత్రమైన వేళ. నాన్న ఆఫీస్ పని ముగించుకుని ఇంటికి వచ్చాక అందరూ కలిసి కూర్చుని మాట్లాడుకునే మధుర క్షణాలు అవి. ఆ పాతకాలపు సంభాషణల్లో ఓర్పు ఉండేది, ఒకరినొకరు అర్థం చేసుకోవడం ఉండేది, అన్నింటికీ మించి స్వచ్ఛమైన ప్రేమ ఉండేది.నేడు అదే భోజనం బల్ల దగ్గర దృశ్యం పూర్తిగా మారిపోయింది. అందరూ ఒకే చోట కూర్చున్నా, ఎవరి చేతుల్లో వారి ఫోన్లు ఉంటున్నాయి. అమ్మ ఏదో ముఖ్యమైన విషయం మాట్లాడుతోంటే, నాన్న ఫోన్ లో ఇన్‌స్టాగ్రామ్ రీల్స్ చూస్తూ తలూపుతుంటాడు. పిల్లలకు పేరెంట్స్ తో మనసు విప్పి మాట్లాడదానికి సమయం లేదంటున్నారు. పాత తరం పెద్దలు చెప్పే అనుభవాల మాటలను పాత కాలం వాళ్ళకు ఈ తరం టెక్నాలజీ తెలియదు అని చాలా తేలిగ్గా కొట్టిపారేస్తున్నారు .ఆధునిక వివాహ జీవితాల్లో సైతం అసహనం అనేది ఒక పెద్ద క్యాన్సర్ మహమ్మారిలా మారింది. ఒకప్పుడు చిన్న చిన్న విభేదాలు వస్తే కూర్చుని మాట్లాడుకునేవారు. కానీ నేడు ఒక చిన్న అపార్థం కూడా అతి వేగంగా విడాకుల కోర్టు మెట్లు ఎక్కేలా చేస్తోంది.నేటి తరానికి "సర్దుకోవడం" (ూఇయిబర్ఎవత్) అనే పదానికి అసలైన అర్థం తెలియడం లేదు. అడ్జస్ట్‌మెంట్ అంటే మన వ్యక్తిత్వాన్ని పూర్తిగా చంపుకోవడం కాదు అది పరస్పర గౌరవంతో, ఒకరి పరిమితులను ఒకరు అంగీకరిస్తూ కలిసి నడవడం. కానీ ఈ చిన్న వ్యత్యాసం అర్థం కావాలన్నా మనిషికి కొంత సహనం కావాలి. అదే లేకపోతే ఏమవుతుంది? కుటుంబాలు ముక్కలవుతున్నాయి, వివాహ బంధాలు విచ్ఛిన్నమవుతున్నాయి, పిల్లలు తీవ్రమైన ఒంటరితనంలో మునిగిపోతున్నారు, వృద్ధులు వారిని పలకరించే ఒక్క క్షణం కోసం వృద్ధాశ్రమాల్లో కన్నీళ్లతో ఎదురుచూస్తున్నారు.ఈ అసహన ప్రభావం కేవలం ఇళ్లకు మాత్రమే పరిమితం కాలేదు, ఆఫీసులకు కూడా పాకింది. కొత్తగా కాలేజ్ పూర్తి చేసుకుని ఉద్యోగంలో చేరిన యువకులు కనీసం నెల రోజులు తిరక్కముందే నాకు ప్రమోషన్ ఎప్పుడు వస్తుంది? అని అడుగుతున్నారు. ఒక సంస్థలో రెండేళ్లు కూడా పూర్తిగా పని చేయకుండానే ఇక్కడ నా కెరీర్ గ్రోత్ లేదు అని చెప్పి ఉద్యోగాలు మార్చేస్తున్నారు. కొత్తగా బిజినెస్ లేదా స్టార్టప్ మొదలెట్టి ఆరు నెలల్లో ఆశించిన లాభాలు రాకపోతే నిరాశతో దానిని పూర్తిగా వదిలేస్తున్నారు. కానీ చరిత్ర మనకు ఏం చెప్తోంది?శ్రమకు తక్షణ ఫలితం ఆశించడం మానవ స్వభావమే అయినా, చరిత్ర సృష్టించిన మహానుభావుల విజయాల వెనుక దశాబ్దాల నిరీక్షణ మరియు అపరిమితమైన సహనం దాగి ఉన్నాయి. ఉదాహరణకు, మహాత్మా గాంధీ దక్షిణ ఆఫ్రికా మరియు భారతదేశంలో దశాబ్దాల పాటు సుదీర్ఘ పోరాటం చేసి, అహింసా మార్గంలో దేశానికి స్వాతంత్ర్యాన్ని సాధించి పెట్టారు. అలాగే అమెరికా మాజీ అధ్యక్షుడు అబ్రహం లింకన్ తన వ్యక్తిగత, రాజకీయ జీవితంలో ఎన్నో రకాల ఘోర పరాజయాలను, అవమానాలను ఎదుర్కొన్నప్పటికీ, పట్టువదలని సంకల్పంతో చివరకు అమెరికా అధ్యక్ష పదవిని అధిరోహించారు. ఇక మన దేశ గర్వకారణం, శాస్త్రవేత్త ఏ.పి.జె. అబ్దుల్ కలామ్ ఇస్రో (ూూ=ూ) మరియు డిఆర్‌డిఓ (ణ=ణూ) లలో దశాబ్దాల పాటు రాత్రింబవళ్లు కఠోర కృషి చేయడం వల్లే అగ్ని క్షిపణి విజయాన్ని అందుకోగలిగారు, ఆపై దేశ అత్యున్నత రాష్ట్రపతి పదవిని అలంకరించారు. వీరి జీవితాలే చెప్తున్నాయి నిజమైన విజయం రాత్రికి రాత్రే రాదని, దానికి నిరంతర శ్రమతో పాటు కాలానికి ఇచ్చే ఓర్పు కూడా ఎంతో అవసరమని.వారందరి విజయాల వెనుక ఉన్న ఒకే ఒక్క అదృశ్య రహస్యం ఏమిటంటే అపరిమితమైన సహనం. నేను పెట్టిన శ్రమకు ఈ క్షణమే తక్షణ ఫలితం రావాలి అని కోరుకోవడం మానవ స్వభావం కావచ్చు. కానీ ప్రకృతి నియమాలు అందుకు అస్సలు ఒప్పుకోవు. వరి పంట చేతికి రావాలంటే కనీసం నాలుగు నెలలు వేచి ఉండాలి. చైనీస్ వెదురు చెట్టు భూమి పైకి కనిపించాలంటే ఐదేళ్ల పాటు నీళ్లు పోస్తూ ఓపిగ్గా ఉండాలి.ప్రసిద్ధ రచయిత మేల్కమ్ గ్లాడ్‌వెల్ తన పరిశోధనల్లో చెప్పారు ఒక రంగంలో మనిషి అత్యున్నత నిపుణుడు (జు×జూవతీ) కావాలంటే కనీసం పది వేల గంటల (10,000 ఎశీబతీం) సాధన కావాలి. ఇవన్నీ కాదని మనం వేగంగా, అడ్డదోవల్లో విజయాలు సాధించాలంటే అది కృత్రిమంగా మాత్రమే ఉంటుంది, చివరకు పేకమేడలా కుప్పకూలిపోతుంది.

ఈ రోజుల్లో సోషల్ మీడియా అనేది అసహనాన్ని పెంచే ఒక పెద్ద ఫ్యాక్టరీగా మారింది. ఇన్‌స్టాగ్రామ్ ఓపెన్ చేయగానే మన క్లాస్‌మేట్ విదేశాల్లో విహరిస్తూ దిగిన ఫోటో కనిపిస్తుంది. లింక్డ్‌ఇన్‌లో మనతో పాటు చదివిన ఒకరు మేనేజర్ హోదాకు ఎదిగినట్లు ప్రకటన వస్తుంది. ఫేస్‌బుక్‌లో మరొకరు కొత్త ఇల్లు కొన్నట్లు, ఇంకొకరు లగ్జరీ కారు డెలివరీ తీసుకున్నట్లు లైవ్ పెడతారు. ఇవన్నీ చూసి సామాన్య మనిషి మనసులో ఎలాంటి భావాలు కలుగుతాయి?నా జీవితం ఎందుకు ఇంత దరిద్రంగా ఉంది?

# నేటి నుంచే పర్యాటక వారోత్సవాలు

### ప్రజా పాలన ప్రగతి ప్రణాళికతో పర్యాటక రంగానికి సరికొత్త కళ పలు కార్యక్రమాల్లో పాల్గొననున్న మంత్రి జూపల్లి కృష్ణారావు

తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు, చారిత్రక వారసత్వ సంపదను, పర్యాటక శోభను ప్రపంచానికి చాటిచెప్పేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధమైంది. ప్రభుత్వ ప్రతిష్టాత్మక కార్యక్రమం ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక లో భాగంగా మే 18 నుంచి 23 వరకు రాష్ట్ర వ్యాప్తంగా పర్యాటక వారోత్సవాలను అత్యంత వైభవంగా నిర్వహించనున్నారు. పర్యాటక శాఖ ఆధ్వర్యంలో భాషా సాంస్కృతిక, పురావస్తు (హెరిటేజ్) శాఖలు, నిథమ్ సంస్థల సంయుక్త సమన్వయంతో ఈ ఉత్సవాలను ప్రతిష్టాత్మకంగా చేపట్టనున్నారు. వారోత్సవాల ప్రారంభం సందర్భంగా పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు సోమవారం పలు కార్యక్రమాల్లో పాల్గొననున్నారు. ఉదయం 10:00 గంటలకు: జహీరాబాద్ లోని స్టేట్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హాస్పిటాలిటీ మేనేజ్‌మెంట్ లో అడ్మిషన్లు, కెరీర్ గైడెన్స్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొంటారు. మధ్యాహ్నం 4:00 గంటలకు: అంతర్జాతీయ మ్యూజియం దినోత్సవం సందర్భంగా నాంపల్లి పబ్లిక్ గార్డెన్స్ లోని 'స్టేట్ మ్యూజియం'లో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో పాల్గొంటారు. ఇదే వేదికపై కొలనుపాక సైట్ మ్యూజియం, అలంపూర్ సైట్ మ్యూజియం ప్రత్యేక బ్రోషర్లతో పాటు, టూరిస్ట్ గైడ్ ఇన్ తెలంగాణ పోస్టర్‌ను మంత్రి ఆవిష్కరిస్తారు.

**వారోత్సవాల ముఖ్య ఉద్దేశం.. కార్యకలాపాలు..**

తెలంగాణలో పర్యాటక రంగానికి ఉన్న అపారమైన అవకాశాలను ప్రపంచానికి పరిచయం చేయడమే ఈ వారోత్సవాల ప్రధాన లక్ష్యం. ఎకో–టూరిజం ప్రదేశాలను ప్రమోట్ చేయడంతో పాటు, పర్యాటక రంగం ద్వారా యువతకు లభించే ఉపాధి అవకాశాలపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించనున్నారు.

**వారోత్సవాల ప్రత్యేక ఆకర్షణలు..**

హెరిటేజ్ వాక్‌లు చారిత్రక కట్టడాల ప్రాశస్త్యాన్ని వివరించేలా ప్రత్యేక కార్యక్రమాలు. స్వచ్ఛత కార్యక్రమాలు ప్రముఖ పర్యాటక ప్రాంతాల్లో పరిశుభ్రత డ్రైవ్‌లు. డిజిటల్ ప్రచారం సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్లు, యూట్యూబర్లతో ప్రత్యేక కార్యక్రమాలు. అవగాహన సదస్సులు జిల్లా స్థాయిల్లో పర్యాటక ప్రాధాన్యతపై ప్రత్యేక సదస్సులు, ప్రచారాలు

**జిల్లాల్లో సాంస్కృతిక కార్యక్రమాలు..**

ఉత్సవాల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా హైదరాబాద్ లోని రవీంద్రభారతి తోపాటు అన్ని జిల్లా కేంద్రాల్లో తెలంగాణ సంస్కృతీ సంప్రదాయాలు ప్రతిబింబించేలా విస్తృత ఏర్పాట్లు చేశారు. జానపద కళా ప్రదర్శనలు, వీరత్వానికి ప్రతీక అయిన పేరిణి నృత్యం, శాస్త్రీయ నృత్యాలు, సాహిత్య కార్యక్రమాలు, సంగీత కచేరీల నిర్వహణకు ఏర్పాట్లు చేశారు.

**పర్యాటక సొగసుల తెలంగాణ..**

రాష్ట్రంలో పర్యాటక రంగానికి తిరుగులేని ఆదరణ ఉందని, స్వదేశీ, విదేశీ పర్యాటకులను ఆకర్షించే ఎన్నో అద్భుత ప్రాంతాలు ఇక్కడ ఉన్నాయని ప్రభుత్వం పేర్కొంది. వాటిలో ముఖ్యమైనవి ప్రపంచ వారసత్వ కట్టడం రామప్ప దేవాలయం. ఆధ్యాత్మిక, చారిత్రక కేంద్రాలు నాగార్జునసాగర్, బుద్ధవనం, అలంపూర్ జోగులాంబ ఆలయం, పానగల్ మ్యూజియం, వరంగల్ చారిత్రక కట్టడాలు. ప్రకృతి రమణీయత లక్నవరం చెరువు, బొగత జలపాతం. హైదరాబాద్ హెరిటేజ్ పైగా సమాధులు, రేమండ్స్ టూంబ్స్, గన్‌ఫౌండ్రీ. మౌలిక వసతుల కల్పన, వారసత్వ సంపద పరిరక్షణ, స్థానిక ప్రజల భాగస్వామ్యంతో పర్యాటక రంగాన్ని సమీకృతంగా అభివృద్ధి చేయడంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించింది.

**మే 23న టూరిజం కాన్క్లేవ్ – 2026..** వారోత్సవాల ముగింపు సందర్భంగా మే 23న హైదరాబాద్ లో డెస్టినేషన్ తెలంగాణ స్ట్రాటజీస్ ఫర్ ది నెక్స్ట్ ఫ్రంటియర్ ఆఫ్ టూరిజం అనే ఇతివృత్తంతో ప్రతిష్టాత్మక పర్యాటక సదస్సు (టూరిజం కాన్క్లేవ్) – 2026 నిర్వహించనున్నారు.

## శిల్పారామంలో వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాలు





మాదాపూర్ లోని శిల్పారామంలో వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా ఆదివారం కర్ణాటక గాత్ర కచేరి, కూచిపూడి నృత్య ప్రదర్శనలు ఎంతగానో అలరించాయి. బెంగళూరు నుండి విచ్చేసిన ఫణిరాజ్ శివశంకర్ తన గాత్ర కచేరి లో గణేశా ప్రార్థన, అమ్మవారి పాటలు, అన్నమాచార్య కీర్తనలు, రామదాసు కీర్తనలు, త్యాగరాజ కృతులను ఆలపించారు.

మహబూబ్ నగర్ కి చెందిన కూచిపూడి నాట్య గురువులు అనూష శిష్య బృందం ప్రదర్శనలో శ్రీవిఘ్న రాజాం భజే, పుష్పాంజలి, గణపతి తాళం, చంద్రచూడా, అదిగో అల్లదిగో, శివ కృతి,

శ్రీ హరి స్తోత్రం, శివకామ సుందరి, అయిగిరినందిని మొదలైన అంశాలను నయనాత్మిక, జోవిత, శివాత్మిక, సాయి తరుణి, హరిణి, హిమవర్షిణి, ప్రతిజ్ఞ, సాయి మోక్ష, సున్నిత, శ్రీజ, మౌనిక, సుస్మిత మొదలైన వారు ప్రదర్శించి మెప్పించారు.




# ఆంధ్రప్రదేశ్ లో రుణాలు ఫుల్ సంక్షేమం నిల్

"అభివృద్ధి" అనే పదాన్ని ప్రతిరోజూ వేదికలపై ప్రకటించడం ఒకటి, నిజంగా ప్రభుత్వ ఖజానా బలపడటం మరోటి. ఆంధ్రప్రదేశ్‌లో ప్రస్తుతం కనిపిస్తున్న దృశ్యం ఇదే. భారీ పెట్టుబడులు వస్తున్నాయంటూ ప్రభుత్వం ఆర్భాట ప్రచారం చేస్తున్నా, కాగ్ గణాంకాలు మాత్రం రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ లోపల లోతైన పగుళ్లను స్పష్టం గా బయటపెడుతున్నాయి. రాష్ట్ర స్థూల ఉత్పత్తి పెరుగుతోందని చెప్పుకుంటున్న ప్రభుత్వం, అదే వేగంతో ఆదాయం ఎందుకు పెరగడం లేదన్న ప్రశ్నకు సమాధానం చెప్పలేకపోతోంది.రాష్ట్రానికి రెండు సంవత్సరాల్లో వచ్చిన మొత్తం ఆదాయం సుమారు రూ.2.5 లక్షల కోట్ల స్థాయిలో ఉన్నా, అందులో రాష్ట్ర సొంత ఆదాయ వనరుల వాటా చాలా పరిమితంగా ఉండటం ఆందోళనకరం. అంటే ప్రభుత్వం తన ఆర్థిక బలం మీద కాకుండా అప్పులు, కేంద్ర ప్రభుత్వ నిధులు, తాత్కాలిక ఆర్థిక సర్దుబాట్ల మీద ఆధారపడుతోందన్న మాట. ఇది సాధారణ లోటు కాదు; నిర్మాణాత్మక సంక్షోభం.ఈ పరిస్థితికి ప్రధాన కారణాల్లో ఒకటి "పెట్టుబడుల పేరిట రాయితీల రాజకీయాలు." పరిశ్రమలు వస్తే ఉపాధి వస్తుందని చెప్పి, వేల కోట్ల పన్ను మినహాయింపులు, చౌక భూములు, విద్యుత్ సబ్సిడీలు, రిజిస్ట్రేషన్ రాయితీలు కంపెనీలకు కట్టబెడుతున్నారు. కానీ ఆ పెట్టుబడుల వల్ల ప్రభుత్వానికి నిజంగా ఎంత ఆదాయం వస్తుందన్న లెక్క ప్రజలకు చెప్పడం లేదు. ఉదాహరణకు మిట్టల్ స్టీల్ ప్లాంట్, గూగుల్ డేటా సెంటర్ ప్రాజెక్టులకు 10 నుండి 15 ఏళ్ల వరకు జీఎస్టీ మినహాయింపులు ఇవ్వడం వల్ల భవిష్యత్తులో రాష్ట్ర ఖజానా వేల కోట్ల ఆదాయాన్ని కోల్పోయే ప్రమాదం ఉంది. కంపెనీలు లాభాలు పొందుతాయి, కానీ ప్రజా వనరులు ఖాళీ అవుతాయి.ఇక్కడే మరో పెద్ద విరుద్ధం కనిపిస్తోంది. ఇప్పటికే పనిచేస్తున్న ప్రభుత్వ రంగ సంస్థలు రాష్ట్రానికి పన్నులు, విద్యుత్ చార్జీలు చెల్లిస్తూ ఆదాయ వనరులుగా నిలుస్తుంటే, కొత్త ప్రైవేట్ సంస్థలకు మాత్రం యూనిట్ విద్యుత్ రూపాయి రేటుకు సరఫరా చేసే ఒప్పందాలు చేస్తున్నారు. అంటే ప్రభుత్వం ప్రజల డబ్బుతో ప్రైవేట్ కంపెనీల లాభాలను అందిస్తోంది. ఇది పెట్టుబడి విధానం కాదు; ప్రజా సంపదను ప్రైవేట్ మూలధనానికి బదిలీ చేసే ఆర్థిక నమూనా.కేంద్ర ప్రభుత్వ వైఖరి కూడా రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని మరింత క్లిష్టం చేస్తోంది. కేంద్ర పన్నుల్లో రాష్ట్రాలకు న్యాయంగా రావాల్సిన వాటా తగ్గుతూ వస్తోంది. రెవెన్యూ లోటు గ్రాంట్లు తగ్గించటం, కేంద్ర ప్రాయోజిత పథకాలలో రాష్ట్ర వాటా పెంచటం వల్ల రాష్ట్రంపై అదనపు భారం పడుతోంది. అయినా కేంద్రంలో భాగస్వామిగా ఉన్న రాష్ట్ర పాలకపక్షాలు ఈ విషయంలో మౌనం పాటించడం రాజకీయ బలహీనతే కాదు, ఆర్థిక వైఫల్యం కూడా.రాష్ట్ర వ్యయ నిర్మాణం మరింత ప్రమాదకరంగా మారుతోంది. ప్రభుత్వ మొత్తం ఖర్చులో దాదాపు 90 శాతం రెవెన్యూ వ్యయాలకే వెళ్తోంది. వేతనాలు, పెన్షన్లు, వడ్డీలు, సబ్సిడీలు చెల్లించాక అభివృద్ధి పనులకు మిగిలేది చాలా తక్కువ. మూలధన వ్యయం అంటే రహదారులు, సాగునీరు, విద్య, వైద్యం, పరిశ్రమలు వంటి దీర్ఘకాలిక ప్రయోజనాలపై పెట్టుబడి అత్యల్ప స్థాయిలో ఉండటం భవిష్యత్తుకు ప్రమాద సంకేతం. ఒక రాష్ట్రం అప్పులు తీసుకుని కూడా ప్రజా ఆస్తులు సృష్టించకపోతే, ఆ అప్పులు రేపటి తరాలకు భారమవుతాయి.ఇక అప్పుల పరిస్థితి మరింత ఆందోళనకరం. రాష్ట్ర మొత్తం అప్పు ఇప్పటికే లక్షల కోట్ల స్థాయికి చేరుకుంది. ఇందులో బడ్జెట్ బయట కార్పొరేషన్ల పేరుతో తీసుకుంటున్న అప్పులు, ప్రత్యేక ప్రాజెక్టుల రుణాలు కలిపితే అసలు భారం ఇంకా ఎక్కువ. ప్రభుత్వానికి రోజువారీ ఖర్చులు నిర్వహించడానికే రిజర్వ్ బ్యాంక్ తాత్కాలిక అప్పులపై ఆధారపడాల్సి రావడం పరిస్థితి ఎంత క్లిష్టంగాఉందో చెబుతోంది.

ఒక కుటుంబం నెల జీతం రాకముందే అప్పులతో గడిపితే ఎలా సంక్షోభంలో పడుతుందో, ఇప్పుడు రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ కూడా అదే దిశగా కదులుతోంది.ఇంకా ప్రమాదకర విషయం ఏమిటంటే, ఈ సంక్షోభానికి పరిష్కారంగా ప్రభుత్వం ప్రజలపై పరోక్ష పన్నుల భారాన్ని పెంచే అవకాశం ఉంది. విద్యుత్ ఛార్జీలు, ఆస్తి పన్నులు, వినియోగ ఛార్జీలు పెరగవచ్చు. సంక్షేమ పథకాల కోతలు, ఉద్యోగాల నియామకాల నిలిపివేత, సామాజిక రంగాలపై వ్యయ తగ్గింపు మరింత పెరగవచ్చు. ఇప్పటికే కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు తక్కువ వేతనాలతో కొనసాగుతున్నారు.ఒక రాష్ట్ర అభివృద్ధిని కేవలం భారీ ఒప్పందాలు, రిబ్బన్ కట్టింగ్ కార్యక్రమాలు నిర్ణయించవు. ప్రజల జీవన ప్రమాణాలు, ప్రభుత్వ ఆదాయ స్థిరత్వం, అప్పుల నియంత్రణ, సామాజిక రంగాల బలోపేతం ఇవే అసలు సూచికలు. ఆ ప్రమాణాలతో చూస్తే ఆంధ్రప్రదేశ్ ప్రస్తుతం ప్రకటనల వెలుగులో

కనిపిస్తున్నా, ఆర్థికంగా మాత్రం ప్రమాదకర మలుపు వద్ద నిల్చుంది.

## బెర్ముడా ట్రయాంగిల్ మిస్టరీ వీడినట్టేనా...!

శతాబ్దాలుగా ప్రపంచాన్ని కలవరపెడుతున్న బెర్ముడా ట్రయాంగిల్ మిస్టరీకి సంబంధించిన కీలక విషయాలను శాస్త్రవేత్తలు వెల్లడించారు. అట్లాంటిక్ మహాసముద్రంలోని ఈ ప్రాంతంలో ఓడలు, విమానాలు అదృశ్యం కావడం వెనుక అతీంద్రియ శక్తులు ఉన్నాయనే వాదనలను తోసిపుచ్చుతూ, దీనికి కచ్చితమైన భూగర్భ, వాతావరణ కారణాలు ఉన్నాయని వివరిస్తున్నారు. ఫ్లోరిడా, బెర్ముడా, ప్యూర్టో రికో మధ్య విస్తరించి ఉన్న ఈ త్రికోణాకార ప్రాంతంలో జరిగే ప్రమాదాలకు ముఖ్య కారణం అక్కడి సముద్ర పరిస్థితులేనని నిపుణులు చెబుతున్నారు. ఓషనోగ్రాఫర్ సైమన్ బాక్సాల్, ఛానల్ 5 డాక్యుమెంటరీ 'ది బెర్ముడా ట్రయాంగిల్ ఎనిగ్మా'లో మాట్లాడుతూ.. ఈ ప్రాంతంలో 'రోగ్ వేవ్స్' అనే ఆకస్మిక, భీకరమైన అలలు ఏర్పడతాయని తెలిపారు. మూడు వేర్వేరు దిక్కుల నుంచి వాతావరణ వ్యవస్థలు ఇక్కడ కలవడం వల్ల సముద్రం అస్థిరంగా మారి, భారీ నౌకలను సైతం ముంచివేయగల శక్తివంతమైన అలలు పుట్టుకొస్తాయని ఆయన వివరించారు.మరోవైపు, బెర్ముడా దీవి ఉనికి కూడా ఒక శాస్త్రీయ అద్భుతమే. సాధారణంగా అగ్నిపర్వతాలు చల్లారిన తర్వాత దీవులు సముద్రంలో మునిగిపోతాయి. కానీ, 3 కోట్ల ఏళ్ల క్రితమే ఇక్కడ అగ్నిపర్వత కార్యకలాపాలు ఆగిపోయినా, బెర్ముడా దీవి ఇప్పటికీ సముద్ర మట్టానికి పైనే ఉంది. దీనిపై 'జియోఫిజికల్ రీసెర్చ్ లెటర్స్' పత్రికలో ప్రచురితమైన అధ్యయనం ప్రకారం, దీవి కింద సుమారు 20 కిలోమీటర్ల మందంతో, తక్కువ సాంద్రత కలిగిన అగ్ని శిలల పొర ఉందని శాస్త్రవేత్తలు విలియం ఫ్రేజర్, జెఫ్రీ పార్క్ కనుగొన్నారు. ఈ భూగర్భ నిర్మాణమే ఒక రకమైన ఆధారంగా పనిచేస్తూ దీవిని తేలియాడేలా చేస్తోంది. ఈ శాస్త్రీయ వివరణల నేపథ్యంలో, బెర్ముడా ట్రయాంగిల్ చుట్టూ అల్లుకున్న అతీంద్రియ కథలకు ఎలాంటి ఆధారాలు లేవని, మానవ తప్పిదాలు, సంక్లిష్ట వాతావరణ పరిస్థితులే ప్రమాదాలకు కారణమని స్పష్టమవుతోంది.

# ఆ స్వాతంత్ర్య యోధులు బానిసలయ్యారు!

ఆధునిక ప్రపంచంలో అతిపెద్ద ఒప్పంద కార్మిక వలసలు భారతదేశం నుంచే జరిగాయి. 18701930 మధ్య కాలంలో విదేశాలకు వలస వెళ్లిన భారతీయుల సగటు వార్షిక సంఖ్య 2,40,000 నుండి 6,60,000 మధ్య ఉన్నది. కేవలం 191115 సంవత్సరాల మధ్య మొత్తం 24,83,000 మంది వలస వెళ్లారు. ఒప్పంద వ్యవస్థలోని ఈ భారతీయుల ఇతిహాసం మానవ అక్రమ రవాణాల చరిత్రే. 1833లో బానిసత్వం రద్దయిన తరువాత, తోట యజమానులు అయిన బ్రిటిష్ వ్యాపారులు భారీ ఆర్థిక నష్టాలు చవిచూశారు. ఒకవైపు భారతీయులు స్వేచ్ఛ కోసం తమ ప్రాణాలు త్యాగం చేస్తున్న ఆ సమయంలోనే, బానిసత్వ నష్టాన్ని భర్తీచేసుకోవడానికి అన్ని 'కులాల' భారతీయులను కార్మిక కూలీలుగా మార్చేందుకు బ్రిటిష్ వ్యాపారులు, అధికారులు కలసికట్టుగా కుట్ర పన్నారు. అప్పటి నిరాశాజనక పరిస్థితులను ఆసరాగా చేసుకొని, ఒప్పంద కార్మికుల నియామక వ్యవస్థ పేరున, వలసవాద మోసాలతో, దాదాపు 13 లక్షల మంది భారతీయులను ప్రపంచవ్యాప్తంగా 20 దేశాలకు కూలీల ముద్రవేసి పంపగలిగారు.1857లో ఈస్టిండియా కంపెనీ పాలనపై దాని సొంత (భారత) సైనికులే తిరుగుబాటు చేశారు. ఆ ఘటన భారతదేశ చరిత్రలో అత్యంత వీరోచిత గాథలలో ఒకటి. సిపాయిల తిరుగుబాటుగా, మొదటి భారత స్వాతంత్ర్య సమరంగా దానిని భావిస్తారు. ఈస్టిండియా కంపెనీ ఓటమిని జీర్ణించుకోలేక, బ్రిటిష్ ప్రభుత్వం నేరుగా భారతదేశ పాలనను తన అధీనంలోకి తీసుకున్నది. విక్టోరియా రాణి భారతదేశ సామ్రాజ్ఞి అయింది. సిపాయి తిరుగుబాటులో పాల్గొన్న వందలాది సైనికులకు విధించిన శిక్షలలో ఒకటి వారిని ఒప్పంద కార్మికులుగా విదేశాలకు పంపడం! అందులో భాగంగా 1000 మందిని వారి కుటుంబాలతో సహా బెలిజ్‌కు బహిష్కరించారు.తమకు కనీసం 70,000 మంది కావాలని ట్రినిడాడ్‌లోని తోటల యజమానులే అడిగినట్లు బ్రిటిష్ రికార్డులు చెబుతున్నాయి. దాస్య శృంఖలాల నుంచి మాతృభూమి విముక్తికి పోరాడిన వీర యోధులకు బ్రిటిష్ విధించిన శిక్షే ఒప్పంద కార్మిక బానిసత్వం. భారత స్వాతంత్ర్య సమరయోధులు వలసపాలకుల దృష్టిలో రాజద్రోహులయ్యారు. వేల మైళ్ల దూరాన ఉన్న దేశాలకు కుటుంబాలతో సహా బహిష్కృతులయ్యారు. బానిస శ్రామికుల కొరతను భర్తీ చేసేందుకు వారిని ఉపయోగించుకున్నారు. 185862 మధ్య కాలంలో మారిషస్, గయానా, ట్రినిడాడ్, గ్రెనడా, సెయింట్ లూసియా, జమైకాకు ఇలా పంపబడిన వారి సంఖ్య 1,57,719 అని వలసలపై నివేదిక ఒకటి పేర్కొంది. మారిషస్‌కు 'వలస' వెళ్ళిన 90,000 మందిలో అత్యధికులు సైనికులే అని ఆ నివేదిక గుర్తించింది. '...సైనిక శిక్షణకు అర్హతలు కలిగి ఉన్న ఒప్పంద కార్మికుల్లో దాదాపు 25 లేదా 30 మంది బహుశా తిరుగుబాటు దళానికి చెందినవారు కావచ్చు' అని వెస్టిండీస్ మైగ్రేషన్ ఏజెంట్ తెలిపాడు. ఈ వాస్తవాన్ని '...వారు అతి జాగ్రత్తగా దాచిపెట్టారు' అని అతడు పేర్కొన్నాడు. నిజానికి, స్వాతంత్ర్య సమరయోధులలో చాలామంది హింస, జైలు శిక్షల ఉచ్చు నుండి తప్పించుకోవడానికి కార్మికులుగా వలసరాజ్యాలకు మారువేషంలో కూడా వెళ్లారు. బ్రిటిష్ పాలనను వ్యతిరేకించినందుకు, గతంలో దేశద్రోహం కేసులో జైలులో పెట్టబడిన వారు కూడా చాలా మంది అందులో ఉన్నారు 'ఉన్నత కుల' భారతీయ సైనికులు, తోటలలో మారువేషంలో ఉండే అవకాశం ఉందని, అందువల్ల కలకత్తాలోని ఏజెంట్‌కు '...బ్రాహ్మణులు, ఠాకూర్లు, ఫకీర్లు, ఇతర శ్రామికేతర కులాల వారు కాలనీకి బయలుదేరకుండా నిరోధించమని' గయానాలోని తోటల యజమానుల నుంచి అనేక సూచనలు జారీఅయ్యాయి. తోటి భారతీయులను సమ్మెకు ప్రేరేపించారనే అనుమానంతో చాలా మంది పండితులు లేదా బ్రాహ్మణులను కూడా గయానా నుంచి బహిష్కరించారు. వారెవరూ ఆయుధాలు ధరించి ఉండేవారు కాదు. భారతీయ జనాభాను సామూహిక తిరుగుబాటుకు ప్రేరేపించే ప్రమాదం ఉందన్న గ్రహింపుతో, అలాంటి బ్రాహ్మణులను వారున్న ప్రాంతంలో హతమార్చలేదు. ఫిజీలో చాలా మంది భారతీయులను ఇతర తోటలకు తీసుకెళ్లే నెపంతో చిన్న పడవలలో రవాణా చేస్తూ పడవలు పడవలనే ముంచేశారు! బ్రిటిష్ వారు దాచిపెట్టిన సామూహిక హత్యాకాండలివి. ఉత్తర భారతావనిలో సైనికుడు లేదా యోధుడికి సిపాయి లేదా సిపాహి అన్న పేరు ఉంది. ట్రినిడాడ్‌లోని భారతీయ సమాజం చాలా కాలంగా కాళీమాతని సిపాయిల/సిపాహీల తల్లి అని పిలుచుకుంటూనే ఉన్నారు. ముదురు నలుపు రంగులో ఆమె ప్రతిమలను తయారు చేసుకున్నారు. హిందూ మతంలో ముఖ్యంగా సైనికులకు లేదా సిపాహీలకు యుద్ధ దేవతగా ఆమె పూజ్యురాలు. ఈస్ట్ ఇండియా కంపెనీ సైనిక స్థావరాలు ఉన్న ప్రాంతాలలో సైనికులు కాళీమాతను పూజించే ఆలయం ఉండేది. 1947 వరకు బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా స్వాతంత్ర్య పోరాట యోచనలు చేసే కేంద్రాలుగా కూడా అవి మనుగడలో ఉన్నాయి. వాస్తవానికి, భారతీయ విప్లవకారులు అప్పట్లో కాళీమాత ఆశీర్వాదం కోరేవారు. సుభాష్ చంద్రబోస్ సైతం రహస్యంగా కలకత్తాను విడిచిపెట్టే ముందు దక్షిణేశ్వర్ ఆలయం నుండి కాళీమాత ఆశీర్వాదం పొందారు. ఈ ఆచారం చాలా కాలం ముందే ప్రారంభమైంది. బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా 18వ శతాబ్దిలో సాదువులు, ఫకీర్లు కలసికట్టుగా దాదాపు 30 సంవత్సరాలు పోరాడారు. 'సన్యాసి తిరుగుబాటు'గా సుప్రసిద్ధమైన ఆ పోరాటంలో ఎంతో మంది సాధువులు, ఫకీర్లు హతమయ్యారు. ఆ చరిత్రాత్మక తిరుగుబాటులోనే 'వందేమాతరం' ఒక యుద్ధ నినాదంగా మారింది. 1857 తిరుగుబాటు కాలంలో స్వాతంత్ర్య సమరయోధులు, వారితో పాటు పోరాడిన సామాన్య ప్రజల మీద బ్రిటిష్ వారు క్రూరంగా ప్రతీకారం తీర్చుకున్న గ్రామాల సంఖ్యను ఎవరూ లెక్కించలేరు. ఉదాహరణకు బిహార్‌లోని షాబాద్ గ్రామాన్ని మొత్తంగా అగ్నికీలలకు ఆహుతి చేశారు. అయితే ఇది తాను నేను కోరుకున్నంత సంతృప్తికరంగా జరగలేదని బ్రిటిష్ మెజిస్ట్రేట్ వాపోయాడు. పోరాటకారులను, వారికి తోడ్పడిన ప్రజలను శిక్షించేందుకు గ్రామాలకు గ్రామాలనే అనుమానాస్పద జాబితాలో చేర్చారు. చాలా మంది గ్రామీణులు భద్రత కోసం తమ ఇళ్లను విడిచి వెళ్ళవలసి వచ్చింది. 'ఒప్పంద కార్మికులు' అయిన స్వాతంత్ర్య సమరయోధులు తమ మతం, ఆచారాలు, సంప్రదాయాలను మాత్రమే కాకుండా బ్రిటిష వ్యతిరేక పోరాట జ్ఞాపకాలను కూడా తమతో తీసుకెళ్లారు. వాటి ఆధారంగా, ట్రినిడాడ్‌లో తాము నిర్మించుకున్న ఊర్లకు కూడా స్వదేశంలోని తమ తమ కన్న ఊర్ల పేర్లే పెట్టుకున్నారు. ట్రినిడాడ్‌లో ఇప్పటికీ బారక్‌పూర్, ఫైజాబాద్, కలకత్తా సెటిల్‌మెంట్, ఢిల్లీ సెటిల్‌మెంట్, హిందూస్తాన్, మతుర (మధుర), పాట్నా గ్రామాలు కనిపిస్తాయి. మీరట్ అనే వీధిపేరు కూడా తటస్థిస్తుంది.



## 'కథా ఖమ్మం' పురస్కారానికి ఆహ్వానం

'కథా ఖమ్మం' తెలంగాణ పురస్కారం పేరిట తెలంగాణ రచయితల కథా సంపుటికి ప్రతి ఏటా రూ.25వేల నగదు బహుమతితో ఉత్తమ కథాసంపుటి అవార్డు ఇవ్వనున్నాం. కథాఖమ్మం 2026 పురస్కారానికిగాను గత రెండేళ్ళలో (సెప్టెంబర్ 2024 ఆగష్టు 2026 నడుమ) ప్రచురితమైన సంపుటాలు 5 ప్రతులను ఆగష్టు 31లోపు చిరునామా: ధరణికోట రమేష్ కుమార్, వేదిక ఫంక్షన్ హాల్, ఇల్లందు క్రాస్ రోడ్, ఖమ్మం కు పంపాలి.

**ఖమ్మం స్ఫూర్తి**

**ఎస్‌జి ఫౌండేషన్ పురస్కారాల ప్రదానం**

ఎస్‌జి ఫౌండేషన్ ప్రతి ఏటా కథా, కవితా పురస్కారాలు ఇవ్వడానికి సంకల్పించింది. 2025 కథా పురస్కారానికి పెద్దింటి అశోక్ కుమార్, కవితా పురస్కారానికి బండ్ల మాధవరావు ఎంపికయ్యారు. రూ.10వేల నగదు, మెమెంటోతో సత్కార సభ మే 23 మధ్యాహ్నం 2 గంటలకు రవీంద్రభారతి, హైదరాబాద్‌లో జరుగుతుంది.

**పి. శ్రీనివాస్ గౌడ్**

**'కటకటా మర్కటా' బాలల కథల సంపుటి**

సంస్కార్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో, రామకృష్ణ మిషన్ సౌజన్యంతో ఆర్.సి.కృష్ణస్వామి రాజు బాలల కథల సంపుటి 'కటకటా మర్కటా' ఆవిష్కరణ సభ మే 18 సా.5:30గం.లకు తిరుపతిలోని రామకృష్ణ మిషన్ వివేకానంద సభాంగణంలో జరగనుంది. సభలో సుకృతానంద మహారాజ్, ఎన్. సత్యనారాయణ రాజు, మధురాంతకం నరేంద్ర, గంగిశెట్టి శివకుమార్ తదితరులు హాజరు కానున్నారు. వివరాలకు: 7396447960.

**సంస్కార్ రాజేష్**

**'జీవజలం చలం' స్మారకోపన్యాసం**

గుడిపాటి వెంకటాచలం స్మారకోపన్యాస సభ 'జీవజలం చలం' మే 19 సా.6గంటలకు రవీంద్ర భారతి కాన్ఫరెన్స్ హాల్, హైదరాబాద్‌లో జరుగుతుంది. 'చలం పౌరాణిక సాహిత్య వస్తు రూపాలు' అంశంపై ఎన్. వేణుగోపాల్, కుప్పిలి పద్మ ప్రసంగిస్తారు. ఆప్తవాక్యం ఏనుగు నరసింహారెడ్డి. చలం పౌరాణిక రచనల్లోని కొన్ని భాగాలను భండారు విజయ, జ్వలిత, అరుణ ధూళిపాల, ఐనంపూడి శ్రీలక్ష్మి, గడ్డం సులోచన వినిపిస్తారు. వివరాలకు: 9440451960.

## 12వ తరగతి పేపర్ ఎవాల్యుయేషన్‌లో ఏఐ వాడారా? సీబీఎస్ఈ బోర్డు క్లారిటీ

సీబీఎస్ఈ 12వ తరగతి జవాబు పత్రాల మూల్యాంకనంలో కృత్రిమ మేధ (ఏఐ) సాంకేతికతను ఉపయోగించలేదని బోర్డు స్పష్టం చేసింది. కొత్తగా ప్రవేశపెట్టిన 'ఆన్-స్క్రీన్ మార్కింగ్' (ఓఎస్ఎమ్) విధానంపై విద్యార్థుల నుంచి తీవ్ర నిరసనలు వ్యక్తమవుతున్న నేపథ్యంలో స్కూల్ ఎడ్యుకేషన్ సెక్రటరీ సంజయ్ కుమార్ స్పందించారు. అనేక విశ్వవిద్యాలయాలు ఇప్పటికే ఈ డిజిటల్ మూల్యాంకన విధానాన్ని అనుసరిస్తున్నాయని సంజయ్ గుర్తు చేశారు. ఈ సిస్టమ్‌లో ప్రతి సమాధానాన్ని ఉపాధ్యాయులే స్వయంగా స్క్రీన్‌పై చూస్తూ మార్కులు వేస్తారని వివరించారు. మూల్యాంకన విధానంలో ఎలాంటి మార్పులు చేయలేదన్నారు. కేవలం డిజిటలైజేషన్ మాత్రమే చేశామని తెలిపారు. ఈ ఏడాది దాదాపు 98 లక్షలకు పైగా జవాబు పత్రాలను ఈ విధానంలోనే పరిశీలించినట్లు బోర్డు వెల్లడించింది. అక్కడక్కడా కొన్ని తప్పులు దొర్లే అవకాశం ఉందని అంగీకరించింది. ప్రారంభంలో కొన్ని సాంకేతిక ఇబ్బందులు ఎదురయ్యాయని, వాటన్నింటినీ అధిగమించినట్లు తెలిపింది. విద్యార్థుల ఫిర్యాదుల పరిష్కారం కోసం మే 19 నుంచి ప్రత్యేక సమీక్షా ప్రక్రియను ప్రారంభిస్తున్నట్లు వెల్లడించింది. స్కాన్ చేసిన జవాబు పత్రాల కాపీల కోసం విద్యార్థులు మే 19 నుంచి 22 వరకు దరఖాస్తు చేసుకోవచ్చు. ఆ తర్వాత మార్కుల వెరిఫికేషన్, రీ-ఎవాల్యుయేషన్ కోసం మే 26 నుంచి మే 29 వరకు గడువు ఇచ్చారు. రీఎవాల్యుయేషన్ కోసం దరఖాస్తు చేసుకున్న విద్యార్థుల నుంచి రూ.100 ఫీజు వసూలు చేస్తారు. ఒకవేళ సమీక్ష తర్వాత విద్యార్థికి మార్కులు పెరిగితే ఆ మొత్తాన్ని సీబీఎస్ఈ రీఫండ్ చేస్తుంది.




# మన పొదుపు డిఎన్ఏ పోతోంది!

పశ్చిమాసియాలో యుద్ధం జరగడమేమిటి? మనకు తిప్పలు రావడమేమిటి? అని ప్రశ్నించుకుంటే ఈ పరిస్థితికి మన రాజకీయ పార్టీలే ప్రధాన కారణం అన్న సమాధానం లభిస్తోంది. ఒకప్పుడు దేశంలో కరువు కాటకాలు ఏర్పడినా ప్రజలు ఆకలి చావులకు గురికాకుండా పని కల్పించడం ద్వారా ప్రభుత్వాలు ఆదుకునేవి. ఇప్పటిలా ఉచిత పథకాల ద్వారా ప్రజలను సోమరిపోతులను చేయలేదు.ఒకవైపు సంక్షేమ పథకాలు, మరోవైపు వినిమయతత్వం పెంచడం వల్ల మానవ వనరులు నిర్వీర్యమయ్యాయి. దీంతో పనులు దొరకని పరిస్థితి నుంచి పనిచేసే వాళ్లు దొరకని పరిస్థితికి చేరుకున్నాం.సూపర్ బజార్లకు వెళ్లిన వాళ్లు అవసరానికి మించి కొనేలా ప్యాకేజింగ్ చేస్తున్నారు. ఆహారాన్ని కూడా దుబారా చేస్తున్నాం. స్విగ్గీ, జొమాటో వంటి డోర్ డెలివరీ వ్యవస్థలు వచ్చిన తర్వాత అవసరానికి మించి ఆర్డర్లు పెడుతున్నారు. కొన్ని సందర్భాల్లో ఆర్డర్లు ఇంటికి చేరేసరికి మనసు మార్చుకొని వచ్చిన వాటిని పక్కన పడేస్తున్నారు. గతంలో ముఖ్యమంత్రులు సాధారణ ప్రజలవలె ప్రయాణికుల విమానాల్లో వెళ్లేవారు. ఇప్పుడు ప్రత్యేక విమానాలను వాడుతున్నారు. ఆంధ్రప్రదేశ్‌కు చెందిన మంత్రులు, అధికారులు వారాంతం వచ్చిందంటే చాలు హైదరాబాద్‌లో వాలిపోతున్నారు. ముఖ్యమంత్రి, మాజీ ముఖ్యమంత్రి కోసం అమరావతి, హైదరాబాద్, బెంగళూరులో ప్రత్యేకంగా భద్రతా సిబ్బంది ఉంటున్నారు. ఇలా చెప్పుకొంటూ పోతే ప్రభుత్వాలలో దుబారాకు అంతే ఉండదు.తెలంగాణలో ప్రభుత్వం కొనుగోలు చేస్తున్న ధాన్యాన్ని లారీల్లోకి ఎక్కించడానికి హమాలీలు లభించడం లేదు. గతంలో ఉత్తరాది రాష్ట్రాల నుంచి హమాలీ పనులు చేసే వాళ్లు వచ్చేవారు. వాస్తవ పరిస్థితి ఇది కాగా, కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ పథకం గురించి గొప్పగా చెబుతోంది. ఉపాధి లభించనప్పుడే కదా ఉపాధికి హామీ ఉండాలి? పని ఉన్నా చేయడానికి మనుషులే దొరకనప్పుడు ఉపాధికి హామీ ఏమిటి? ఒకప్పుడు ప్రపంచ దేశాల పరిణామాలతో సంబంధం లేకుండా తలెత్తుకొని జీవించిన దేశం మనది. ఒకవైపు అభివృద్ధి చెందామని చెబుతూనే మరో వైపు అంతులేని సంక్షేమ పథకాలు దేనికి? ఈ రెండింటిలో ఏది నిజం? ఏది అవసరం? 'గడ్డు పరిస్థితులు ఎదురుకాబోతున్నాయి. ప్రజలంతా పొదుపు పాటించాలి. చమురు వాడకం తగ్గించాలి. బంగారం కొనుగోళ్లు నిలిపివేయాలి' అని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చేసిన ప్రకటనతో గల్లీ నుంచి ఢిల్లీ వరకు నేతలంతా ఇప్పుడు పొదుపు మంత్రం జపిస్తున్నారు. ప్రధాని నుంచి ముఖ్యమంత్రుల వరకు తమ వాహన శ్రేణుల సంఖ్యను తగ్గించుకున్నారు. పొదుపు వైపు ప్రజలను మళ్లించడానికి ఇటువంటి చర్యలు ఉపయోగపడవచ్చునుగానీ దేశాన్ని ఆర్థిక సంక్షోభం నుంచి గట్టెక్కించగలవా? దేశ స్వావలంబన ఎండమావిగానే మిగిలిపోతుందా? అనే ప్రశ్నలకు మాత్రం సమాధానం లభించదు. భారతీయుల డీఎన్ఏలో పొదుపు అంతర్భాగంగా ఉండేది. పొదుపు చేసుకోవడంతోపాటు కష్టపడి పనిచేయడం భారతీయుల లక్షణం. ఈ రెండు లక్షణాలే మన బలం కూడా! ప్రపంచీకరణ పుణ్యమా అని ఇప్పుడు వీటికి మనం దూరమయ్యాం. కేంద్ర, రాష్ట్రాల పాలకులు పోటీ పడి మరీ ప్రజలను వినిమయతత్వంలోకి నెట్టారు. దీంతో అప్పుచేసి పప్పు కూడు తినడానికి ప్రజలు అలవాటుపడ్డారు. తోటి వాడు తొడ కోసుకుంటే తాను మెడ కోసుకునేలా చేశారు. ఫలితంగా ఇప్పుడు మళ్లీ పొదుపు చేయండి మహాప్రభో అని ప్రజలకు చెప్పాల్సిన పరిస్థితి. పశ్చిమాసియాలో యుద్ధం జరగడమేమిటి? మనకు తిప్పలు రావడమేమిటి? అని ప్రశ్నించుకుంటే ఈ పరిస్థితికి మన రాజకీయ పార్టీలే ప్రధాన కారణం అన్న సమాధానం లభిస్తోంది. ఒకప్పుడు దేశంలో కరువు కాటకాలు ఏర్పడినా ప్రజలు ఆకలి చావులకు గురికాకుండా పని కల్పించడం ద్వారా ప్రభుత్వాలు ఆదుకునేవి. ఇప్పటిలా ఉచిత పథకాల ద్వారా ప్రజలను సోమరిపోతులను చేయలేదు. అప్పు చేయడాన్ని అవమానంగా భావించిన ప్రజలకు... అప్పు చేయడం నిత్యావసరంగా మార్చిన ఘనత రాజకీయ పార్టీలది కాదా? కన్స్యూమరిజంను ఫ్యాషన్‌గా మార్చింది ఎవరు? సంక్షేమ పథకాల పేరిట ప్రభుత్వాలు, మితిమీరిన వినిమయతత్వంతో ప్రజలు అప్పులపాలు అవడానికి పాలకులు కారణం కాదా? కూలీనాలీ చేసుకునే వారి చేతిలో కూడా రెండేసి సెల్‌ఫోన్లు అవసరమా? ఆ పరిస్థితి ఎందుకొచ్చింది? జీవన ప్రమాణాలు పెరగడమంటే అప్పు చేసి పప్పు కూడు తినడమా? నిజంగా ప్రజల జీవన ప్రమాణాలు పెరిగి ఉంటే సంక్షేమ పథకాల అవసరమేమిటి? ఉత్పాదక వ్యయం నుంచి అనుత్పాదక వ్యయంవైపు దేశంతో పాటు ప్రజలూ మళ్లడం వికాసం అవుతుందా? నిజంగా దేశం అభివృద్ధి చెంది ఉంటే మన రూపాయి విలువ నానాటికీ ఎందుకు పతనమవుతోంది? ఎగుమతులు పెంచుకోకుండా విచ్చలవిడిగా దిగుమతులను ప్రోత్సహించడం ఏమిటి? ప్రభుత్వాలతో పాటు ప్రజలు కూడా రేపటి గురించి ఆలోచించకుండా అప్పులు చేయడం ఏమిటి? నిజమైన ధనవంతుడు ఎవరు అంటే అప్పులేని వాడని ఒకప్పుడు చెప్పుకొనేవారు. ఇప్పుడు ఎంత ఎక్కువ అప్పు చేస్తే అంత గొప్ప అన్న భావనను వ్యాపింపజేశారు. ప్రభుత్వాలు కూడా లక్షల కోట్ల అప్పులు చేస్తూ సంక్షేమ పథకాలు అమలు చేయడం ఏమిటో తెలియదు. ప్రభుత్వాలతోపాటు ప్రజలు కూడా విలాసాలకు అలవాటుపడేలా చేసింది ఎవరు? సంపాదనలో, సామర్థ్యంలో పోటీ ఉండాలి కానీ అప్పులు చేయడంలో పోటీ ఏమిటి? బడా పారిశ్రామికవేత్తలు అప్పులు చేస్తూ ఎగవేస్తుండగా సామాన్య ప్రజలు మాత్రం అప్పుల నుంచి బయటపడేందుకు అప్పు మీద అప్పు చేసుకుంటూ పోతున్నారు. మన దేశానికి మానవ వనరులే అతి పెద్ద ఆస్తి అని గర్వంగా చెప్పుకొనేవాళ్లం. ఇప్పుడు ఒకవైపు సంక్షేమ పథకాలు, మరోవైపు వినిమయతత్వం పెంచడం వల్ల మానవ వనరులు నిర్వీర్యమయ్యాయి. దీంతో పనులు దొరకని పరిస్థితి నుంచి పనిచేసే వాళ్లు దొరకని పరిస్థితికి చేరుకున్నాం. మన దేశానికి అసలైన ప్రమాదం పనులు చేయడానికి మనుషులు దొరకని పరిస్థితుల వల్ల ఏర్పడనుంది.

**పొదుపు... అదుపు** ప్రధానమంత్రి చెబుతున్న పొదుపు విషయానికి వద్దాం! బంగారం కొనుగోళ్లు ఒకప్పుడు తక్కువగా ఉండేవి. మహిళలు పొదుపు చేయడం ద్వారా దాచుకున్న డబ్బుతో బంగారం కొనుక్కొనేవారు. కాసు బంగారం కొనాలన్నా ఒకటికి నాలుగుసార్లు ఆలోచించేవారు. ఇప్పుడు బంగారం కొనడానికి కూడా అప్పులు దొరుకుతున్నాయి. ఏమీ తోచకపోయినా నగల దుకాణానికి వెళుతున్నారు. బంగారం విషయంలోనే కాదు ఇంట్లో నిత్యావసరాల వినియోగంలోనూ దుబారా అధికం అయింది. సూపర్ బజార్లకు వెళ్లినవాళ్లు అవసరానికి మించి కొనేలా ప్యాకేజింగ్ చేస్తున్నారు. ఆహారాన్ని కూడా దుబారా చేస్తున్నాం. స్విగ్గీ, జొమాటో వంటి డోర్ డెలివరీ వ్యవస్థలు వచ్చిన తర్వాత అవసరానికి మించి ఆర్డర్లు పెడుతున్నారు. కొన్ని సందర్భాల్లో ఆర్డర్లు ఇంటికి చేరేసరికి మనసు మార్చుకొని వచ్చిన వాటిని పక్కన పడేస్తున్నారు. చమురు వాడకం విషయమే తీసుకుందాం! ఒకప్పుడు ప్రధానమంత్రి, ముఖ్యమంత్రుల కాన్వాయ్‌లలో ఇన్ని వాహనాలు ఉండేవి కావు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ముఖ్యమంత్రి సైతం మూడు వాహనాలే వినియోగించేవారు. వారి భద్రతను నలుగురైదుగురు సిబ్బంది మాత్రమే చూసేవారు. ఇప్పుడు పదుల సంఖ్యలో వాహనాలను కాన్వాయ్‌లో చేర్చారు. ముఖ్యమంత్రుల బహిరంగ సభలు, సమావేశాలకు వందలమంది పోలీసులను నియమిస్తున్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో నక్సలైట్ల ప్రభావం అధికంగా ఉన్నప్పుడు మంత్రులు, ముఖ్యమంత్రులకు అదనపు భద్రత అవసరమయ్యేది. ఇప్పుడు నక్సలైట్లు దాదాపుగా అంతరించిపోయారు కదా? అయినా భద్రతను కుదించడం లేదు. ఇప్పుడు ప్రధాని మోదీ పిలుపుతో దేశవ్యాప్తంగా ముఖ్యమంత్రులు తాము వినియోగించే వాహనాల సంఖ్యను తగ్గించుకుంటున్నారు. ఇలాంటి సందర్భాలలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు కాస్త అతి ప్రదర్శిస్తారు. ప్రధాని మోదీపై ప్రస్తుతం ఉన్న మోజు వల్ల కాబోలు ఆయన ఏకంగా మంత్రివర్గ సమావేశంలోనే పొదుపు చర్యలపై చర్చలు జరిపారు. అతిగా స్పందిస్తే విమర్శలపాలు అవుతామన్న వాస్తవాన్ని ఆయన విస్మరించారు. ప్రభుత్వాలలో దుబారా సర్వసాధారణం అయింది. ముఖ్యమంత్రులు పాల్గొనే కార్యక్రమాలకు కూడా అలంకరణ అవసరమా? అని ఆలోచించకుండా మన సొమ్ము కాదు కదా అని మంచినీళ్ల ప్రాయంగా ఖర్చు చేస్తుంటారు. ఖర్చుల నియంత్రణ, పొదుపు అనేది ప్రజలకు ఆదర్శంగా ఉండాలి. గతంలో ముఖ్యమంత్రులు సాధారణ ప్రజలవలె ప్రయాణికుల విమానాల్లో వెళ్లేవారు. ఇప్పుడు ప్రత్యేక విమానాలను వాడుతున్నారు. మంత్రులు, ఇతర ప్రముఖులు కూడా చీటికీ మాటికీ ప్రత్యేక విమానాలు, హెలికాప్టర్లు వాడుతున్నారు. ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు వాడటం వేరు! ముందుగా ఏర్పాటు చేసుకున్న కార్యక్రమాలకు ప్రత్యేక విమానాల అవసరం ఏమిటి? అంతెందుకూ, ఇదివరకు మంత్రులు రైళ్లలో ప్రయాణించేవారు. ఇప్పుడు ఎంతమంది రైలెక్కుతున్నారు? అయితే విమానం లేదా భారీ కాన్వాయ్‌లు వేసుకొని తిరుగుతున్నారు. ఆంధ్రప్రదేశ్‌కు చెందిన మంత్రులు, అధికారులు వారాంతం వచ్చిందంటే చాలు హైదరాబాద్‌లో వాలిపోతున్నారు. ముఖ్యమంత్రి, మాజీ ముఖ్యమంత్రి కోసం అమరావతి, హైదరాబాద్, బెంగళూరులో ప్రత్యేకంగా భద్రతా సిబ్బంది ఉంటున్నారు. ఇలా చెప్పుకొంటూ పోతే ప్రభుత్వాలలో దుబారాకు అంతే ఉండదు.

**మండుతున్న ఇంధనం** ఇంధనం వాడకంలో పొదుపు పాటించాలని ఇప్పుడు చెబుతున్నారుగానీ దేశంలో ఇంధన వినియోగం అమాంతం పెరిగిపోవడానికి కారణం ఎవరు? మన దేశంలో వాహనాల సంఖ్య ఇబ్బడి ముబ్బడిగా పెరిగిపోతోంది. ఈ డిమాండ్‌ను దృష్టిలో పెట్టుకొని ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రముఖ బ్రాండెడ్ కార్ల ఉత్పత్తిదారులు తమ షోరూంలను మన దేశంలో తెరుస్తున్నారు. ప్రస్తుత ధోరణి కొనసాగితే మన దేశ జనాభాతో వాహనాల సంఖ్య కూడా పోటీ పడుతుంది. ఈ కారణంగా దేశంలో చమురు వినియోగం భారీగా పెరిగిపోయింది. ఫలితంగా విదేశీ మారక ద్రవ్యంపై ఒత్తిడి పెరిగి మన రూపాయి బలహీనపడుతోంది. ఒకప్పుడు ద్విచక్ర వాహనం కొనుగోలు చేయాలన్నా ఒకటికి రెండుసార్లు ఆలోచించేవారు. ఇప్పుడు అవసరం ఉన్నా లేకపోయినా అప్పు పుడుతోంది కదా అని అలా వెళ్లి ఇలా బండి కొనుగోలు చేస్తున్నారు. వెహికల్ లోన్ ఇస్తాం, ఏసీ కొనాలనుకుంటున్నారా? మీ ఇంట్లో రిఫ్రిజరేటర్, వాషింగ్ మెషిన్ వంటివి లేవా? అయితే అప్పు ఇవ్వడానికి మేం రెడీ! అని బ్యాంకుల నుంచి ఫోన్లు చేస్తుంటారు. దీంతో కొని పడేస్తే పోలా అని ప్రజలు మొగ్గుచూపుతున్నారు. వాహనం కొనడానికి అప్పు దొరుకుతోంది కనుక దాన్ని నడపడానికి ఎంత ఖర్చవుతుందని లెక్కలు వేసుకోవడం లేదు. ఆదాయవ్యయాలకు పొంతన లేకున్నా... దాని నుంచి బయటపడలేని పరిస్థితి ప్రభుత్వ విధానాల వల్ల ఏర్పడింది. ద్రవ్యోల్బణం పెరగడంతోపాటు ఖర్చులు పెంచుకుంటూ పోవడం వల్ల ఎంత జీతం వస్తున్నా చాలని పరిస్థితి. ఈఎంఐలకు సరిపడా జీతం రావడం లేదన్న అసంతృప్తి ఉద్యోగులలో ఉంటోంది. పొరుగు వాడి ముందు ఎక్కడా తగ్గకూడదన్న ధోరణి ఏర్పడటంతో ఖర్చుల విషయంలో పోటీపడుతున్నారు. గతంలో ఆదాయాన్నిబట్టి ఇంటి బడ్జెట్ ఉండేది. ప్రభుత్వాలు కూడా ఆదాయానికి అనుగుణంగానే బడ్జెట్‌లకు రూపకల్పన చేసేవి. ఇప్పుడు ఇటు ప్రజలు, అటు పాలకులు కూడా అప్పులను దృష్టిలో పెట్టుకొనే బడ్జెట్‌లను రూపొందించుకుంటున్నారు. ఈ పరిస్థితి ఏ అనర్థాలకు దారితీస్తుందో అని ప్రజలతో పాటు ప్రభుత్వాలు కూడా ఆలోచించడం లేదు. అప్పు తీర్చడం ఎలా? అని ఆలోచించకుండా ఇప్పుడు అప్పు పుడుతుందా లేదా అని మాత్రమే ఆలోచిస్తున్నాం. హైదరాబాద్‌లో ఔటర్ రింగు రోడ్డుపై కూడా సాయంత్రం వేళల్లో ట్రాఫిక్ జామ్ అయ్యే పరిస్థితి ఏర్పడుతోందంటే వాహనాల సంఖ్య ఏ స్థాయిలో పెరుగుతోందో అర్థం చేసుకోవచ్చు. అలా వెళ్లి ఇలా వాహనంతో ఇంటికి వచ్చే పరిస్థితి ఉన్నప్పుడు ఇలాగే ఉంటుంది మరి. వినిమయతత్వం అనే విష వలయంలో ఇప్పుడు మన దేశం చిక్కుకుంది. అతి వినియోగం వల్ల ప్రభుత్వాలకు ఆదాయం పెరుగుతోంది. దీంతో సంక్షేమ పథకాలు పెరుగుతున్నాయి. కేంద్ర ప్రభుత్వానికి నెలనెలా సమకూరే జీఎస్టీ ఆదాయం పెరుగుతోంది అని మురిసిపోతున్నాం. అయితే, ఈ మెరుపుల వెనుక అప్పులు పెరుగుతూ ఉన్నాయని మరచిపోతున్నాం. ప్రభుత్వాలతోపాటు ప్రజలు కూడా అప్పుల ఊబిలో కూరుకు పోతున్నారు. ఈ అప్పుల విష వలయంలో చిక్కుకోవడంవల్ల సంపాదించే కుటుంబ పెద్ద అకాల మరణంపాలైతే ఆయా కుటుంబాలు ఛిన్నాభిన్నం అవుతున్నాయి.

printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 GST No:-37ACDFM5465G1Z1 EDITOR; Mahesh Babu RNI No: Aptel/2023/88162 Phone No 9849499960,9059696959 Email id: Nandi patrika @gmail.com